


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 26 నవంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 36

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం షష్ఠి రా.7.14, శ్రవణం రా.9.56, వర్జ్యం రా.2.00 నుంచి 3.37 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.21 నుంచి 12.07 వరకు (నేడు సుబ్రహ్మణ్య షష్ఠి)

## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి

# అయోధ్య సాక్షి

● ధర్మధ్వజం మన సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం ● శతాబ్దాల నాటి గాయాలు ఇవాళ నయం అయ్యాయి ● 500 ఏళ్ల నాటి తీర్మానం నేడు నెరవేరటం హర్షణీయం ● 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యం ● బానిస భావజాలం ఉన్న వ్యక్తుల నుంచి విముక్తి పొందాలి ● వైభవంగా ధ్వజారోహణం - కాషాయ పతాకాన్ని ఆవిష్కరించిన మోడీ ● అయోధ్యలో ధ్వజారోహణం అనంతరం ప్రధాని ప్రసంగం



6 లో

అయోధ్యలో ఎగురవేసిన ధర్మధ్వజం కేవలం జెండా మాత్రమే కాదని భారతీయ సాంస్కృతిక పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అయోధ్యలో ధ్వజారోహణం అనంతరం జైశ్రీరామ్ నినాదంతో మోదీ ప్రసంగాన్ని ప్రారంభించారు. రామ భక్తుల సంకల్పం సిద్ధించిందని వ్యాఖ్యానించారు. శతాబ్దాల గాయాలు, బాధలు నేడు నయమైనట్లు, 500 ఏళ్ల నాటి తీర్మానం నెరవేరినట్లు తెలిపారు. రామరాజ్య వైభవాన్ని ఈ జెండా ప్రతిబింబిస్తుందని, శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందని అన్నారు. అసత్యంపై చివరికి సత్యం విజయం సాధిస్తుంది అనడానికి ఈ పవిత్ర జెండా నిదర్శనంగా నిలుస్తుందని మోదీ వ్యాఖ్యానించారు.

## పంచాయితీ ఎన్నికలకు మోగిన

# నగారా



● వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ● నేటి నుంచి అమల్లోకి ఎన్నికల నియమావళి ● డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్



2 లో

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది. మూడు విడుతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల కోడ్ నిన్న మంగళవారం నుంచే అమలులోకి వస్తుందని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. ఒక దశకు మరొక దశకు మధ్య రెండు, మూడురోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు.

# నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

● 313 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్, 74 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● ఐటీ, మీడియా షేర్లలో అమ్మకాల ఒత్తిడి ● రాణించిన రియల్టీ, పీఎస్‌యూ బ్యాంకింగ్ షేర్లు ● మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు మాత్రం లాభాల్లోనే!



5 లో

## ఇంకెంతకాలం ఈ ఉత్కంఠ నేను

# ఉండాలా? దిగిపోవాలా?

● ఒక నిర్ణయం తీసుకోండి ● కాంగ్రెస్ అధిష్ఠానానికి కర్నాటక సీఎం సిద్ధూ సూచన



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## జీహెచ్ఎంసీ విస్తరణకు

# కేబినెట్ ఆమోదం



2 లో

● 27 మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం ● రెండింతలు కానున్న జీహెచ్ఎంసీ పరిధి ● మరో డిస్కమ్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం ● వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చ ● సొంతంగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు కొత్త పరిశ్రమలకు అనుమతి ● ప్రభుత్వ సమాచారం బీఆర్ఎస్‌కు లీక్‌పై మంత్రి శ్రీధర్ బాబు వార్నింగ్

## విదేశీ ఉగ్ర సంస్థగా

# ముస్లిం బ్రదర్‌హుడ్



6 లో

● ఉగ్రముద్ర వేసేందుకు ట్రంప్ సర్కారు చర్యలు ● ఆంక్షల పరిధిలోకి అరబ్ ప్రపంచంలోని ఓ పురాతన ఉద్యమం ● ఆదేశాలపై సంతకం చేసిన ట్రంప్

ముస్లిం బ్రదర్హుడ్లోని కొన్ని విభాగాలను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా గుర్తించే ప్రక్రియను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించారు. ఈ సంస్థలపై చర్యలు తీసుకునేవిధంగా ఓ నివేదిక సమర్పించాలని విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్లకు ఆదేశాలు జారీ చేశారు.

## నెహ్రూ జూలాజికల్ పార్కుకి

# ఐఎస్ఓ సర్టిఫికేషన్

● మంత్రి సురేఖ చేతుల సర్టిఫికేషన్ అందజేత ● జూ. అధికారులు, సిబ్బందిని అభినందించిన మంత్రి



2 లో

హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కుకి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ లభించింది. అయితే, ఈ సర్టిఫికేషన్ ను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా నెహ్రూ జులాజికల్ క్యూరేటర్ వసంతకు మంగళవారం తెలంగాణ సచివాలయంలో అందజేశారు.

## అంతా ఇంతే!




గ్రామాల్లో ఇందిరమ్మ చీరలన్నీ ముందుగానే పంచి వచ్చా !

## బీసీలను మోసం చేస్తే

# ఊరుకోం



3 లో

● గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ సహేతుకం కాదు ● కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం ● 42 శాతం నుంచి 22 శాతంకు తగ్గించి బీసీల గొంతు కోశారు ● చాలా జిల్లాలలో 10 శాతం కూడా అమలు చేయలేదు ● బీసీ నేత రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

# మరో కొత్త మున్సిపాలిటీకి లైన్ క్లియర్



2 లో

నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా మార్చాలని హైకోర్టు ఆదేశాలు

# హైదరాబాద్ హెరిటేజ్ రన్ పోస్టర్ ఆవిష్కరణ

● చరిత్ర, సంస్కృతి, నగర స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పేలా మహోత్సవం ● ఫిబ్రవరి 1, 2026న మహా నగరంలో రన్ ● చార్మినార్ నుంచి కుతుబ్ షాహీ టూంబ్స్ వరకు హాఫ్ మారథాన్ నిర్వహణ



2 లో

## మహిళా సాధికారతతోనే

# రాష్ట్రం అభివృద్ధి



2 లో

### మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో మార్పు
### ఆందోల్‌లో వడ్డీ లేని రుణాల పంపిణీ : మంత్రి దామోదర్

జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంగళవారం పంపిణీ చేశారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై చెక్కులను అందజేశారు.



అమిత్ శర్మ -
"ఎవరూ చూడని క్షణాల్లో విజయం నిశ్శబ్దంగా పెరుగుతుంది."



రోహిత్ వర్మ -
"మీరు మీ జీవితాన్ని మార్చుకోవాలనుకుంటే, మీ ఆలోచనలను మార్చుకోవడం ద్వారా ప్రారంభించండి."



ప్రియా సింగ్ -
"దయ అనేది నిశ్శబ్దం కూడా అర్థం చేసుకునే భాష."

# జీహెచ్ఎంసీ విస్తరణకు కేబినెట్ ఆమోదం

● 27 మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం ● రెండింతలు కానున్న జీహెచ్ఎంసీ పరిధి ● మరో డిస్కమ్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం ● వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చ ● సొంతంగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు కొత్త పరిశ్రమలకు అనుమతి ● ప్రభుత్వ సమాచారం బీఆర్ఎస్‌కు లీక్‌పై మంత్రి శ్రీధర్ బాబు వార్నింగ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. సుమారు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో విద్యుత్తుకు సంబంధించిన అంశాలపై చర్చించారు. పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. కేబినెట్ సమావేశం అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి, అడ్లూరి తదితర మంత్రులు మీడియాకు వివరాలను వెల్లడించారు.

**కేబినెట్ కీలక నిర్ణయాలివే :** కొత్త పరిశ్రమలు సొంతంగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు కేబినెట్ అనుమతి తీసుకుంది. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మె.వా. ప్లాంట్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. నారాయణపేట జిల్లా మక్తల్‌లోనూ, అలాగే పాల్వంచ లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలను పరిశీలించాలని నిర్ణయం చేశారు. హైదరాబాద్‌లో భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించారు. అలాగే భూగర్భ విద్యుత్ కేబుల్ ప్రాజెక్టుకు రూ.14,725 కోట్లు అవసరమని అంచనా వేసినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థతో పాటే టీ ఫైబర్ కేబుళ్లనూ ఏర్పాటు చేస్తాం అన్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లబెల్లిలో యంగ్ ఇండియా స్కూల్‌కు స్థలం కేటాయింపు చేయనున్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపునకు అనుమతించామని డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు.

**జీహెచ్ఎంసీ విస్తరణకు మంత్రివర్గం ఆమోదం :** జీహెచ్ఎంసీ విస్తరణకు మంత్రివర్గం ఆమోదం ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు. జీహెచ్ఎంసీ పరిధి రెండింతలు కానుందని, ఇందుకు కేబినెట్‌లో ఆమోదం తెలిపామన్నారు. జీహెచ్ఎంసీలో పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్ విలీనం చేశామన్నారు. అంతే కాకుండా తుర్కయాంజాల్, మణికొండ, నార్సింగి ని కూడా జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు అనుమతించామన్నారు. ఆదిభట్ల, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం కూడా తాజాగా జీహెచ్ఎంసీలో విలీనం చేయనున్నట్లు వెల్లడించారు. జీహెచ్ఎంసీలో దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్ విలీనం చేస్తున్నట్లు వెల్లడించారు. ఇంకా గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి కూడా విలీనంలో ఉన్నాయన్నారు. వీటితో పాటు జీహెచ్ఎంసీలో దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్ విలీనం చేశామన్నారు. అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్ తో పాటు మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్ విలీనం చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పెద్ద అంబర్‌పేట్, జవహర్‌నగర్ లను కూడా తాజాగా విలీనం చేసేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

**కేబినెట్ తీసుకున్న మరిన్ని నిర్ణయాలు :** మరో డిస్కమ్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వీటితో పాటు కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై సంస్థ కూడా రానుందన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై సీఎం అధ్యక్షతన జరిగిన కేబినెట్‌లో చర్చించామన్నారు. 3 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సోలార్ విద్యుత్ కొనుగోలుకు త్వరలో టెండర్లు పిలవాలని నిర్ణయం చేశామన్నారు. 2 వేల మెగావాట్ల పంప్డ్‌స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని, పంప్డ్‌స్టోరేజ్ విభాగంలో పెట్టుబడులు ఆహ్వానించాలని కేబినెట్ నిర్ణయం చేసిందన్నారు. 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ యూనిట్లకు అనుమతివ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

**ప్రభుత్వ సమాచారం బీఆర్ఎస్‌కు లీక్‌పై మంత్రి శ్రీధర్ బాబు వార్నింగ్ :** తెలంగాణలో ప్రభుత్వ నిర్ణయాలు, కేబినెట్‌లో జరిగిన చర్చల సారాంశం మొత్తం ప్రతిపక్ష నేతలకు చేరవేస్తున్న లీకు వీరుల విషయంలో మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఇవాళ 'సెక్రటేరియట్'లో జరిగిన కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు శ్రీధర్ బాబు స్పందిస్తూ ఈ లీకుల విషయం మీడియా ద్వారా తమ దృష్టికి వచ్చిందని కేబినెట్ నిర్ణయాలు, ప్రభుత్వ నిర్ణయాల లీక్‌పై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో కేబినెట్ సైతం ఇదే ఆలోచనతో ఉందన్నారు. కేబినెట్ నిర్ణయాలు చాలా కాన్ఫిడెన్షియల్ అని అలాంటివి ఇంకా జీవోలు రాకముందే వాటి సారాంశం ఇతరులకు చేరవేయడం అంటే అలాంటి ఘటనలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. కాగా, కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలు, చర్చల సారాంశం మొత్తం గులాబీ లీడర్లకు వెంటనే చేరుతున్నట్లు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. ఈ మధ్య జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లో ఉన్న పరిశ్రమలను ఔటర్ రింగ్‌రోడ్డు అవతలకు తరలించాలని నిర్ణయించారు. అందుకోసం పరిశ్రమల శాఖ రూపొందించిన 'హిల్ట్' పాలసీని ఆమోదించారు. అయితే ఈ పాలసీకి సంబంధించిన విధివిధానాలు తయారు చేసి ఆ శాఖ సెక్రెటరీ ఆమోదించిన తర్వాత జీవో ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఆ లోపే కొందరు ఆఫీసర్లు డిటెయిల్స్ అన్నీ గులాబీ పార్టీ నేతలకు చేరవేసినట్టు ప్రచారం జరుగుతున్నది. వాటిని ఆధారంగా చేసుకుని సర్కారుపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఇండస్ట్రీ భూములు బదిలీ పేరుతో రూ.లక్షల కోట్ల స్కామ్‌కు కాంగ్రెస్ పాలకులు తెరలేపారని ఆరోపించారు. ఈ లీకు విషయంలో దిశ దినపత్రిక సైతం 'పరిశ్రమల శాఖలో బీఆర్ఎస్ కోవర్టులు!' అంటూ ఈ నెల 22వ తేదీన ఓ కథనం ప్రచురించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు పై వ్యాఖ్యలు చేశారు.

గ్రామ పంచాయతీలకు

# మోగిన నగారా...

● మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు ● షెడ్యూల్ విడుదల చేస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల కోడ్ నిన్న మంగళవారం నుంచే అమలులోకి వస్తుందని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. ఒక దశకు మరొక దశకు మధ్య రెండు, మూడురోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. 12,728 సర్పంచ్ స్థానాలు, 1,12,242 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇవీ... సర్పంచ్‌ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల చేసింది. మూడు విడతల్లో ఎన్నికల నిర్వహించబోతున్నట్లు పేర్కొంది. మొదటి విడత పోలింగ్ వచ్చేనెల11న, రెండో విడత 14న, మూడో విడత 17న జరుగనుంది. ఓటింగ్‌రోజునే ఓట్లను లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. షెడ్యూల్ రావడంతో ఇవాల్టి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. 31 జిల్లాల్లోని 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్లు సైతం ఖరారు అయ్యాయి. కాగా, రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికలు సందడి మొదలైంది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ప్రక్రియ జరుగనుంది. పోలింగ్ జరిగిన రోజే మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ జరుగనుంది. డిసెంబర్ 11న మొదటి విడత ఎన్నికలు, డిసెంబర్ 14న రెండో విడత ఎన్నికలు, డిసెంబర్ 17న మూడో విడత ఎన్నికలు జరుగనున్నాయి. ఈనెల 27వ తేదీ నుంచి మొదటి దశ ఎన్నికలకు నామినేషన్ల ప్రారంభం కానున్నాయి. 30వ తేదీ నుంచి రెండో దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ, డిసెంబర్ 3వ తేదీ నుంచి మూడో విడత నామినేషన్ల స్వీకరణ జరుగనుంది. రాష్ట్రంలో కోటి 66 లక్షల మంది గ్రామీణ ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల అధికారిణి రాణి కుముదిని స్పష్టం చేశారు. ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ఒక దశకు మరొక దశకు మధ్య రెండు, మూడురోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. కాగా, 12,728 సర్పంచ్ స్థానాలు, 1,12,242 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న క్రమంలో రాష్ట్ర రాజకీయాలు ఇక గ్రామీణ ప్రాంతం దిశగా సాగుతాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# నెహ్రూ జూలాజికల్ పార్కుకి ఐఎస్ఓ సర్టిఫికేషన్

● మంత్రి సురేఖ చేతుల సర్టిఫికేషన్ అందజేత ● జూ అధికారులు, సిబ్బందిని అభినందించిన మంత్రి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కుకు ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ లభించింది. అయితే, ఈ సర్టిఫికేషన్ ను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా నెహ్రూ జూలాజికల్ క్యూరేటర్ వసంతకు మంగళవారం తెలంగాణ సచివాలయంలో అందజేశారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ వరుసగా ఆరు సంవత్సరాలు ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ పొందిన దేశంలోనే మొట్టమొదటి జూ అని మంత్రి జూ ముఖ్య అధికారి వసంత తెలిపారు. ఐఎస్ఓ 9001 సర్టిఫికేట్ నాణ్యతా నిర్వహణ ప్రమాణాలను నిర్ధారిస్తుందని చెప్పారు. వీటిలో జూస్ స్థిరమైన సేవా నాణ్యత, సమర్థవంతమైన, పారదర్శక అంతర్గత ప్రక్రియలు, జంతు సంరక్షణ, పెంపకంలో అనుసరించే ప్రామాణిక విధానాలు, టికెటింగ్ మరియు సందర్శకుల సేవలు, అత్యవసర ప్రతిస్పందన మరియు సిబ్బంది శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి ఇక్కడ ఉన్నాయని వివరించారు. ఏ జూకైనా ఐఎస్ఓ 14001 సర్టిఫికేషన్ పొందడం ఒక పెద్ద విజయం అని చెప్పుకొచ్చారు. ఇది జూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన పర్యావరణ నిర్వహణ ప్రమాణాలకు అనుగుణంగా ఉందని సూచిస్తుందన్నారు. ఐఎస్ఓ 14001: హైదరాబాద్ జూ అందుకున్న పర్యావరణ నిర్వహణ వ్యవస్థ వ్యర్థాల ఉత్పత్తిని పర్యవేక్షించడం, తగ్గించడం, శక్తి, నీటి వినియోగం, కార్బన్ పాదముద్ర, నివాస నిర్వహణ, కాలుష్య నియంత్రణ, బాధ్యతాయుతమైన వనరుల వినియోగం మరియు పరిరక్షణ, పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించడంలో జంతుప్రదర్శనశాల నిరంతర ప్రయత్నాలను సూచిస్తుందన్నారు. ఇంకా, జూ నిర్వహణకు జూ 5-స్టార్ రేటింగ్‌ను కూడా పొందిందని, ఇది జూ పొందగలిగే అత్యున్నత గుర్తింపులలో ఒకటి అన్నారు. 5 స్టార్ రేటింగ్ సర్టిఫికెట్ జూ జంతు సంరక్షణ, సంక్షేమం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉత్తమ పద్ధతులను అనుసరిస్తుందన్నారు. దాంతోపాటు, సుసంపన్నమైన, జాతులకు తగిన ఎన్‌క్లోజర్‌లను అందిస్తుందన్నారు. పోషకాహారం, పశువైద్య సంరక్షణ మరియు పారిశుధ్యం యొక్క అధిక ప్రమాణాలను నిర్వహిస్తుందన్నారు. ఈ వృషభాలను హైదరాబాద్ జూను దేశంలోని ఇతర జూలకు ఒక బెంచ్‌మార్క్ సంస్థగా, జంతు సంక్షేమం, పరిరక్షణ మరియు నిర్వహణలో అగ్రగామిగా, ప్రజా ప్రతిష్ఠ మరియు విశ్వసనీయతను పెంచడానికి, సందర్శకులు, దాతలు మరియు ప్రభుత్వ సంస్థలలో తన్ను పట్టదానికి, సీఎస్ఆర్ మద్దతుకు అవకాశాలు, అంతర్జాతీయ సహకారాలు మరియు పరిరక్షణ ప్రాజెక్టులు మొదలైన వాటికి నిలయంగా నిలబెడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ 1963 అక్టోబర్ 6న ప్రారంభించబడి, వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. ఇది భారతదేశంలోని అతిపెద్ద జూలలో ఒకటి, ప్రపంచవ్యాప్తంగా 30 లక్షలకు పైగా సందర్శకులను ఆకర్షిస్తుందని మంత్రి వివరించారు.

ఇల్లునే కాదు... అడవిని కూడా ...

## సమర్థవంతంగా సంరక్షించే సత్తా మహిళలది

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇంటికి దీపం ఇల్లాలు అనే మాటను రాష్ట్ర మంత్రి శ్రీమతి కొండా సురేఖ మంగళవారం అటవీ అధికారుల సమావేశంలో ప్రత్యేకంగా గుర్తు చేశారు. సాధారణంగా మహిళలు ఇంటిని సమర్థవంతంగా సంరక్షిస్తారని తెలిపారు. అయితే, రాష్ట్రంలో ప్రస్తుతం అటవీ సంబంధిత వ్యవహారాలు కూడా మహిళలే సంరక్షిస్తున్నారని గుర్తు చేశారు. తాను అటవీ మంత్రిణి... డాక్టర్ సువర్ణ... అటవీ దళాలకు హెడ్ గా... డాక్టర్ సువర్ణ సేవలు అందిస్తున్నారని తెలిపారు. దాంతోపాటు, నెహ్రూ జూలాజికల్ పార్క్ క్యూరేటర్ వసంత సారథ్యంలో ఆ పార్కుకి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ లభించిన నేపథ్యంలో మంత్రి సురేఖ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళలు చాలా ఓపికగా... ప్రతి వ్యవహారాన్ని చక్కబెడతారని వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, చీఫ్ వైల్డ్ వార్డెన్ ఎలుసింగ్ మేరు, డైరెక్టర్ సునీల్, క్యూరేటర్ వసంత తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి

మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో మార్పు ఆందోల్‌లో వడ్డీ లేని రుణాల పంపిణీ : మంత్రి దామోదర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...... జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంగళవారం పంపిణీ చేశారు. మహిళా ఉన్నతి-%తెలంగాణ ప్రగతి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ %ఒ% టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హాజరై చెక్కులను అందజేశారు. మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో నిజమైన మార్పు వస్తుంది. మహిళా సాధికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...ఆందోల్ నియోజకవర్గంలోని 4039 మహిళా సంఘాలకు రూ.4.52 కోట్లు, జిల్లాలో 15909 సంఘాలకు మొత్తం రూ.18.25 కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయని మంత్రి అన్నారు.పావలా వడ్డీ రుణాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే. 1994లో మహిళా సంఘాలను బలోపేతం చేసిన ప్రభుత్వ నాయకత్వం ఆయనదే. కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం కూడా సంఘాలకు మద్దతు ఇచ్చింది. అయితే గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల గురించిన మాటే లేకుండా పోయింది. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను తిరిగి ఆర్థికంగా బలపరుస్తోంది అని మంత్రి దామోదర్ తెలిపారు.ఆరోగ్యశ్రీ, ఆమ్ ఆద్మీ బీమా, గృహ జ్యోతి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు క్యాంటీన్లు-%పెట్రోల్ పంపుల కేటాయింపు, సన్న బియ్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రూపులకు భాగస్వామ్యం ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలని ఆయన గుర్తుచేశారు.ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఇందిరమ్మను అత్యధిక మెజార్టీతో ఎన్నుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇందిరమ్మ ఉక్కు మహిళ. బ్యాంకులను జాతీయీకరించిన ఘనత ఆమెదే. భూమిలేని పేదలకు భూములు కేటాయించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది కూడా ఇందిరమ్మే అని మంత్రి తెలిపారు.సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తుండటం, సుల్తాన్‌పూర్‌లో జేఎన్టీయూ, నర్సింగ్, పాలిటెక్నిక్, మెడల్ కాలేజీల ఏర్పాటు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్ ప్రాధాన్యతతో కొనసాగుతున్నాయని వివరించారు.మహిళలు బాధ్యత, నిబద్ధత, కుటుంబాలను నిలబెట్టే శక్తి కలిగినవారు. ఆలోచన శక్తి, తరత శక్తి మహిళల్లో అపారంగా ఉంది. వారిని విద్యావంతులను చేసి, నైపుణ్యాలను పెంపొందిస్తే సమాజ అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచంలో ఏ దేశమైనా మహిళా సాధికారత ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుంది అని మంత్రి పేర్కొన్నారు.మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యలు జాతీయ రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి దరఖాస్తు చేయాలని సూచిస్తూ, ఆ భూములపై మహిళా సంఘాలు వ్యాపారాలు చేపట్టేందుకు లోన్లు, అవకాశాలు అందిస్తామని అన్నారు. మహిళలు కొత్త వ్యాపార ప్రణాళికలు రూపొందించి మరిన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రూ.50 కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనుంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం మా ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, పిడి డీఆర్డీఓ జ్యోతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పెరిషి, వివిధ మండలాల మహిళా సమాఖ్య అధ్యక్షులు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎకరం రూ.137.25 కోట్లు

కోకాపేటలో రికార్డు స్థాయి ధరపలుకుతున్న భూములు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాజధాని హైదరాబాద్ శివారులోని కోకాపేటలో భూములు రికార్డు ధర పలికాయి. ఎకరం ధర అత్యధికంగా రూ.137.25 కోట్లు పలికింది. కోకాపేటలోని నియోపోలిస్ ప్రాంతంలో సర్వే నంబర్ 17, 18లోని భూములకు వేలం నిర్వహించారు. సర్వే నంబర్ 17లోని భూమి ఎకరం 137.25 కోట్లు పలికింది. సర్వే నంబర్ 18లోని భూమి ఎకరం రూ. 136.50 కోట్లు పలికింది.హెచ్ఎండీఏ పరిధిలోని ఖరీదైన భూములను ఆన్‌లైన్ వేలం వేయడానికి తెలంగాణ ప్రభుత్వ నిర్ణయించి నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఎకరా కనీస ధర రూ.99 కోట్లుగా నిర్ణయం : ఇటీవల రాయదుర్గంలో 7.67 ఎకరాలకు తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(టీజీఐఐసీ) నిర్వహించిన వేలంపాటలో రూ.1,357 కోట్లకు ఓ సంస్థ దక్కించుకుంది. ఇక్కడ కనీస ధర ఎకరాకు రూ.101 కోట్లుగా నిర్ణయించగా వేలంలో రూ.177 కోట్లు పలికింది. ఈ నేపథ్యంలో తాజాగా కోకాపేట నియోపోలిస్‌లోని సర్వే నంబర్ 17, 18లోని భూములను హెచ్ఎండీఏ వేలం వేసింది. ఎకరా కనీస ధర రూ.99 కోట్లుగా నిర్ణయించగా అత్యధికంగా రూ.137.25 కోట్లు పలికింది.

## హైదరాబాద్ హెరిటేజ్ రన్ పోస్టర్ ఆవిష్కరించిన జూపల్లి

● చరిత్ర, సంస్కృతి, నగర స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పేలా మహోత్సవం
● ఫిబ్రవరి 1, 2026న మహా నగరంలో రన్
● చార్మినార్ నుంచి కుతుబ్ షాహీ టూంబ్స్ వరకు హాఫ్ మారథాన్ నిర్వహణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ మహానగర అపురూపమైన చరిత్రను, వాస్తు నిర్మాణ వైభవాన్ని, ఉజ్వలమైన స్ఫూర్తిని అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించడానికి హైదరాబాద్ హెరిటేజ్ రన్ 2026ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ కార్యక్రమ వివరాల్ని చారిత్రక తారామతి బారామతి వేదికగా మంగళవారం వెల్లడించారు. పర్యాటక %ఒ% సాంస్కృతిక (క్రీడలు) శాఖ ఆధ్వర్యంలో రాపిడో టైటిల్ స్పాన్సర్‌గా ఈ చారిత్రక క్రీడా కార్యక్రమం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈవెంట్‌కు తెలంగాణ టూరిజం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ సహకారం అందిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ మహానగర వైభవాన్ని, చారిత్రక ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు తారామతి బారామతి ని వేదికగా ఎంచుకున్నామని చెప్పారు. ఈ హైదరాబాద్ హెరిటేజ్ రన్ కేవలం ఒక పరుగు మాత్రమే కాదుని ఇది క్రీడలు, పర్యాటకం, సాంస్కృతిక గర్వానికి సంబంధించిన మహా వేదిక. 'చార్మినార్ నుంచి కుతుబ్ షాహీ సమాధుల వరకు' మార్గాన్ని సజీవ వారసత్వ కారిడార్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. . దీని ద్వారా హైదరాబాద్‌ను వారసత్వ క్రీడా పర్యాటకానికి ప్రపంచ గమ్యస్థానంగా స్థిరం చేయాలనేదే మా లక్ష్యం." అని అన్నారు. హైదరాబాద్ నగర వాసులు, యువత క్రీడాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని, హైదరాబాద్ హెరిటేజ్ రన్‌ను ఘనంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ క్రాంతి వల్లూరు, హైదరాబాద్ ర్యాపిడో హెడ్ ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

హెరిటేజ్ రన్ వివరాలు

ఈ ఈవెంట్ ఫిబ్రవరి 1, 2026న జరగనుంది. నగర చరిత్రను ప్రత్యక్షంగా అనుభూతి చెందేలా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశారు. 21కె హాఫ్ మారథాన్ ఐకానిక్ చార్మినార్ వద్ద మొదలై కుతుబ్ షాహీ సమాధుల వద్ద ముగుస్తుంది. మార్గంలో హైకోర్టు, సిటీ కాలేజ్, అసెంబ్లీ, గోల్కొండ కోట, తారామతి బారామతి వంటి ప్రధాన చారిత్రక ప్రదేశాలను చుట్టి వస్తుంది. 5కే, 10కే రన్ చారిత్రక కుతుబ్ షాహీ సమాధుల వద్ద ప్రారంభమై అక్కడే ముగుస్తుంది.

## పోలీసుల అయ్యప్ప మాలధారణపై ఆంక్షలు..

● బ్లాక్ డ్రెస్, గడ్డం, జుట్టు పెంచుకోవడంపై నిషేధం!
● పోలీసు శాఖ డ్యూటీలో ఉన్నపుడు మతపరమైన దీక్షలు వద్దు
● సెలవు తీసుకోకుండా మతాచారాలు పాటిస్తే చర్యలు
● పోలీస్ శాఖ హెచ్చరికలు

హైదరాబాద్: తెలంగాణ పోలీసు శాఖ మతపరమైన దీక్షలపై ఆదేశాలు జారీ చేసింది. పోలీసు శాఖ డ్యూటీలో ఉన్నప్పుడే అయ్యప్ప దీక్ష లేదా ఇలాంటి మతపరమైన దీక్షలు చేపట్టరాదని పేర్కొంది. దీక్ష వేసే పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా సెలవు తీసుకుని మాత్రమే కొనసాగించాలని వెల్లడించారు. సెలవు తీసుకోకుండా మతాచారాలు పాటిస్తే చర్యలు ఉంటాయని పోలీస్ శాఖ హెచ్చరించింది. విధుల్లో ప్రిస్క్రైబ్ యూనిఫాం, షూస్ ధరించాల్సిందే.. మతపరమైన పూజ, బ్లాక్ డ్రెస్, లేదా గడ్డం,జుట్టు పెంచుకోవడం అనుమతించమని పేర్కొన్నారు. ఈ నిబంధనలు ఉల్లంఘించినందుకు ఇటీవల ఒక ఎస్ఐకి మెమో కూడా జారీ చేశారు. ఈ ఘటనపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. "ఈ నిబంధనలు హిందువుల మీద మాత్రమే అమలవుతున్నాయా? ముస్లింలు రంజాన్‌లో ఉపవాసం చేస్తూ.. గడ్డం పెంచుకున్నప్పుడు ఇలాంటి ఆదేశాలు ఉండవా?" అంటూ రాజాసింగ్ ప్రశ్నించారు. ఈ సర్క్యులర్ మత స్వేచ్ఛను హరించడమేనని విశ్వ హిందూ పరిషత్, వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలకు, ఇతర మతాలకు ఇదే రూల్స్ ఉందా? అని నిలదీస్తున్నారు. పోలీస్ యూనిఫాం తప్పనిసరి అనేది అన్ని మతాల వారికి సమానంగా వర్తిస్తుంది. కానీ ఆచరణలో సమానంగా అమలు చేస్తున్నారా అని హిందూ సంఘాల నేతలు మండిపడుతున్నారు.వాస్తవానికి పోలీస్ శాఖ ఓ డిసిప్లిన్ ఫోర్స్. అందువల్ల వీరి కార్యకలాపాల్లో యూనిఫాం, ప్రవర్తన, మతపరమైన గుర్తింపుల ధారణకు కఠిన నియమాలు ఉంటాయి.

# మరో కొత్త మున్సిపాలిటీకి లైన్ క్లియర్..

నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా మార్చాలని హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో మరొక కొత్త మున్సిపాలిటీ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయ్యింది. వరంగల్ జిల్లాలోని నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా మార్చాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రానున్న నేపథ్యంలో నోటిఫికేషన్ కు ముందే నెక్కొండను మున్సిపాలిటీగా గుర్తించాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నెక్కొండ మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమున రెడ్డి ఈ విషయంపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీ విస్తీర్ణం జనాభా దృష్ట్యా దీన్ని మున్సిపాలిటీగా మార్చడం అవసరం అని పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు 4త్ సెషన్ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటు కోసం ఆరు గ్రామ పంచాయితీలను కలపాలని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. నెక్కొండ అమీన్ పేట, గుండ్లపల్లి, పత్తిపాక, నెక్కొండ తండా, టీ.కె తండా గ్రామ పంచాయితీ లను కలిపి కొత్త మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని కోరారు. పిటిషనర్ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు నెక్కొండను మున్సిపాలిటీగా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖను ఆదేశించింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ప్రభావం ఏర్పడక ముందే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలలో ముఖ్యంగా ప్రస్తావించింది. మున్సిపాలిటీ ఏర్పాటుకు సంబంధించిన నోటిఫికేషన్ ను వెంటనే జారీ చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో నెక్కొండ ప్రజల కల నెరవేరే దిశగా అడుగులు పడ్డాయి. పరిసర గ్రామాలతో కలిపి నెక్కొండ మున్సిపాలిటీగా మారడం స్థానికుల అభివృద్ధి ఆకాంక్షలకు దక్కిన విజయం అని చెప్పవచ్చు. తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ హైకోర్టు ఆదేశాలను ఎంత త్వరగా అమలు చేస్తుందో చూడాలి. ఈ చర్యతో నెక్కొండ ప్రాంతంలో పరిపాలనా సంస్కరణలు వేగవంతం అయ్యే అవకాశం ఉంది. ఈ కొత్త మున్సిపాలిటీ ఏర్పాటు స్థానిక రాజకీయాలలో ఒక కీలక పరిణామం కానుంది.





సునీతా జోషి -
“ప్రశాంతమైన మనస్సు తుఫానులో కూడా స్పష్టతను చూస్తుంది.”



దీపక్ సక్సేనా -
“మీరు నేర్చుకోవడంలో పెట్టుబడి పెట్టినప్పుడు, జీవితాంతం రాబడి మిమ్మల్ని అనుసరిస్తుంది.”



అంజలి బన్సాల్ -
“ఇతరులు తమ సూర్యోదయాన్ని విశ్వసించేలా చేసే కాంతిలా ఉండండి.”

# సాంకేతిక పురోగతి రైల్వేలకు అవశ్యం

- రైళ్లను సురక్షితంగా నడపాలంటే కమ్యూనికేషన్ చాలా ముఖ్యం
- ఇరిసెట్ 68 వ వార్షికోత్సవంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతీయ రైల్వేలు సాంకేతిక పురోగతిని వినియోగించుకోవాలని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ అన్నారు. ముఖ్యంగా భారత రైల్వే నెట్వర్క్లోని అన్ని రైళ్లకు సంబందించిన రియల్ టైమ్ పర్యవేక్షణ త్వరలో సాకారమవుతుందని , వీటన్నింటినీ వినియోగించుకోవాలని కోరారు. ఇండియన్ రైల్వేస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ (ఇరిసెట్) 68వ వార్షిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన కీలకోపన్యాసం చేశారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, అదనపు సభ్యులు (సిగ్నల్) రాజేష్ కుమార్ పాండే , రైల్వే బోర్డు అదనపు సభ్యులు (టెలికాం) శైలేష్ గుప్తా గౌరవ అతిథులుగా పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఇరిసెట్డైరెక్టర్ జనరల్ శరద్ కుమార్ శ్రీవాస్తవ, ఇతర సీనియర్ అధికారులు, అధ్యాపకులు ట్రైనీలు కూడా పాల్గొన్నారు. సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ కీలకోపన్యాసం చేస్తూ భారత రైల్వేలు మరియు ఇస్రో అనేక సారూప్యతలపై ఉమ్మడిగా దృష్టిసారించాయనిఇస్రోచైర్మన్ తెలియజేశారు. రైళ్లను సురక్షితంగా నడపడానికి, కమ్యూనికేషన్ చాలా అవసరం మరియు అవసరమైన కమ్యూనికేషన్ను అందించే అనేక ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించింది. ఇస్రో చైర్మన్ ఇస్రో సాధించిన అనేక విజయాలను గురించి తెలియజేశారు. వాటిలో భారతదేశం చంద్రునిపై ఉత్తమ కెమెరాను కలిగి ఉండటం మరియు చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన మొదటి దేశం కావడం ఒకటి. అనేక సాంకేతిక పురోగతుల అమలు కోసం ఇస్రో మరియు భారత రైల్వేల మధ్య అనేక సహకారాలు ఉంటాయని ఆయన నొక్కి చెప్పారు. రైల్వే బోర్డు చైర్మన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సతీష్ కుమార్ ఈ సమావేశంలో వర్చువల్గా ప్రసంగించారు. 2025లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు ఇండియన్ రైల్వేస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ టెలికమ్యూనికేషన్స్ను ఆయన అభినందించారు. ఈ సంవత్సరంలో నిర్వహించిన కోర్సుల్లో అగ్రస్థానంలో ఉన్నవారిని ఆయన అభినందించారు. రైలు కార్యకలాపాల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉందని, అధికారులు మరియు సూపర్వైజర్లలో సురక్షితమైన పని అలవాట్లను పెంపొందించాలని ఆయన అన్నారు. రైల్వే అధికారులు మరియు సిబ్బందికి మాత్రమే కాకుండా ప్రైవేట్ పరిశ్రమల సిబ్బందికి కూడా ఇరిసెట్ అనేక శిక్షణా కోర్సులను నిర్వహిస్తుందని ఇది ఇరిసెట్కు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, భారతీయ రైల్వేలలో సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్ యొక్క ఆస్తులపై విశ్వసనీయతను మెరుగుపరచడంలో కార్మిక శక్తి యొక్క బహుళ నైపుణ్యాభివృద్ధి మరియు నైపుణ్యాలను అందించడంపై చొరవ తీసుకోవాలని సంస్థను కోరారు. ఉత్పాదకతను మెరుగుపరచడానికి మరియు రైలు కార్యకలాపాలలో భద్రతను పెంచడానికి శిక్షణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవడంపై గల ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ఇరిసెట్డైరెక్టర్ జనరల్ శ్రీ శరద్ కుమార్ శ్రీవాస్తవ సమావేశాన్ని స్వాగతించారు మరియు ఇరిసెట్వార్షిక నివేదికను సమర్పించారు.

శిక్షణ, సాంకేతిక సామర్థ్యం మరియు జాతీయ సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలలో ఇరిసెట్ ఈ సంవత్సరం సాధించిన విజయాలపై నివేదికను సమర్పించారు. ఈ సంవత్సరం ఇన్స్టిట్యూట్ రికార్డు స్థాయిలో 8462 మంది శిక్షణార్థులకు 81407 శిక్షణా రోజుల ఉత్పాదకతతో 310 శిక్షణా కోర్సులను నిర్వహించి శిక్షణ ఇచ్చింది. దీనితో ప్రారంభం నుండి మొత్తం 1.20 లక్షలకు పైగా శిక్షణార్థులు శిక్షణ పొందారు. కవాచ్ - ఇండియాస్ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ఎ.టి.పి) వ్యవస్థపై శిక్షణ సంస్థ యొక్క ప్రధాన కార్యక్రమంగా కొనసాగింది, ఈ సంవత్సరం ఎస్%డ%టి , ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్, ట్రాఫిక్ మరియు ఇతర విభాగాలలో 4,364 మంది సిబ్బందికి, పి. ఎస్. యూ మరియు ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో శిక్షణ ఇవ్వబడింది.

భారత రైల్వే అంతటా కవాచ్ విస్తరణను వేగంగా అమలు చేయడంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సి.ఓ.ఈ ) కీలక పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు. ప్రధాన విజయాలలో ఈఐ %-%కవాచ్ ఇంటర్ఫేస్ల క్రియాత్మక పరీక్ష, యూనివర్సల్ బ్రేకింగ్ అల్గోరిథం అభివృద్ధి, వెర్షన్ 4.0కి తాజాగా ఉన్న కవాచ్ ల్యాబ్ల పరికరాల అప్గ్రేడ్, విస్తృతమైన ఫీల్డ్ ట్రయల్స్, జాతీయ జ్ఞాన నిర్వహణ పోర్టల్ సృష్టి మరియు తదుపరి తరం పరిశోధన మరియు ఇంటర్ఆపరేబిలిటీ కోసం అవగాహన ఒప్పందాలు ఉన్నాయి. రైల్వే బోర్డు ఆదేశాల ప్రకారం ఇరిసెట్బహుళ కొత్త కోర్సులను ప్రవేశపెట్టింది, సూపర్వైజర్లు, టెక్నీషియన్లు హెల్పర్ల కోసం సవరించిన పాఠ్యాంశాలను ప్రవేశపెట్టింది మరియు ఇంజనీరింగ్ కళాశాలలతో 18 అవగాహన ఒప్పందాలు మరియు రైల్వే-రంగ నైపుణ్యాభివృద్ధి కోసం ప్రభుత్వ ఐ. ఐ. టి లతో పైలట్ సహకారాల ద్వారా పరిశ్రమ భాగస్వామ్యాలను బలోపేతం చేసింది.

మౌలిక సదుపాయాల ఆధునీకరణలో రెండు కొత్త ఓ.ఈ. ఎంలు కవచ్ ల్యాబ్ పరికరాలు, రెండు కొత్త ఎలక్ట్రానిక్ ఇంటర్లాకింగ్ ల్యాబ్లు మరియు ఎలక్ట్రానిక్ ఇంటర్లాకింగ్ మరియు టెలికాం ల్యాబ్ల అప్గ్రేడ్, మెరుగైన సైబర్-భద్రతా సౌకర్యాలు, కొత్త హై-ఎండ్ లెర్నింగ్ సిస్టమ్లు, పునరుద్ధరించబడిన తరగతి గదులు, మెరుగైన హాస్టళ్లు మరియు సురక్షితమైన వై ఫై , కొత్త సర్వర్లు మరియు సి. బి. టి -ఆధారిత అంచనా వ్యవస్థలతో బలోపేతం చేయబడిన ఐ. టీం నెట్వర్కు ఉన్నాయి. ఆధునిక, సాంకేతికత ఆధారిత రైల్వే కార్యకలాపాల కోసం నైపుణ్యం కలిగిన మానవశక్తిని నిర్మించడంలో మరియు భారతదేశపు మార్గదర్శక ఎ. టి. పి వ్యవస్థ అయిన కవాచ్ యొక్క దేశవ్యాప్తంగా అమలుకు మద్దతు ఇవ్వడంలో ఇరిసెట్లప్రధాన పాత్ర పోషిస్తోంది. రైల్వే బోర్డు అదనపు సభ్యులు (సిగ్నల్) శ్రీ రాజేష్ కుమార్ పాండే సమావేశంలో ప్రసంగిస్తూ మౌలిక సదుపాయాల సృష్టి మరియు నిర్వహణపై అపూర్వమైన మూలధన వ్యయానికి సరిపోయే సాంకేతికతలను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన నైపుణ్యాలను పొందాలని ఎస్.టి ఇంజనీర్లను కోరారు. రైలు కార్యకలాపాలలో భద్రతకు సంబందించిన కొత్త నియామకదారుల పని యొక్క వైఖరి మరియు నైపుణ్యం పెంపొందించడానికి వీలుగా శిక్షణా కార్యక్రమాలను రూపొందించాలని ఆయన ఇరిసెట్కి సలహా ఇచ్చారు.

రైల్వే బోర్డు అదనపు సభ్యులు (టెలికాం) శైలేష్ గుప్తా, వినూత్న పరిష్కారాలను కనుగొనడం మరియు దేశం యొక్క అంచనాలను అందుకోవడానికి శ్రేష్ఠతకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఈ సంవత్సరంలో ఇనీషియల్ కోర్సులలో అగ్రస్థానంలో నిలిచిన ట్రైనీలకు డాక్టర్ వి. నారాయణన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సాంకేతిక పత్రిక జ్ఞానదీప్ విడుదల చేయబడింది. ఈ కార్యక్రమం తర్వాత సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. రోజు ప్రారంభంలో, పరిశ్రమ, విద్యాసంస్థలు మరియు జోనల్ రైల్వేల నుండి వక్తలతో కవచ్ టెక్నాలజీ మరియు సైబర్ భద్రతపై ఎమర్జింగ్ డెవలప్మెంట్స్పై సాంకేతిక వర్క్షాప్ నిర్వహించడం గమనార్హం.

## తెలంగాణలో భూ బకాసురులు

- రాజ్యమేలుతున్నారంనేందుకు హిల్ట్ పాలసీ నిదర్శనం
- త్వరలో సేవ్ హైదరాబాద్ ఫ్రమ్ ల్యాండ్ లూటీ ఉద్యమం
- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో భూ బకాసురుల రాజ్యం ఏలుతుందనటానికి హిల్ట్ హైదరాబాద్ ఇండస్ట్రీయల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ ఒక నిదర్శనం అని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్ లో ఈ రాష్ట్ర సంపదను దోచుకోవడానికి రోజుకో స్కాం కు తెరలేపుతున్నారని అన్నారు. సీఎం గా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టేది పోయి, స్కాం లు, కుంభకోణాలపై శ్రద్ధ ఉందని మండిపడ్డారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఈ జిఓ నెంబర్ 27 హిల్ట్ పాలసీ ను ఉపసంహరించుకోకపోతే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణ రూపొందించి, ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఇష్టానుసారంగా రాత్రికి రాత్రి %+.రా% లు తీసుకొచ్చి రాష్ట్ర సంపదను లూటీ చేయాలని ఆలోచన చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే సమస్య లేదని అన్నారు. తక్షణమే అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి, ఈ హిల్ట్ పాలసీ పై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం పూర్తిగా కనుమరుగుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో డెమోక్రసీ స్థానంలో క్లెప్టోక్రసి వచ్చిందన్నారు. క్లెప్టోక్రసి అంటే అధికారంలో ఉంది ప్రజా సంపదను లూటీ చేసే దొంగలని అర్థమన్నారు. ఇలా రాష్ట్రంలో క్లెప్టోక్రసి పాలన నడుస్తుందని దుయ్యబట్టారు. “సేవ్ హైదరాబాద్ ఫ్రమ్ ల్యాండ్ లూటీ” అనే ఉద్యమం త్వరలో వస్తుందన్నారు. కేబినెట్ మంత్రులకు ఇందులో వాటా లేకుంటే ఒక్కరైనా స్పందించే వారని, సీఎం రేవంత్ రెడ్డి తో సహా మొత్తం కేబినెట్ మంత్రులకు ఈ కుంభకోణంలో వాటా ఉందని తెలిపారు. గత పాలకులు కిటికీలు తెరిస్తే వీళ్ళు దర్వాజా తెరిచినట్లు, పాలనలో వందల ఎకరాలు లూటీ చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వేల ఎకరాల భూమి లూటీ చేసి తద్వారా లక్షల కోట్లు అవినీతి చేసే యోచనలో ఈ ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు కు తెలియకుండానే సీఎం రేవంత్ రెడ్డి ప్యాలెస్ లో కూర్చుండి ఈ పాలసీని డిజైన్ చేసినట్లు కనిపిస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి చెందిన అనుచరులు ముందుగానే ఈ 22 వాడల్లోకి వెళ్ళి 9292 ఎకరాల భూమిని రెక్కీ చేసి ముందే అగ్రిమెంట్లు చేసుకున్నది వాస్తవం కాదా అన్నారు. తక్షణమే ఈ నెంబర్ 27 ను రద్దు చేయాలని లేని యెడల రద్దు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

# సింగరేణిలో సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్






- రెండు మూడు రోజుల్లో ప్లాంటు ప్రారంభం
- మందమర్రి సింగరేణి సోలార్ ప్లాంట్ రాష్ట్రంలోనే మొట్టమొదటిది
- ఏడాదికి 9 .1 లక్షల యూనిట్ల విద్యుత్ సద్వినియోగం
- సుమారు 70 లక్షల రూపాయల వరకు ఆదాకు అవకాశం
- ఇప్పటికే నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతం
- సింగరేణి అంతటా బీఈఎస్ఎస్‌ల ఏర్పాటుకు సన్నద్ధం
- సింగరేణి సీఎండీ ఎన్.బలరాం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ప్రారంభించనున్నారు. పునరుత్పాదక విద్యుత్తు పెంపుదల కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న విశేషమైన కృషిలో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియాలో గల తన 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు అనుబంధంగా ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్) ను ఇటీవల ఏర్పాటు చేసింది. ఇది ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన ప్రయోగాత్మక ప్లాంట్. దీనిని రెండు మూడు రోజుల్లో ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

బీఈఎస్ఎస్ ఎందుకు? ఉపయోగం ఏమిటి?

రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే తన ఏరియాల్లో 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. ఇవి సమర్థంగా పనిచేస్తూ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ విధంగా ఉత్పత్తి చేసే విద్యుత్తును తెలంగాణ ట్రాన్స్ కో గ్రిడ్ ద్వారా అనుసంధానం చేసి సరఫరా చేస్తున్నారు. అయితే సింగరేణిలో డిమాండ్ లేని సమయాల్లో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్ ను గ్రిడ్కు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతోంది. ఇలా మిగిలిపోయిన సోలార్ విద్యుత్తును పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ద్వారా నిల్వ చేసి గరిష్ట విద్యుత్ వినియోగం ఉండే సమయం లో కంపెనీ అవసరాలకు వినియోగించడం జరుగుతుంది.

సాంకేతికపరంగా బీఈఎస్ఎస్ అత్యాధునికమైన సోలార్ విద్యుత్తు నిల్వ మరియు పొదుపు వ్యవస్థగా పేర్కొనవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వం వారు త్వరలో పెద్ద ఎత్తున సుమారు 250 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని సంకల్పించిన నేపథ్యంలో మందమర్రిలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ ఒక తొలి అడుగుగా భావించవచ్చు. సుమారు 2.73 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ వలన సింగరేణి సంస్థ ఏడాదికి సుమారుగా వినియోగించబడని 9.1 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకుంటూ 70 లక్షల రూపాయల వరకు ఆదా చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రంలో అనేక సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఉన్నప్పటికీ తొలిసారిగా బీఈఎస్ఎస్ ఏర్పాటు చేసే అవకాశం తమకు కల్పించినందుకు సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు లకు తమ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో సింగరేణి వ్యాప్తంగా అనువైన చోట్ల ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

### జీహెచ్ఎంసీ కౌన్సిల్ చివరి సమావేశం..

## బీజేపీ వినూత్న నిరసన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జీహెచ్ఎంసీ కౌన్సిల్ ప్రస్తుత పాలకవర్గం పదవీ కాలంలో చివరి సమావేశం మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన మంగళవారం ప్రారంభమైంది. 2028 ఫిబ్రవరి 11తో జీహెచ్ఎంసీ పాలకవర్గం గడువు ముగిసిపోనుంది. జనవరిలో బడ్జెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో పాటు కౌన్సిల్ మీటింగ్‌కి నగరానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. 95 ప్రశ్నలు, 45 ఎజెండా అంశాలపై సభ్యులు చర్చించనున్నారు. ప్రస్తుత పాలకవర్గం గత ఐదేళ్లలో పారిశుద్ధ్యం సమస్యలపై దారుణంగా విఫలమైందని ఆరోపిస్తూ..బీజేపీ కార్పోరేటర్లు చేతులకు సంకెళ్లు, నోటికి నల్లగుడ్డలు ధరించి.. దున్నపోతుతో నిరసన వ్యక్తం చేస్తూ కౌన్సిల్ సమావేశానికి వచ్చారు. నగర సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మికి, అధికారులకి వినతిపత్రం ఇవ్వడం కన్నా.. దున్నపోతుకి ఇవ్వడం మేలంటూ నినాదాలు చేశారు. అనంతరం జీహెచ్ఎంసీ పరిసరాల్లో రోడ్లు ఊడ్చి నిరసన కొనసాగించారు. బీఆర్ఎస్ కార్పోరేట్లర్లు సమావేశానికి ర్యాలీగా వచ్చారు. ప్రస్తుత కౌన్సిల్ కు ఇదే చివరి జనరల్ బాడీ సమావేశం కావడంతో నగరంలో ఉన్న సమస్యలపై నిలదీయడానికి సిద్ధమైన బీజేపీ, బీఆర్ఎస్ సభ్యులు సిద్ధమయ్యారు. అందుకు సంబంధించిన ప్రశ్నలను లేవనెత్తుతున్నారు. భూముల అమ్మకంపై పాలకవర్గాన్ని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించబోతున్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీని రద్దు చేయాలని ప్లకార్డులతో నిరసన తెలుపుతూ ర్యాలీగా జీహెచ్ఎంసీ కార్యాలయానికి చేరుకున్నారు. సభ్యుల నుంచి ప్లకార్డ్సు తీసుకునేందుకు మార్షల్స్ కౌన్సిల్ సమావేశానికి రావడంతో సభ్యుల నిరసనతో గందరగోళం నెలకొంది.

### ఖేలో ఇండియా పథకం కింద పాలిటెక్నిక్‌లకు నిధులివ్వండి

కేంద్ర క్రీడా శాఖ మంత్రితో ఎంపీ ఈటల రాజేందర్ వినతి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ మేడ్చల్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న పాలిటెక్నిక్ కాలేజీలో క్రీడా మైదానం అభివృద్ధి కొరకు బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించిన ఈటల రాజేందర్ డిల్లీలో కేంద్ర యువజన,క్రీడా మరియు కార్మిక శాఖ మంత్రి మన్సుక్ మాండవీయతో వారి ఆఫీసులో భేటీ అవడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ తన పార్లమెంటు పరిధిలోని మేడ్చల్ పాలిటెక్నిక్ కాలేజీకి 5 కోట్లు మరియు రామంతాపూర్ పాలిటెక్నిక్ కాలేజీకి 5 కోట్ల నిధులను ఖేలో ఇండియా పథకం కింద క్రీడా మౌలిక సదుపాయాల కల్పన కొరకు మంజూరు చేయాలని వినతిపత్రాలు అందజేయడం జరిగింది.. క్రీడల్లో భారతదేశ ప్రతిష్ఠను ప్రపంచ స్థాయిలో ఇనువడింపజేయడం కొరకు విద్యార్థులకు సరైన మౌలికసదుపాయలు శిక్షణ అందించడం అతిముఖ్యమైన అంశం అని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై స్పందించిన కేంద్ర మంత్రి గారు రాబోయే బడ్జెట్‌లో తప్పకుండా ఈ యొక్క నిధులను కేటాయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ యొక్క బేటిలో ఈటల రాజేందర్ తో పాటు మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# కొత్త అక్రిడేషన్లు ఎప్పటికి?



- రెండేళ్లు పూర్తవుతున్నా నూతన అక్రిడిటేషన్లు ఇవ్వని ప్రభుత్వం
- ఎప్పటికప్పుడు గడువు పొడిగింపులతో కాలక్షేపం
- టీయూడబ్ల్యూజె అధ్యక్షులు అల్లం నారాయణ

తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్లు జారీ చేసే విషయంలో ప్రభుత్వం, మీడియా అకాడమీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తవుతున్నా ఇప్పటివరకు అక్రెడిటేషన్‌లకు సంబంధించిన మార్గదర్శకాలు, జీవో జారీ చేయకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. మార్గదర్శకాల రూపకల్పన పేరుతో కమిటీలు వేసుకుంటూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, ఈ విధంగా ముందుకు సాగితే మరో రెండు సంవత్సరాలు అయినా కొత్త అక్రెడిటేషన్‌లు జారీ అవుతాయా అనే అనుమానం జర్నలిస్టుల్లో నెలకొందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన కార్డులను మూడు నెలలకు ఒకసారి గత సంవత్సర కాలంగా పొడిగిస్తూ స్టిక్కర్లు అంటించుకుని తిరగడం జర్నలిస్టుల పరిస్థితి ఏ స్థాయికి చేరిందో స్పష్టమవుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 23 వేల అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయగా, ప్రస్తుతం వాటి సంఖ్యను తగ్గించడానికి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తోందన్న అనుమానం జర్నలిస్టుల్లో నెలకొన్నదని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పంచేసే ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ ఉండాలని అప్పుడు ఇస్తే ఇప్పుడు వాటిని ఏ విధంగా కోతపెట్టాలనే ఆలోచన చేస్తుండటం వల్లే ఈ ఆలస్యం జరుగుతుందనే చర్చ జర్నలిస్టుల్లో నెలకొందని వారు ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ రానుండటం, ఒకదాని తర్వాత ఒకటి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కార్డుల జారీ ప్రక్రియపై ఎలాంటి స్పష్టత లేకపోవడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు.మరో నెల రోజులు గడిస్తే మరో స్టిక్కర్ వేసుకోవాల్సిన దుస్థితి జర్నలిస్టులకు వస్తుందన్నారు. చిన్న పత్రికల జర్నలిస్టులు కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎంపానెల్మెంట్, అప్‌గ్రేడేషన్‌లపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు అంశాలపై తక్షణమే సమాచార శాఖ మంత్రి, మీడియా అకాడమీ చైర్మన్, కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే పరిష్కార చర్యలు చేపట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

### శుభకృత్ పుస్తకావిష్కరణ ఆవిష్కరించిన మాజీ ఎంఎల్ఏ చాడ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ అభ్యుదయ కవి రచయిత జి కాళిదాసు రచించిన శుభకృత్ కావ్యం ను సీపీఐ మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి సోమవారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాలేశ్వరం శంకరం మాట్లాడుతూ ఒకప్పటి మహాకవి కాళిదాసు గారి కాళిదాసు గారు అభయ కవులు ఎవరైనా సమాజాన్ని దర్శించాలని వారు ఈ పుస్తకంలో ఈనాటి సమాజంలో ఉన్న అనేక దుర్మార్గాలను అవకతవకతలను ఒక అభ్యుదయ కవిగా చక్కగా పట్టి ఇచ్చారని అన్నారు. ఈ కవి ప్రధానంగా దోపిడీకి గురయ్యే వారి పక్షాన నిలబడి ఈ శుభకృత్ కావ్యాన్ని రచించారని, ఈ కాళిదాసు అచ్చమైన అభ్యుదయ కవి అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంకితం పుచ్చుకున్న చాడ వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ ఒక కమ్యూనిస్టు నాయకుడుగా ఉన్న నాకు మరియు కాళిదాసు కు నాకు మొదటి నుండి మంచి పోలికలు ఉన్నాయని, మేమిద్దరం ఒకే బాటలో నడుస్తున్నామని అన్నారు.

# బీసీలను మోసం చేస్తే ఊరుకోం

- గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ సహేతుకం కాదు
- కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం
- 42 శాతం నుంచి 22 శాతంకు తగ్గించి బి.సి గొంతు కోశారు
- చాలా జిల్లాలలో 10 శాతం కూడా అమలు చేయలేదు
- బీసీ నేత రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నిన్న ప్రకటించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికే బీసీ రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 తగ్గించి బీసీల గొంతు కోశారని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతుంటే ఇంకొక వైపు చాలా జిల్లాలో కేటాయించిన 22 శాతం కూడా అమలు చేయడం లేదు. ఇది బి.సి.లను నట్టేట ముంచడమే. నాగర్కర్నూల్ జిల్లాలో 460 సర్పంచ్ పదవుల్లో బీసీలకు 83 మాత్రమే బి.సి.లకు కేటాయించారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలో 31 గ్రామ పంచాయితీల్లో ఒక సర్పంచ్ కూడా బీసీలకు దక్కని వైనం ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం గ్రామా పంచాయితీ 473లలో బి.సి.లకు 23 మాత్రమే కేటాయించిన కేవలం 11శాతమే సర్పంచ్ పదవులు కేటాయించి దగా చేసారు. అలాగే ఖమ్మం జిల్లాలో కూడా 10 శాతం దాటలేదు.పంచాయితీ ఎన్నికల్లో ఎటువంటి శాస్త్రీయత లేకుండా అధికారులు బీసీ రిజర్వేషన్లను ఖరారు చేశారు. జిల్లాను యూనిట్ గా తీసుకొని అధికారులు చేసిన మూలంగా బీసీలకు గతంలో జరిగిన పంచాయితీ ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో తీరని తప్పుడు విదానాల జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన 42శాతం బీసీ రిజర్వేషన్ల మాట నష్టం దేవుడెరుగు కానీ, ఉన్న బీసీ రిజర్వేషన్లకి ప్రభుత్వం గండికోడుతుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సర్పంచ్, వార్డు సభ్యులకు బీసీ రిజర్వేషన్లను అతితక్కువగా కేటాయించడం మోసం చేయడం కాదా? 2019లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు 18 నుంచి 22 శాతం వరకు రిజర్వేషన్లను అమలు చేశారని, తాజా ఎన్నికల్లో 16 నుంచి 20శాతం వరకే రిజర్వేషన్లు కేటాయించారని ఆరోపిం చారు. అనేక డివిజన్లు, మండలాల్లో బీసీలకు ఒక్క సర్పంచ్ సీటు కూడా రిజర్వ్ కాలేదని, మండలాల వారీగా చూస్తే పలు జిల్లాలో అనేక మండలంలో గత ఎన్నికల్లో కన్నా బీసీ కోటాను తగ్గించారు. బీసీ రిజర్వేషన్ కోటాను తగ్గించి జనరల్ కోటా రిజర్వేషన్ పెంచారని, బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెట్టే కుట్ర జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన అన్ని రిజర్వేషన్ వివరాలను సేకరిస్తున్నాం, అతి త్వరలోనే తమ కార్యవరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం 10 జిల్లాల్లో ఒక్క సర్పంచ్ స్థానం కూడా బీసీలకు దక్కలేదు. వివరాలు ఇలా మండలాలు -27 యున్నవి. ఇది చాలా దుర్మార్గమైన విషయం. ఖమ్మం జిల్లాలో రఘునాథపాలెం, తిరుమలాయపాలెం. నల్గొండ జిల్లాలో దామరచర్ల, నేరేడుగొమ్ము, సూర్యాపేట జిల్లాలోచివ్వెంల, పాలకీడు. మంచిర్యాల జిల్లాలో భీమారం, కాసిపేట, కోటపల్లి, మందమర్రి, నెన్నెల. ఆదిలాబాద్ జిల్లాలో బజార్ హత్నూర్, మావల, నేరడిగొండ. సాత్నాల, సోనాల, సిరికొండ. భూపాలపల్లి జిల్లాలో మహాముత్తారం, పలిమెల. మహబుబాద్ జిల్లాలో కేసముద్రం, కురవి, ఇనుగుర్తి, సీరోలు. డోర్నకల్, మరిపెడ. ఆసిఫాబాద్ జిల్లాలో బెజ్జూర్, నాగర్ కర్నూల్ జిల్లాలో అచ్చంపేట. రంగారెడ్డి అమనగల్లు లో ఒక్క గ్రామా పంచాయితీ కూడా బి.సి.లకు రిజర్వేషన్ దక్కలేదు. గ్రామాలు (జనాభా ఎక్కువగా ఉండడం, రొటేషన్ పద్ధతిలో కలిసిరావడం వల్ల) రిజర్వ్ కాగా.. కొన్ని మండలాల్లో ఒకటి, రెండు గ్రామాలే దక్కాయి. ఇప్ప టివరకు అందిన వివరాల ప్రకారం 27 మండలా ల్లోనైతే బీసీలకు ఒక్క సర్పంచ్ స్థానమూ దక్కలేదు. గతంలోనూ ఇదే పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారయ్యా యని, అప్పట్లోనూ బీసీలకు రిజర్వ్ కాని, మండలాలు ఉండేవని అధికారులు చెప్తున్నారు. కానీ ప్రస్తుతం బీసీ ఉద్యమం బలంగా యున్న బి.సి.లకు అన్యాయం జరిగింది. ఇది సహించరని నేరం. మొత్తం మీద బీసీ రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 శాతంకు తగ్గించడం వలన 2424 సర్పంచ్ పదవులు నష్టపోయారు. వార్డ్ మెంబర్లు 21,571 సీట్లు నష్టపోయారు. ఇప్పుడు అధికారులు 23 శాతం అమలు అక్రమాలు చేయడం వలన సర్పంచ్‌లో 400 వార్డు మెంబర్లలో 2వేల వార్డు మెంబర్లు పదవులు నష్టపోతున్నాం.నష్టపోకుండా వెంటనే దిదుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.సర్పంచ్ రిజర్వేషన్లను జిల్లాలో యూనిట్ గా కాకుండా మండల యూనిట్ గా తీసుకోవాలి.సీట్లు కేటాయింపులో బీసీలకు జరిగిన అన్యాయం విషయమే తీవ్ర ఆందోళన మొదలైంది. ఇది గమనించి ప్రభుత్వం దిద్దు బాటు చర్యలను వెంటనే మొదలుపెట్టాలి.బీసీ రిజర్వేషన్ల కేటాయింపుపై తిరిగి సమ యం ఇచ్చి సరైన చర్యలు చేపట్టాలి.ఈ సమావేశంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఉపాధ్యకులు గుజ్జ సత్యం, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బి.సి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి, బి.సి ఐక్య వేదిక అధ్యక్షులు అనంతయ్య, రాష్ట్ర బి.సి సంఘం అధ్యకులు రాజేందర్, బి.సి విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ళ సతీష్, బి.సి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బానాల అజయ్, బి.సి రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం కార్యదర్శి భీం రాజు, బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ శివ కుమార్, అంజి గౌడ్, బి.సి యువజన సంఘం ప్రెసిడెంట్వర్కింగ్ తిరుమలగిరి అశోక్, జక్కా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

NSH Nasser S. Al Hajri Corporation
Industrial Contractors
సౌదీ అరేబియా
(NP-659)
వారి ఆయిల్ మరియు గ్యాస్ ప్రాజెక్ట్ కొరకు అత్యవసరంగా అవసరం.
పెద్ద సంఖ్యలో ఖాళీలు - నైపుణ్య పరీక్ష అవసరం లేదు
ప్రత్యక్ష CV ఎంపిక ప్రక్రియ | ఫ్రెషర్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు
- ఫ్యాబ్రికేటర్-పైప్
- ఫ్యాబ్రికేటర్ - స్ట్రక్చరల్
- ఫిట్టర్ - స్ట్రక్చరల్
- ఫిట్టర్ - మిల్‌రైట్
- లేబర్ / హెల్పర్ (సివిల్ లేదా నిర్మాణం
- ఫిట్టర్ - పైప్
- ఇస్కాఫోల్డర్
- రిగ్గర్
వీసా సిద్ధంగా ఉంటే వెంటనే బయలుదేరుట
ఆకర్షణీయమైన జీతం + ఉచిత ఆహార వసతి మరియు రవాణా
ASIAPOWER
ASIAPOWER OVERSEAS EMPLOYMENT SERVICES PVT. LTD.
AN ISO CERTIFIED OVERSEAS RECRUITMENT CONSULTANT
LICENCE NO.: B-1499/MUM/COM/1000+/5/10007/2022 Validity31/07/2027
205, బెజ్జోలా కమర్షియల్ కాంప్లెక్స్, సుమన్ నగర్ ఎదురుగా, సియోన్-ట్రోంబే రోడ్, చెంబూర్, ముంబై - 71,
సంప్రదించండి మరియు వాట్సాప్ నెం. 7208992663
Email:nekson@asiapower.co
ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాసెసింగ్ ఫీజులు

# వలస' భారాన్ని భారత్ దించుకోవాలి!

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం గత కొన్ని దశాబ్దాలుగా బంగ్లాదేశ్ నుంచి జరిగే అక్రమ వలసలకు ప్రధాన కేంద్రంగా మారింది. ప్రత్యేకంగా ఉత్తర ఇరవై నాలుగు పరగనాలు, ముర్షిదాబాద్, మాల్దా వంటి సరిహద్దు జిల్లాల్లో నివాసాలు ఏర్పరచుకొని సంవత్సరాల తరబడి జీవనం సాగిస్తున్న వారి సంఖ్య ఎంతో ఎక్కువగా ఉంది. మొదట చిన్నగా స్థానిక కార్మిక పనులు కోసం వచ్చిన కొంత మంది, తరువాత పెద్ద మొత్తంలో కుటుంబాలతో స్థిరపడిపోయారు. మొదట దాచిపెట్టి ఉన్న ఈ సమస్య కాలక్రమేణా పెద్దస్థాయికి పెరిగి రాష్ట్ర జనాభా నిర్మాణం, భద్రతా పరిస్థితులు మరియు ఎన్నికల వ్యవస్థపై ప్రభావం చూపే స్థితికి చేరుకుంది. ఇటీవలి నెలల్లో పశ్చిమ బెంగాల్లో నిర్వహించబడుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక పరిశీలన కార్యక్రమం ప్రారంభమైన తర్వాత బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల మధ్య పెద్ద ఎత్తున భయాందోళన ప్రారంభమైంది. తమ నివాసానికి సంబంధించిన ఆధారాలు లేకపోతే, లేదా నకిలీ పత్రాలు బయటపడితే గుర్తింపు సమస్యలు ఎదురవుతాయనే భయం వారిని వెంటాడసాగింది. ఈ బెంగంలో వేలాది కుటుంబాలు సరిహద్దు ప్రాంతాల వైపు ప్రయాణం ప్రారంభించి తిరిగి బంగ్లాదేశ్లో ప్రవేశించే దిశగా కదులుతున్నట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయి. వారి చేతిలో కొంత సామానుతో పిల్లలు, వృద్ధులు ఇలా కుటుంబాలుగా తరలి వెళు న్న దృశ్యాలు సరిహద్దు ప్రాంతాల్లో సాధారణమైపోయాయి.

వీరిలో చాలా మంది పశ్చిమ బెంగాల్లో సంవత్సరాలపాటు జీవించి నిలదొక్కుకోవడానికి నకిలీ పత్రాలు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో ఆధార్, ఓటరు గుర్తింపు, రేషన్ కార్డు మరియు ఇతర పత్రాలు కూడా అక్రమంగా సృష్టించుకున్నారని చెప్పబడింది. ఈ నకిలీ గుర్తింపు పత్రాల సహాయంతో ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు మరియు ఓటు హక్కులు పొందుతూ వచ్చిన వలసదారులు ఎక్కువమంది ఉన్నారని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఈ పరిస్థితి స్థానిక పౌరుల హక్కులను హరిస్తున్నదనే భావన పెరిగి అసహనం వ్యక్తమవుతోంది.

ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల పర్యవేక్షణ ప్రక్రియ ప్రారంభం కావడంతో నిజమైన పౌరుడికి మరియు అక్రమంగా ఉన్న వ్యక్తికి మధ్య స్పష్టత కనబడుతోందని అధికారులు చెప్పినా, సమస్యను రాజకీయ కోణంలో చూసే వర్గాలు కూడా ఉన్నాయి. వలసదారులు పెద్ద సంఖ్యలో ఓటరు జాబితాల్లో చేరడంతో అనేక నియోజకవర్గాల్లో ఓటు శాతం ప్రభావితమై, ఎన్నికల లెక్కలు మారాయని ఆరోపణలు గతంలో కూడా వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం వలసదారుల స్వచ్ఛంద నిష్క్రమణ భావితర ఎన్నికలపై ప్రభావం చూపుతుందని కొందరు భావిస్తున్నారు. సామాజిక దృక్కోణంలో కూడా ఈ పరిణామం తీవ్రంగా కనిపిస్తోంది. స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో వనరుల కొరత, నేరాల పెరుగుదల, మరియు నివాస భద్రతపై అనుమానాలు పెరగడం వంటి అంశాలు ప్రజల్లో కోపం మరియు ఆందోళన కలిగించాయి. సరిహద్దు గ్రామాల్లో జనాభా ఒత్తిడి పెరగడం వల్ల విద్య, వైద్య, నివాస, తాగునీటి వంటి సేవలపై కూడా ప్రభావం పడింది. అక్రమంగా స్థిరపడిన వారిలో కొందరు ఇక్కడే పుట్టి పెరిగిన తరాలుగా మారి తాము వెనక్కి వెళ్లలేమని చెబుతున్నా, చట్టపరంగా వారు పౌరులు కాదన్న వాస్తవం మరోవైపు ఉంది.

అయితే, ఈ సమస్యను మానవతా దృష్టితో చూసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కొందరు కుటుంబాలు బంగ్లాదేశ్ నుండి చాలా చిన్న వయస్సులో వచ్చి ఇక్కడే పెరిగి పెద్దయ్యారు. వారికి పుట్టిన దేశం బంగ్లాదేశ్ అయినా జీవితం మొత్తం గడిచింది భారతదేశంలోనే. ఈ వర్గానికి తిరిగి వెళ్లడం అనేది కొత్త దేశానికి బహిష్కరణ కాదు, తమే గుర్తించని దేశానికి వెలివేతగా అనిపిస్తోంది. ఈ తరహా సంక్లిష్ట పరిస్థితులను ప్రభుత్వం మరియు సమాజం జాగ్రత్తగా నడపాల్సిన అవసరం ఉంది.

భారత రాజ్యాంగం పౌరులకే సంక్షేమ పథకాలు, రేషన్ సబ్సిడీలు, ప్రభుత్వ ఆరోగ్య సేవలు, పాఠశాలల ప్రవేశాలు, ఉపాధి కార్యక్రమాలు వంటి హక్కులను అందిస్తుంది. కానీ అక్రమ వలసదారులు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా మారినప్పుడు, నిజమైన దేశ పౌరులకు వచ్చే ప్రయోజనాలు తగ్గిపోతాయి. ప్రభుత్వ బడ్జెట్ పౌరుల సంక్షేమం కోసం కేటాయించబడినప్పటికీ, అక్రమ వలసదారుల సంఖ్య పెరగడం వల్ల ఈ వనరులు మరింత మందికి పంచబడే పరిస్థితి రావడం ద్వారా చివరకు ప్రయోజనం తగ్గిపోతుంది. ప్రత్యేకించి నిర్మాణ రంగం, చిన్న వ్యాపారాలు, శ్రామిక రంగం వంటి చోట్ల తక్కువ వేతనం తీసుకునే వలసదారులు ఎక్కువగా పని చేయడం వల్ల స్థానిక పౌరులకు ఉపాధి అవకాశాలు కోల్పోయే అవకాశాలు పెరుగుతాయి. ఇది కేవలం ఆర్థిక కోణంలో మాత్రమే కాకుండా, సామాజిక కోణంలో కూడా ప్రభావం చూపుతోంది. తక్కువ ఆదాయం గల ప్రాంతాల్లో అక్రమంగా మకాం వేసినవారు నీటి కొరత, విద్యుత్ వినియోగం, పాఠశాలలు మరియు ఆసుపత్రులపై అధిక ఒత్తిడికి దారితీస్తున్నారు. అక్రమ వలసల సమస్యను అత్యంత ప్రమాదకరంగా మార్చింది నకిలీ గుర్తింపు పత్రాల తయారీ మరియు వాటి ద్వారా పొందే చట్టపరమైన ప్రయోజనాలు. ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, ప్యాన్, రేషన్ కార్డులు, జనన సర్టిఫికెట్లు వంటి పత్రాలు తయారు చేసే నకిలీ నెట్వర్కు రహస్యంగా పనిచేస్తూ, లంచాలు మరియు మధ్యవర్తుల ద్వారా కొత్తగా వచ్చిన అక్రమ వలసదారులకు భారత పౌరులతో సమాన హక్కులు ఏర్పరచి ఇస్తున్నాయి. ఈ నెట్వర్కును నడిపేవారు సైబర్ క్రైమ్, డాక్యుమెంట్ ఫోర్జరీ, మనీ లాండరింగ్ వంటి నేరాలతో సంబంధం కలిగి ఉంటారు. గుర్తింపు పత్రం ఒక మనిషి గురించి ప్రభుత్వానికి ఉండే ప్రధాన రికార్డు. అది నిజమైన వాడికా కాదా అనే విషయం క్లారిటీ లేకపోతే చట్ట పరిరక్షణ వ్యవస్థ మొత్తం ప్రమాదంలో పడుతుంది. ప్రత్యేకించి ఓటర్ ఐడి రూపొందించడం ఎన్నికల వ్యవస్థను పూర్తిగా ప్రభావితం చేయగలదు. నకిలీ పత్రాలతో ఉన్న వ్యక్తులు ఓటు వేయడం వల్ల ప్రాంతీయ మరియు జాతీయ ఎన్నికల్లో అసలు పౌరుల అభిప్రాయాన్ని దెబ్బతీసే ఫలితాలు వస్తాయి. ప్రజాస్వామ్య దేశం నిలబడేది పౌరుల ఓట్లపైనే, కానీ గుర్తింపు మోసాలు సాగితే ప్రజాస్వామ్య పునాదులే కూలే పరిస్థితి ఉంటుంది.

అక్రమ వలసదారుల సమస్యను విమర్శించినప్పుడు చాలా మంది దీన్ని మతం లేదా జాతి ఆధారంగా చూస్తారు. కానీ ఇది పూర్తిగా చట్టపరమైన మరియు జాతీయ భద్రతా సంబంధ సమస్య. ప్రపంచంలోని ప్రతి దేశంలో చట్టబద్ధ అనుమతి లేకుండా ఒక దేశంలోకి ప్రవేశించడం నేరమే. అమెరికా, యూరప్, చైనా, జపాన్ వంటి ఏ దేశం కూడా అక్రమ వలసలను సహించదు. భారతదేశంలో కూడా అదే ప్రమాణం ఉండటం సహజం. ఇది మానవ సంబంధం, మానవతా దృష్టి వంటి అంశాలను దూరం చేయడమే కాదు. కాని, దేశ పౌరుల భద్రత, హక్కులు మరియు ఆర్థిక స్తోమతను కాపాడడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. ఎవరికైనా భారతదేశంలో చదవాలనుకుంటే, ఉద్యోగం చేయాలనుకుంటే లేదా నివసించాలనుకుంటే, వీసా మరియు వర్క్ పర్మిట్ వంటి అంతర్జాతీయ నిబంధనలు అనుసరించాలి. వారిని ఆపడం ద్వేషపూరిత చర్య కాదు, అంతర్జాతీయ చట్టం అమలు. అందువల్ల పశ్చిమ బెంగాల్లో ప్రస్తుతం కనిపిస్తున్న బంగ్లాదేశ్ అక్రమ వలస సమస్య ఒక్కరోజు లేదా ఒక్క నిర్ణయంతో ముగిసే విషయం కాదు. ఇది భద్రత, చట్టపరమైన నియంత్రణ, జనాభా సమతుల్యత, మానవతా సహానుభూతి మరియు పారదర్శక ఎన్నికల వ్యవస్థ మధ్య సమతౌల్యం కనుగొనాల్సిన సందర్భం. నిజమైన పౌరుల హక్కులను రక్షించడమూ, అదే సమయంలో నిజంగా ఇబ్బంది ఉన్న వారిని గుర్తించి మానవతా దృష్టితో చూడడమూ ప్రభుత్వ బాధ్యత. చట్టబద్ధ విధానాల ఆధారంగా ఎవరు ఉండాలి, ఎవరు వెనక్కి వెళ్లాలి అన్నది స్పష్టంగా నిర్ణయించడమే భవిష్యత్తులో సమస్య మళ్లీ పునరావృతం కాకుండా చేసే మార్గం.

# ఆర్థిక వ్యవస్థకు అగ్నిపరీక్ష!



**తేజస్వి**
**హైదరాబాద్**

- డాలర్తో పోలిస్తే రికార్డు కనిష్ట స్థాయి కి పడిపోయిన రూపాయి విలువ
- బలహీనపడినప్పుడు ఆర్ బిఐ జోక్యం చేసుకుని స్థిరీకరించాలి
- బలహీనపడటం అనేది దేశీయ ఆర్థిక వ్యవస్థ మెడపై కత్తి
- అమెరికన్ ఉద్యోగ మార్కెట్ బలహీనం - ద్రవ్యోల్బణం తగ్గుతున్న సంకేతాలు కాస్త ఊరట
- విదేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం ద్వారా లాభాల తోనే సానుకూల స్థితి

భారత రూపాయి విలువ ఇటీవల కాలంలో అమెరికన్ డాలర్తో పోలిస్తే రికార్డు కనిష్ట స్థాయి రూ. 89.49కి పడిపోయింది. ఈ చారిత్రక బలహీనత దేశీయ ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలను పెంచింది. సాధారణంగా, అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పుడు మాత్రమే రూపాయి ఇంతటి పతనాన్ని చూస్తుంది. అయితే, ఈసారి డాలర్ ఇండెక్స్ మరియు ముడి చమురు ధరలు వంటి అంతర్జాతీయ అంశాలు స్థిరంగా ఉన్నప్పటికీ, రూపాయి విలువ పడిపోవడం విశ్లేషకులను ఆశ్చర్యపరిచింది. ఇది మార్కెట్లో నెలకొన్న లిక్విడిటీ గ్యాప్ (నిధుల లభ్యతలో లోటు)ను స్పష్టంగా సూచిస్తోంది. ఈ లోటుకు ప్రధాన కారణం దేశీయంగా డాలర్ కోసం కొనుగోలుదారుల దూకుడు మరియు మార్కెట్లో డాలర్ సరఫరా కొరత ఏర్పడటమేనని సిఆర్ ఫారెక్స్ అడ్వైజర్స్ వంటి నిపుణులు పేర్కొన్నారు. ఈ అసమతుల్యత రూపాయిపై తీవ్రమైన ఒత్తిడిని పెంచింది.

**రూపాయి పతనం :** గతంలో రూపాయి విలువ రూ. 88.80 వద్ద బలహీన పడినప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోక్యం చేసుకుని స్థిరీకరించింది. కానీ ఈసారి ఆర్ బి ఐ జోక్యం లేకపోవడంతో, మార్కెట్లో స్టాప్-లాస్ ఆర్డర్లు అమలు కావడానికి దారితీసింది. ఈ ఊహాజనిత ఆర్డర్లు అమలు కావడం వల్ల అమ్మకాల ఒత్తిడి మరింత పెరిగి, రూపాయి విలువ వేగంగా పడిపోయింది. ఆర్ బి ఐ యొక్క ఈ వైఖరి మార్కెట్ వర్గాలలో ఊహించని పరిణామంగా నిలిచింది. రూపాయిలో ఈ పతనం వల్ల దేశీయ ఈక్విటీ మార్కెట్లలో తాత్కాలికంగా 'రిస్క్-ఆఫ్' సెంటిమెంట్ నెలకొంది. అధిక దిగుమతి ద్రవ్యోల్బణం మరియు కార్పొరేట్ కంపెనీల ఉత్పత్తి వ్యయాలు పెరగడం వంటి ఆందోళనలు ఈక్విటీ పెట్టుబడిదారుల సెంటిమెంట్ను దెబ్బతీశాయి.

ప్రపంచ రిజర్వ్ కరెన్సీ అయిన అమెరికన్ డాలర్ ఇండెక్స్ ఇటీవల ఫెడరల్ రిజర్వ్ అధికారుల నుండి వచ్చిన ప్రకటనల కారణంగా కొంత బలహీనపడింది. ఈ ప్రకటనలు మార్కెట్లో వడ్డీ రేట్ల తగ్గింపుపై అంచనాలను పెంచాయి. ఫెడ్ గవర్నర్ క్రిస్టోఫర్ వాలర్ మరియు న్యూయార్క్ ఫెడ్ అధ్యక్షుడు జాన్ విలియమ్స్ వంటి ప్రముఖులు, అమెరికన్ ఉద్యోగ మార్కెట్ బలహీనంగా ఉండటం మరియు ద్రవ్యోల్బణం తగ్గుతున్న సంకేతాల నేపథ్యంలో, వడ్డీ రేట్లను "సమీప భవిష్యత్తులో" తగ్గించవచ్చని సూచించారు. ఈ సానుకూల వ్యాఖ్యల కారణంగా, డిసెంబర్ పాలసీ సమావేశంలో ఫెడ్ పావు శాతం వడ్డీ రేటు కోత విధించే అవకాశం 30% నుంచి అమాంతం 80%కి పెరిగింది. వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు డాలర్ ఆకర్షణను తగ్గిస్తాయి.

వడ్డీ రేట్లు తగ్గితే, పెట్టుబడిదారులు అధిక రాబడినిచ్చే ఇతర కరెన్సీలు లేదా ఆస్తుల వైపు మళ్లుతారు. ఈ ఫలితంగా డాలర్ ఇండెక్స్ స్వల్పంగా పడిపోయింది, మరియు యూరో వంటి ప్రధాన కరెన్సీలు డాలర్తో పోలిస్తే కొద్దిగా లాభపడ్డాయి. అయితే, వడ్డీ రేట్ల తగ్గింపుపై ఫెడ్లో అంతర్గతంగా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ద్రవ్యోల్బణం 2% లక్ష్యాన్ని చేరుకునే వరకు వేచి చూడాలని మరికొందరు అధికారులు వాదించడం వల్ల డాలర్ మార్కెట్లో ఒడిదుడుకులు కొనసాగుతున్నాయి. మరోవైపు, డాలర్ విలువ జపనీస్ యెన్తో పోలిస్తే మాత్రం బలపడింది. దీనికి ప్రధాన కారణం జపాన్ యొక్క అత్యల్ప వడ్డీ రేట్లు ద్రవ్య విధానంలో వ్యత్యాసమే. దీనివల్ల యెన్ బలహీనపడటాన్ని ఆపడానికి జపాన్ అధికారులు కరెన్సీ మార్కెట్లో జోక్యం చేసుకునే అవకాశం ఉంది.

భారత రూపాయి విలువ అమెరికన్ డాలర్తో పోలిస్తే బలహీనపడటం అనేది దేశీయ ఆర్థిక వ్యవస్థకు ఒక కత్తి లాంటిది. ఇది ఒకే సమయంలో కొన్ని రంగాలకు అనుకూలమైన పరిస్థితిని కల్పిస్తే, మరికొన్నింటికి తీవ్రమైన ప్రతికూల పరిస్థితిని సృష్టిస్తుంది. ఈ కరెన్సీ మార్పుల వల్ల మార్కెట్లో స్పష్టమైన విజేతలు మరియు పరాజితులు అనే వర్గాలు ఏర్పడతాయి. రూపాయి పతనం వల్ల తక్షణ లబ్ధి పొందే రంగాలు ప్రధానంగా తమ ఉత్పత్తులు లేదా సేవలను విదేశాలకు ఎగుమతి చేసే ఎగుమతి-ఆధారిత పరిశ్రమలు. ఈ పరిశ్రమలు తమ ఆదాయాన్ని అమెరికన్ డాలర్లు లేదా ఇతర బలమైన విదేశీ కరెన్సీలలో ఆర్జిస్తాయి. రూపాయి బలహీనపడటం అంటే, వారు విదేశీ కరెన్సీని భారత రూపాయిలోకి మార్చినప్పుడు, గతంలో కంటే ఎక్కువ రూపాయి విలువ లభిస్తుంది. దీనిని అనుకూలమైన మారకం రేటు ప్రభావం అని పిలుస్తారు. ఈ అదనపు రాబడి వారి నికర లాభాలను, నిర్వహణ ఆదాయాన్ని గణనీయంగా పెంచుతుంది. వారి వ్యయాలు అధిక శాతం రూపాయిలలోనే ఉంటాయి కాబట్టి, ఈ లాభం నికరంగా ఉంటుంది. ఈ లబ్ధిదారుల జాబితాలో ఐటీ సేవల రంగం అగ్రస్థానంలో ఉంటుంది. ఐటి కంపెనీలు తమ ప్రాజెక్టుల విలువను డాలర్లలో వసూలు చేస్తాయి, కాబట్టి రూపాయి బలహీనత వారి రూపాయి ఆదాయాన్ని నేరుగా పెంచుతుంది. అదేవిధంగా, ఫార్మాస్యూటికల్స్ మరియు వస్త్ర రంగాలకు కూడా ఇది శుభసూచకం. ఈ కంపెనీలు తయారుచేసే మందులు మరియు రెడీమేడ్ దుస్తులను విదేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం ద్వారా లాభాలను పొందుతాయి.

రత్నాలు , ఆభరణాలు మరియు ప్రత్యేక రసాయనాల వంటి రంగాలు కూడా ఎగుమతులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. ఈ రంగాల స్టాక్స్ సాధారణంగా రూపాయి పతనం సమయంలో మంచి పనితీరును కనబరుస్తాయి, ఎందుకంటే అధిక లాభాలను ఆశించి పెట్టుబడిదారులు వీటిలో పెట్టుబడులు పెడతారు. అంతేకాక, రూపాయి బలహీనపడటం వల్ల భారతీయ ఎగుమతిదారులు అంతర్జాతీయ మార్కెట్లో తమ ఉత్పత్తులను మరింత పోటీ ధరలకు అందించడానికి అవకాశం ఉంటుంది. దీనికి విరుద్ధంగా, రూపాయి పతనం వల్ల తక్షణమే నష్టాన్ని చవిచూసేవి దిగుమతులపై అధికంగా ఆధారపడే రంగాలు. ఈ కంపెనీలు తమ ఉత్పత్తికి అవసరమైన ముడిసరుకు, విడిభాగాలు, లేదా సేవలను విదేశాల నుండి డాలర్లలో కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

రూపాయి బలహీనపడటం వల్ల, ఒక డాలర్ విలువైన వస్తువును కొనుగోలు చేయడానికి కంపెనీలు గతంలో కంటే ఎక్కువ రూపాయిలు చెల్లించాల్సి వస్తుంది. దీనివల్ల వారి దిగుమతి ఖర్చులు భారీగా పెరిగి, వారి ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరుగుతుంది. ఈ పెరిగిన వ్యయం కంపెనీల లాభాల మార్జిన్లపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతుంది. ఈ అదనపు భారాన్ని కంపెనీలు వినియోగదారులకు పూర్తిగా బదిలీ చేయలేకపోతే, వారి లాభాలు తగ్గిపోతాయి. ఇది వారి స్టాక్ విలువపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ ప్రభావం తీవ్రంగా ఉండే రంగాలలో ఏవియేషన్ మరియు చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రధానమైనవి.

ఎందుకంటే, విమాన ఇంధనం మరియు ముడి చమురు దిగుమతి చేసుకునే కీలకమైన వస్తువులు. రూపాయి పతనం వారికి ఇంధనం కొనుగోలు ఖర్చును విపరీతంగా పెంచుతుంది. అదేవిధంగా, అధిక విదేశీ విడిభాగాలను దిగుమతి చేసుకునే ఎలక్ట్రానిక్స్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మరియు ఆటోమొబైల్స్ వంటి రంగాలు కూడా నష్టపోతాయి. దిగుమతి చేసుకు న్న సెమీకండక్టర్లు మరియు ఇతర పరికరాల ధరలు పెరగడం వల్ల వారి ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. దిగుమతి చేసుకున్న బొగ్గుపై ఆధారపడే పవర్ యుటిలిటీస్ మరియు దిగుమతి యంత్రాలపై ఆధారపడే క్యాపిటల్ గూడ్స్ తయారీదారులు కూడా ఒత్తిడిని అనుభవిస్తాయి. అంతేకాక, ద్రవ్యోల్బణం పెరిగే భయం పరోక్షంగా ఆర్థిక రంగాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.

**డాలర్ పతనం:** ప్రపంచ రిజర్వ్ కరెన్సీ అయిన అమెరికన్ డాలర్ ఇండెక్స్ కూడా ఇటీవల కొంత ఒత్తిడిని ఎదుర్కొంది. దీనికి ప్రధాన కారణం అమెరికా ఫెడరల్ రిజర్వ్ అధికారుల నుండి వచ్చిన ప్రకటనలు. ఫెడ్ గవర్నర్ క్రిస్టోఫర్ వాలర్ వంటి అధికారులు, బలహీనంగా ఉన్న ఉద్యోగ మార్కెట్ మరియు ద్రవ్యోల్బణం తగ్గుతున్న సంకేతాల దృష్ట్యా, వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని పరోక్షంగా సూచించారు.

ఫెడ్ అధికారులు చేసిన ఈ 'డోవిష్' వ్యాఖ్యల తరువాత, డిసెంబర్ పాలసీ సమావేశంలో వడ్డీ రేటు కోత విధించే అవకాశం మార్కెట్లో ఒక్కసారిగా 80%కి పెరిగింది. వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు పెరిగినప్పుడు, డాలర్పై అధిక రాబడి తగ్గుతుంది, దీనివల్ల పెట్టుబడిదారులు ఇతర కరెన్సీల వైపు మొగ్గు చూపుతారు. ఈ కారణంగానే డాలర్ ఇండెక్స్ స్వల్పంగా పడిపోయింది. డాలర్ బలహీనపడటం వల్ల యూరో వంటి ప్రధాన కరెన్సీలు డాలర్తో పోలిస్తే కొద్దిగా లాభపడ్డాయి.

అయితే, జపాన్ యొక్క అత్యల్ప వడ్డీ రేట్లు మరియు ద్రవ్య విధానంలో వ్యత్యాసం కారణంగా డాలర్ విలువ జపనీస్ యెన్తో పోలిస్తే మాత్రం పెరిగింది. డాలర్ తదుపరి కదలికలను తెలుసుకోవడానికి పెట్టుబడి దారులు అమెరికా యొక్క ఆర్థిక గణాంకాలపై దృష్టి సారించారు. క్రిప్టో పత నం: రూపాయి మరియు డాలర్లలో ఒడిదుడుకులు కొనసాగుతున్న తరుణంలో, క్రిప్టోకరెన్సీ మార్కెట్లోనూ తీవ్ర పతనం కనిపించింది. అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్కాయిన్ విలువ ఇటీవల ఏడు నెలల కనిష్ట స్థాయి $80,553కి పడిపోయింది. ఈథర్ కూడా నాలుగు నెలల కనిష్ట స్థాయిని తాకింది. ఈ పతనానికి ప్రధాన కారణం మార్కెట్లో నెలకొన్న తీవ్రమైన 'రిస్క్-ఆఫ్' సెంటిమెంట్ మరియు అధిక టెక్నాలజీ స్టాక్ వాల్యుయేషన్లపై ఆందోళనలే. బిట్కాయిన్ తన ఈఏడాది లాభాలను పూర్తిగా కోల్పోయి, గత వారంలోనే 12% పతనమైంది. బిట్కాయిన్ విలువ $80,000 అనే కీలక స్థాయికి చేరుకోవడంతో, మరింత తీవ్రమైన నష్టాలు వచ్చే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

ఎందుకంటే, ఈ స్థాయి ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ వంటి సంస్థాగత పెట్టుబడిదారులు సగటున కొనుగోలు చేసిన ధరతో సమానంగా ఉంటుంది. బిట్కాయిన్ ఈ కీలక స్థాయి దిగువకు పడిపోతే, తమ బ్యాలెన్స్ షీట్లలో బిట్కాయిన్ను కలిగి ఉన్న క్రిప్టో ట్రెజరీ కంపెనీలు తీవ్ర నష్టాలను ఎదుర్కొనే అవకాశం ఉంది. $90,000 దిగువకు ధర తగ్గితే, ఈ కంపెనీల హోల్డింగ్లలో సగానికిపైగా 'అండర్ వాటర్' అయ్యే ప్రమాదం ఉందని అంచనా. నష్టాలను నివారించడానికి ఈ కంపెనీలు తమ హోల్డింగ్లను అమ్మ కాలకు దిగితే, అది మార్కెట్లో మరింత ఒత్తిడిని పెంచుతుంది. ఈ మూడు ప్రధాన కరెన్సీలలో వచ్చిన ఏకకాల పతనం ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితిని సూచిస్తుంది. రూపాయి మరియు క్రిప్టోలు అంతర్జాతీయంగా రిస్క్-ఆఫ్ సెంటిమెంట్ వల్ల నష్టపోగా, డాలర్ మాత్రం ఫెడ్ యొక్క రేట్ల తగ్గింపు సంకేతాల వల్ల ఒత్తిడిని ఎదుర్కొంది. ఈ పరిస్థితులు ఎప్పుడు సాధారణ స్థితికి వస్తాయోనని ఇన్వెస్టర్లు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. నమస్కారం! భారత రూపాయి, అమెరికన్ డాలర్ మరియు క్రిప్టోకరెన్సీల ఏకకాల పతనం కొనసాగితే దీర్ఘకాలికంగా ఎదురయ్యే పర్యవసానాలు, వాటిని మెరుగుపరచడానికి తీసుకోదగిన చర్యలు మరియు కోలుకునే అవకాశాలపై వివరణాత్మక కథనం ఇక్కడ కేవలం పేరాల రూపంలో మాత్రమే అందించబడింది.

(మిగతా రేపటి సంచికలో)

# ఏఐ మాయాలోకంలో... అంతా ఆర్టిఫీషియల్...?!



**వి.వి.వెంకటేశ్వరరావు,**
**6300866637**

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై భారతదేశం ఆచితూచి అడుగులు
- ప్రతికూల ప్రభావాలను నివారించుకుంటూ... ఏఐ ప్రయోజనాలఉ పొందాలి
- రాకెట్ కంటే పదిరెట్ల వేగంతో పుంజుకుంటున్న ఏఐ
- ఏఐ టెక్నాలజీ మంచికి దారి తీస్తుందా..? చెడును దరికి చేరుస్తుందా..? అనుమానాలు
- వాస్తవికతను విశ్వసనీయంగా ప్రతిబింబించే డేటా అత్యవసరం

జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేది కొత్త డేటాను సృష్టించగల అత్యాధునికి పరిజ్ఞానం. అంతర్జాతీయస్థాయిలో ఏఐ టెక్నాలజీకి గణనీయమైన ప్రాచుర్యం కొనసాగుతున్న తరుణంలో భారతదేశం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీని వినియోగించుకోవడంలో ఆచితూచి అడుగులు వేయాల్సి ఉంది. ఇందుకోసం ప్రతికూల ప్రభావాలను నివారించుకుంటూ... ఏఐ ప్రయోజనాలను ఉపయోగించుకోవడానికి సిద్ధపడాలి. రాకెట్ కంటే పదిరెట్ల వేగంతో పుంజుకుంటున్న ఆర్టిఫిషియల్ టెక్నాలజీలో మంచి చెడులను కూడా పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకోసం... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు.. ప్రైవేటురంగ సంస్థల నిర్వహణ.. ఉద్యోగుల భద్రతపై నిశితంగా పరిశోధనలు చేయాల్సిన అవసరం కూడా ఉంది. ప్రపంచ దేశాలతో మనం పోటీ పడుతున్న నేపథ్యంలో.. ఇప్పుడిప్పుడే భారత్ తన ఆధిపత్యాన్ని ఒక్కోరంగంలో చేజిక్కించుకుంటూ.. శతృదేశాల నేతల గుండెల్లో రైళు పరుగెత్తేలా చేస్తోంది. అదే సమయంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగంలోనూ ఆచితూచి అడుగులు వేయకపోతే.. తప్పులో కాలేసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో మరింత జాగ్రత్త వహించాల్సిన అవసరం.. ఆవస్యకత ఎంతో ఉంది. అయితే.. ఈ ఏఐ టెక్నాలజీ మంచికి దారి తీస్తుందా..? చెడును దరికి చేరుస్తుందా..? అనేది మనం చర్చించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది...! ఈ రోజు ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటిలి జెన్స్ ఉత్పాదకపై అనేక ఉదాహరణలు ఉన్నాయి. ఏఐ వాడకంలో ఎక్కువ సామర్థ్యం కలిగి ఉన్నప్పటికీ, వినియోగదారుల అభ్యర్థనలకు ప్రతిస్పందనగా టెక్స్ట్, ఇమేజ్లు, కోడ్లను రూపొందించడానికి ఈ టెక్నాలజీని సాధారణంగా ఉపయోగిస్తారు. అయితే రోజు రోజుకూ విస్తృతమైన వాడకం పెరగడంతో పాటు... ఏఐ సంస్థల ఏర్పాట ుకు.. టెన్నాలజీని దత్తత తీసుకోవడానికి ప్రపంచ దేశాలు ఉవ్విళ్లూరుతున్నాయి. దీంతో ఆయా దేశాల సామర్థ్యాలను టెన్నాలజీతో అలంకరి స్తున్నాయి. ఈ విషఁయం కాస్తంత విస్మయానికి, ఆందోళనకు దారితీసింది. ఓపెన్ ఏఐ యొక్క ఛాట్ జీపీటీ, చాట్బాట్ మేధస్సును ఇప్పుడ ున్న జనరేషన్ ఎంతో ఎక్కువ గా ఉపయోగిస్తున్నారు. ఏఐ టెన్నాలజీ అనేది క్రమేణా అతిపెద్ద ఉత్పాదక సామర్థ్యం కలిగిన టెన్నాలజీ సంస్థగా అడుగులు వేస్తోంది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా, ప్రతిష్టాత్మకమైన సంస్థలు ఈ టెక్నాలజీ డేటా సెట్లపై శిక్షణ పొందిన న్యూరల్ నెట్వర్క్ల మద్దతుతో, తగినంత కంప్యూటింగ్ పవర్తో కూడిన ఏఐ మోడల్స్ను, కొత్త యాంటీబ యాటిక్, మిశ్ర మా లను కనుగొనడంలో ముందుంది. అలాగే ప్రస్తుత అత్యాధునిక కాలంలో అన్నితరాల వారికి పసందైన వినోదాన్ని అందించడం కోసం వినూత్నరీతిలో..వినోదంతోపాటు సాంస్కృతిక కార్యకలాపాలను రూ పొం దించి ప్రశంసలు అందుకుంటోంది. అయితే చాలా సామాన్యమైన టాస్క్ లు కోసం మంచి చేయడానికి ఉపయోగించారు. కానీ డేటాను తప్పుగా మార్చే సామర్థ్యంతో ఇది చాలా కంపెనీల వారి దృష్టిని ఆకర్షించింది.

వాస్తవికతను విశ్వసనీయంగా ప్రతిబింబించే డేటాను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ని ఉపయోగించడంలో కొన్నిసందర్భాలలో సమాజంలోని చెడును విస్తరింపజేయడానికి కొంతమంది వినియోగించడం బాధాకరం. ఏఐతో రూపొందించే కథనాలు.. స్కిట్స్, మినీ వీడియో క్లిప్లింగ్స్లో సమాజంపై దుష్ప్రభావం పెడేలా ఉంటున్నాయన్న విమర్శలు కూడా ఇప్పుడు పెద్ద ఎత్తున వినిపించడం దురదృష్టకరం. ఈనేపథ్యంలో చెడు-విశ్వాసలపై ప్రభావం చూపించడంతో ఏఐ టెన్నాలజీ ఆధారంగా రూపొందించిన డేటా మధ్య ప్రపంచం విశ్వసనీయతకు దూరంగా ఉంటుందన్న తేడాను గుర్తించగలిగింది. దీంతో ఈ టెక్నాలజీపై ఉన్న అభిప్రాయాలు రోజురోజుకూ రూపుమార్చుకుం టున్నాయి. ఇతర పరిణామాలు ఏఐ టెక్నాలజీ రూపకర్తల సమూహంలో హెచ్చరికల గంటలు మారుమ్రోగుతున్నాయి. దీంతో "ఏఐ నుండి అంతరించిపోయే ప్రమాదాన్ని తగ్గించడం అనేది మహమ్మారి అణు యుద్ధం వంటిదనే సంకేతాలను ప్రముఖులు వ్యక్తం చేయడం చర్చనీయాంశమైంది. ఇతర సామాజిక-స్థాయి ప్రమాదాలతో పాటు ప్రపంచ ప్రాధాన్యతగా ఉండాలని, ఏఐని ఉపయోగించే వారు తగిన క్రమశిక్షణతో లేకుంటే అదే సమాజంపై తీవ్ర పరిణామాలను తీసుకురావడం ఖాయమని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అలాగే కమ్యూనిక్యూలలో పేర్కొన మరికొన్ని నిర్దిష్టమైన ఆందోళనలను కూడా ఇక్కడ తీవ్రంగా పరిగణించాలి. అయితే ఏఐ మోడల్స్ యొక్క అంతర్గత పని తీరు అస్పష్టత, కాపీరైట్ చేసిన డేటాను ఉపయోగించడం, మానవ గౌరవం, గోప్యతతో పాటు తప్పుడు సమాచారం నుండి రక్షణ కల్పించాల్సిన అవసరం.. ఆవశ్యకత ఎంతో ఉంది. నేడు అభివృద్ధి చేసిన టెక్నాలజీతో పాటు, వివిధ సంస్థలు ఉపయోగిస్తున్న మోడల్లు అనుసరించడం తప్పనిసరి కాదని వివరిస్తున్నాయి. ఎందుకంటే వాటిలో ఎదురయ్యే ప్రమాదాలను అర్థం చేసుకోవడానికి ఎటువంటి మార్గం లేదు కాబట్టి. ఏఐ మోడల్లను పూర్తిగా అమలు చేయడానికి అవసరమైన వనరుల వినియోగదారులు కేవలం ఎలక్ట్రానిక్స్ విభాగంలోని వారే అందుబాటులో ఉన్న వాటితో సమస్యలను, ఇబ్బందులను సరిచేయడానికి వీలుంటుంది. అలాగే.. పరిష్కారానికి వీలుగా ఉన్నప్పుడు కూడా, ప్రమాదకరమైన సంస్థలపై బ్రేకులు వేయడానికి ప్రజాస్వామ్య సంస్థలకు తలుపులు తెరిచి ఉంచే కనీసం రోలింగ్ విధానాలు ఈ ఐఏ ప్రపంచానికి ఎంతో అవసరం. ఈ సమయంలో, భారత ప్రభుత్వం ముందుగానే ఓపెన్ సోర్స్ ఏఐ రిస్క్ ప్రొఫైల్ను ప్రారంభించి, ఆధునిక టెన్నాలజీ సహాయంతో నిర్వహించాలి. అధిక-రిస్క్ ఉన్న ఏఐ మోడల్స్ను పరీక్షించడానికి శాండ్బాక్స్ రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (ఆర్ అండ్ డీ) పరిసరాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతర్జాతీయ ప్రయాణాలతో కూడిన సంస్థలు మన దేశంలో వినియోగించే టెక్నాలజీని వినియోగించేందుకు తగిన ఏఐ అభివృద్ధిని ఆచితూచి పరిశీలించిన తరువాతే ప్రోత్సహించాలి. అంతే కానీ మితి మీరిన జోక్యానికి సంబంధించిన దృశ్యాలను ఏఐ టెక్నాలజీతో నిర్వహించే వాటిపై మూడో నేత్రం (థర్డ్ ఐ) పెట్టాలి. ప్రతికూల పరిణామాలకు అవకాశం లేకుండా, ఇది మన భారతదేశ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 'మంచి కోసం ఏఐని ఉపయోగించడం' అనేది సర్వదా శ్రేష్టదాయకం.

# చాణిక్య నితీష్...త్యాగాలు తప్పవా...?



బీహార్ అంటే నితీష్ అన్నట్లుగా జాతీయ రాజకీయాలలో కొనసాగన్న చర్చను బీజేపీ తాజా వ్యూహాలతో మార్చబోతున్నట్లు కనిపిస్తోంది. తన కంటే జేడీయూ తక్కువ సీట్లు సాధించినా నితీష్ కుమార్ ను సీఎంగా చేసింది బీజేపీ అగ్రనాయకత్వం. కానీ ఆ సంతోషం నితీష్ కుమార్ కు ఎన్నాళ్లు నిల్చుతుందన్నది ఇపుడు చర్చాంశనీయంగా మారింది. తాజాగా సాగిన మంత్రి పదవుల పంపకంతోనే నితీష్ కుమార్ భవిష్యత్తు బీజేపీ చేతుల్లోవుందన్నది స్పష్టమవుతోంది. సీఎం పదవీ కోసం నితీష్ కుమార్ త్యాగాలకు సిద్దపడ్డారు అన్నది స్పష్టమవుతోంది. తాజాగా మొదలైన నితీష్ కుమార్ త్యాగాలు ఇంకా ఎన్ని చేయాల్సి వస్తుందో భవిష్యత్తే నిర్ధారిస్తుంది. బీహార్ సీఎం గా ఐదవసారి నితీష్ కుమార్ గద్దెనెక్కారు. అంత వరకూ సంతోషమే. కానీ ఆయన పార్టీకి చెందిన వారి కంటే బీజేపీకి చెందిన వారికే ఎక్కువ మంత్రి పదవులు దక్కాయి. అందులోనూ కీలకశాఖలన్నీ బీజేపీ తన గుప్పిట్లో ఉంచుకొంది. నితీష్ కుమార్ సీఎం గా ఉన్నా బీజేపీకి చెందిన వారు ఇద్దరు ఉప ముఖ్యమంత్రులుగా ఉన్నారు. వారు ఒకరు సామ్రాట్ చౌదరి, రెండవ వారు విజయ్ కుమార్ సిన్హా. నితీష్ కుమార్ 2005 నుంచి బీహార్ సీఎం గా ఉంటూ వస్తున్నారు. ఆయన హోం శాఖను మాత్రం ఎవరికీ ఇవ్వకుండా తన వద్దనే ఉంచుకునేవారు. బీహార్ లో లా అండ్ ఆర్డర్ అంతా జాగ్రత్తగా చూసేందుకే ఆయన ఈ కీలకమైన పోర్టు ఫోలియోను తానే తీసుకునేవారు. అలాంటిది ఇపుడు ఈ శాఖను నితీష్ ఫస్ట్ టైం వదులుకున్నారు. తన వద్ద గతంలోనూ ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా సామ్రాట్ చౌదరికి హోంశాఖ కేటాయింపు చేశారు నితీష్ కుమార్. అలాగే మరో కీలకమైన రెవిన్యూ శాఖను బీజేపీ ఎమ్మెల్యే విజయ్ కుమార్ సిన్హాకు కేటాయించారు. దాంతో సీఎం నితీశ్ కుమార్ వద్ద సాధారణ పరిపాలన విభాగం, క్యాబినెట్ సెక్రటరియేట్, విజిలెన్స్ శాఖలు వంటి శాఖలు మాత్రమే ఉన్నాయి.

అయితే బీజేపీ ఎపుడూ తీసుకునే ఆర్థిక శాఖ ఈసారి జేడీయూకి దక్కింది. జేడీయూ సీనియర్ నేత బిజేంద్ర ప్రసాద్ యాదవ్కు ఆర్థిక శాఖ కేటాయింపు చేశారు. కానీ ఆర్థిక శాఖ తలనొప్పిగా కూడా ఉంటుంది. ఈసారి కూడా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన నితీష్ కుమార్ ప్రభుత్వానికి ఈ శాఖ చాలా ఒక సవాల్ గా మారనుంది. ఇంకో వైపు చూస్తే స్పీకర్ కూడా బీజేపీకి చెందిన వారే ఉండబోతున్నారన్న ప్రచారం సాగుతోంది. కాకపోతే ఈ విషయంలో నితీష్ కుమార్ రాజీపడటంలేదని తెలుస్తోంది. బీజేపీ వ్యూహం తెలిసిన నితీష్ కుమార్ అసెంబ్లీ స్పీకర్ తనవద్దే ఉండాలన్న యోచనతో ఉన్నట్లు సమాచారం. స్పీకర్ పదవి కూడా బీజేపీ ఖాతాలోకి వెళ్లితే జేడీయూ ఎమ్మెల్యేలను బీజేపీ హైజాక్ చేసినా వారిని అనర్హాత వేటు పేరుతో కాపాడుకొనే పరిస్థితి నితీష్ కుమార్ కు ఉండదు. ఈ కారణం చేతనే స్పీకర్ పదవి జేడీయూ కే వదిలేయాలని నితీష్ కుమార్ బీజేపీ ముందు గట్టిగా చెప్పినట్లు సమాచారం. కానీ బీజేపీ కూడా ఈ పదవి విషయంలో అంతే గట్టిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే నితీష్ కుమార్ ఎన్డీయే సారధిగా ఉన్నా మొత్తం అజమాయిషీ అంతా బీజేపీదే అవుతుంది. డెబ్బై అయిదేళ్ళ వయసులో ఉన్న నితీష్ అయిదేళ్ళూ సీఎం గా బీహార్ కి కొనసాగుతారా అంటే బీజేపీ వేసే ఎత్తుల మీదనే ఆయన భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. నితీష్ కుమార్ అవసరం ఇపుడు కేంద్రంలో ప్రభుత్వానికి ఉంది. అది ఒక్కసారి తీరిపోయాక అపుడు అసలు కథ మొదలయ్యే అవకాశం కనిపిస్తోంది. వీటి కంటే ముందుగానే నితీష్ కుమార్ త్యాగాలు చేయాల్సిన పరిస్థితిని బీజేపీ కల్పిస్తోంది. దాంతో రానున్న కాలంలో ఆయన ఇంకెన్ని త్యాగాలకు సిద్ధపడాలో అన్న చర్చ అయితే వస్తోంది. బీజేపీ వ్యూహాలు తెలిసిన నితీష్ కుమార్ అవకాశం వచ్చినప్పుడు పల్టీ కొట్టి బీజేపీ వ్యూహాలకు చెక్ పెడతారా లేదా కాలం ఎప్పుడు ఒకే మాధిరిగా ఉండదన్న వాస్తవానికి బలవుతారా అన్నది కాలమే నిర్ణయిస్తుంది.

**సయ్యద్ నిసార్ అహ్మద్ 780 101 934**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# మలబార్ గోల్డ్ & డైమండ్ 15వ బ్రైడ్స్




మలబార్ గోల్డ్ & డైమండ్, భారతీయ వివాహ సంస్కృతికి ప్రతిబింబంగా 15వ "బ్రైడ్స్ ఆఫ్ ఇండియా" క్యాంపైన్‌ను ప్రారంభించింది. ఈ ప్రత్యేక ప్రచారం దేశవ్యాప్తంగా 22 వధూవరులు మరియు 10 ప్రముఖుల్ని, అలియా భట్, కరీనా కపూర్ ఖాన్, ఎన్టీఆర్, అనిల్ కపూర్ తదితరులను, కలిపి భారతీయ వివాహ సంప్రదాయాల వైవిధ్యాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని చూపిస్తుంది. ఈ క్యాంపైన్ ద్వారా ప్రతి వధువు తన సంస్కృతి, ఉత్సవాల, జ్ఞాపకాలు మరియు ఆభరణాల ద్వారా తన వ్యక్తిత్వాన్ని వ్యక్తం చేయగలదు. 2025 ఎడిషన్‌లో రాయస్తాన్ పాల్కీ, తమిళనాడు టెంపుల్ గోల్డ్, కేరళ కసావు శైలి, బెంగాల్ వివాహ ఆభరణాల వంటి విభిన్న ప్రాంతీయ శైలులు ప్రతినిధులుగా ఉన్నాయి. మలబార్ యొక్క డిజైన్ నైపుణ్యం వధూవరుల కోసం ఏ ప్రాంతం నుంచి అయినా ఆభరణాలను అందించగలదు, ఇది దేశవ్యాప్తంగా ప్రతి వధువు తన ఇష్టమైన సాంప్రదాయాన్ని ఎంచుకోవడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ వ్యాసంగంలో డివైన్, ప్రీసియా, డైమండ్ కలెక్షన్లు ప్రత్యేక గుర్తింపును అందిస్తూ భారతీయ వివాహ వారసత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

ప్రతి ఆభరణం మలబార్ గోల్డ్ & డైమండ్ నిపుణుల చేతుల ద్వారా రూపకల్పన, క్యూరేషన్, తయారీ చేయబడింది, వధువుల సంస్కృతి, ఉత్సవాలు మరియు వివాహానికి సంబంధించిన పవిత్రమైన క్షణాలను గౌరవిస్తుంది. అలియా భట్ మరియు కరీనా కపూర్ ఖాన్ వంటి ప్రముఖుల అభిప్రాయాలు, ఈ క్యాంపైన్‌లో వధువుల వ్యక్తిత్వం, సంప్రదాయాలకు ఉన్న విలువ, ఆధునికతను ప్రతిబింబిస్తున్నాయని వ్యక్తం చేస్తాయి. 15వ ఎడిషన్ ద్వారా మలబార్, భారతదేశంలో అనేక సాంస్కృతిక శైలుల ఆభరణాలకు అగ్రగామిగా నిలుస్తుంది. మలబార్ గ్రూప్ సామాజికంగా స్పృహ మరియు బాధ్యతాయుతమైన సంస్థగా ఉండటానికి తన ఇఎస్జి లక్ష్యాలను కాలానుగుణంగా బలోపేతం చేస్తుంది. మలబార్ గ్రూపు లాభాల్లో 5% మొత్తాన్ని ఆయా దేశాల్లో సామాజిక సేవా కోసం ఖర్చు చేస్తుంది.

## అంబిటస్ వరల్డ్ స్కూల్ -'షేడ్స్'



హైదరాబాద్ : బాచుపల్లి బౌరంపేట్ లోని స్థానిక అంబిటస్ వరల్డ్ స్కూల్ లో నవంబర్ 23వ తేదీన "షేడ్స్" పేరుతో పాఠశాల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన శ్రీ చెన్నూరి రూపేష్, ఐపిఎస్, యస్‌పిఎమ్ & ఐటి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ కమిషనరేట్ గారు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అతిథులకు గౌరవ వందనం అనంతరం, పాఠశాల ఉత్తమ విద్యార్థి భువన్ ప్రసంగంతో సభ ప్రారంభమైంది. అనంతరం జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మొదటగా ఓపెన్ గంధర్వ మరియు సంస్కృతి – సంస్కారం ప్రదర్శనలు ఆహ్వానితులను రంజింప చేశాయి. ఈ సందర్భంగా అంబిటస్ వరల్డ్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ మోటూరి భార్గవి పాఠశాల ప్రగతిని వివరిస్తూ వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం అంబిటస్ కిండర్ వరల్డ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సుష్మ మరియు అకాడమిక్ హెడ్ డాక్టర్ అనుభూతి శుక్లా అంతర్జాతీయ విద్యావిధానం మరియు పాఠ్య అంశాలపై ప్రసంగించారు.

## లోర్డ్స్ మార్క్ కొనుగోలు రెనాలిక్స్ వైద్య రంగ మార్పు




లోర్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ రెనాలిక్స్ హెల్త్ సిస్టమ్స్‌లో 85 % వాటాను స్వాధీనం చేసుకుని, భారతీయంగా అభివృద్ధి చేసిన స్మార్ట్ హీమో డయాలిసిస్ పరికరాల పరిశోధన, అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తూ మూత్రపిండం మరియు కాలేయ సంబంధిత వైద్య ఉపకరణాల రంగంలో తమ స్థాయిని విస్తరించిందిబీ రెనాలిక్స్ రూపొందించిన కృత్రిమ మేధస్సు, క్లౌడ్ ఆధారిత డయాలిసిస్ యంత్రం దూరనియంత్రణ, నిజ సమయంలో ఆరోగ్య సమాచార విశ్లేషణ వంటి సదు–పాయాలతో ఆసుపత్రులు, డయాలిసిస్ కేంద్రాలకు భద్రతాత్మకంగా, తక్కువ ఖర్చుతో చికిత్స అందించే వీలును కల్పిస్తుండగా, ఈ విలీనం ద్వారా దేశవ్యాప్తంగా మొదటి శ్రేణి నుండి మూడవ శ్రేణి ప్రాంతాల వరకు నాణ్యమైన మూత్రపిండ చికిత్స విస్తరణకు బలమైన మౌలిక సదుపాయాలు సిద్ధమవుతున్నాయని లోర్డ్స్ మార్క్ నిర్వాహకులు వెల్లడించారుబీ అదేవిధంగా, రెనాలిక్స్ తమ ప్రస్తుత సాంకేతిక బృందంతో కొనసాగుతూ లోర్డ్స్ మార్క్ సంస్థ యొక్క పంపిణీ, డయాగ్నస్టిక్స్, తయారీ సామర్థ్యాలను వినియోగించి వేగవంతమైన మార్కెట్ విస్తరణ సాధించనుంది.

## "కొదమ సింహం" 4కె థియేట్రికల్ రీ-రిలీజ్




చలనచిత్ర సంరక్షణ, పునరుద్ధరణ మరియు పోస్ట్–ప్రొడక్షన్‌లో ప్రపంచ అగ్రగామి అయిన ప్రసాద్, తెలుగు క్లాసిక్ కొదమ సింహం యొక్క పూర్తి 4కె పునరుద్ధరణ మరియు రీమాస్టర్‌ను పూర్తి చేసినట్లు ప్రకటించారు. ఫలితంగా కోడమా సింహం యొక్క వెర్షన్ వచ్చింది, ఇది సినిమా స్థాయి, దృశ్య ఆశయం మరియు విలక్షణమైన పాశ్చాత్య–ప్రేరేపిత సౌందర్యాన్ని పునరుజ్జీవింపజేస్తుంది, అదే సమయంలో పెద్ద–స్క్రీన్ ప్రదర్శన కోసం స్థిరత్వం మరియు విశ్వసనీయతను నిర్ధారిస్తుంది. ప్రసాద్ గ్రూప్ డైరెక్టర్ %ు% సరక్ష అభిషేక్ ప్రసాద్ మాట్లాడుతూ, "కొదమ సింహం తెలుగు సినిమా వారసత్వంలో ఒక ముఖ్యమైన భాగం ు ఆ కాలంలో కొత్త పుంతలు తొక్కి, కొత్త దృశ్య భాషను ప్రవేశపెట్టిన చిత్రం. దానిని పునరుద్ధరించడం మా బృందానికి ఒక బాధ్యత మరియు ఒక ప్రత్యేకత. నేటి ప్రేక్షకులు ఆశించే స్పష్టత, గొప్పతనం మరియు సాంకేతిక ఖచ్చితత్వాన్ని చిత్రానికి అందిస్తూనే చిత్రనిర్మాత యొక్క అసలు దృష్టిని గౌరవించడం మా లక్ష్యం. ప్రసాద్ వద్ద, క్లాసిక్‌లను ఉత్తమ నాణ్యతతో పెద్ద తెరపై అనుభవించడానికి అర్హులని మేము విశ్వసిస్తున్నాము మరియు ఈ పునరుద్ధరణ భారతదేశ సినిమా వారసత్వాన్ని సంరక్షించడానికి మరియు జరుపుకోవడానికి మా నిరంతర ప్రయత్నంలో మరొక అడుగు." అన్నారు.

## ఇనార్బిట్ సైబరాబాద్ బ్లాక్ ఫ్రైడే షాపింగ్ ఉత్సవం




ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ నవంబర్ 28 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న సూపర్ బ్లాక్ సేల్‌లో ఎనభైకు పైగా ప్రీమియం బ్రాండ్లు పాల్గొంటూ నగర కొనుగోలుదారులకు అప్రతిహత రాయితీలు, ప్రత్యేక ఉత్పత్తుల ఆవిష్కరణలు, పండుగ అనుభవాలను అందించనున్నాయిబీ ఫ్యాషన్, సౌందర్యం, జీవనశైలి, ఎలక్ట్రానిక్స్ రంగాలలో ఆల్డో, విక్టోరియాస్ సీక్రెట్, చార్ల్స్ అండ్ కీత్, గెస్, స్టీవ్ మ్యాడెన్, అమెరికన్ ఈగిల్, హెచ్ అండ్ ఎమ్ వంటి ప్రపంచ బ్రాండ్లు ఆకర్షణీయ ఆఫర్లు ఇస్తుండగా, ప్యూమా, బీబా, జాక్ అండ్ జోన్స్, వెరో మోడా, ఓన్లీ వంటి బ్రాండ్లు కొత్త సేకరణలను అందిస్తున్నాయిబీ రీలయన్స్ డిజిటల్‌లో భారీ ఎలక్ట్రానిక్స్ ఆఫర్లు, నైకా లక్స్‌లో ప్రత్యేక సౌందర్య ఉత్పత్తుల డీల్స్, డెకాథ్లాన్‌లో క్రీడా సామగ్రిపై రాయితీలు, ఫన్‌సిటీలో కుటుంబ వినోద కార్యక్రమాలు ఈ వారాంతాన్ని మరింత ఆనందభరితంగా మార్చనున్నాయిబీ భారత వినియోగదారుల్లో పెరుగుతున్న బ్లాక్ ఫ్రైడే ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని మాల్ నిర్వాహకులు సుఖమైన, ఒత్తిడిరహిత కొనుగోలు అనుభవం అందించేందుకు ఆన్‌లైన్‌లో కూడా అదే రాయితీలను రెండు గంటల్లో వేగవంతమైన డెలివరీతో అందుబాటులోకి తీసుకువచ్చారు.

## ఎంజీ సైబర్‌స్టర్ భారత ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు సంచలనం



జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ ఇండియా ప్రవేశపెట్టిన ఎంజీ సైబర్‌స్టర్ దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎలక్ట్రిక్ రోడ్స్టర్‌గా వెలుగొందుతూ జూలై విడుదల తర్వాత 350 కంటే ఎక్కువ యూనిట్లు అమ్ముడై ప్రస్తుత కొనుగోలుదారులకు నాలుగు నుండి ఐదు నెలల నిరీక్షణ సమయం ఏర్పడిందిబీ ఆకర్షణీయ రూపకల్పన, విద్యుత్ సిజర్ తలుపులు, మూడు దశాంశ రెండు సెకన్లలో నూరు కిలోమీటర్ల వేగానికి చేరే శక్తివంతమైన ద్వి–మోటార్ వ్యవస్థ ఈ కారు ప్రజాదరణను మరింత పెంచగా, 510 పిఎస్ శక్తి, 725 ఎన్‌ఎమ్ టార్క్, 33 మీటర్లలో బ్రేకింగ్ సామర్థ్యం, పిరెల్లి పీ–జీరో టైర్లతో 20 అంగుళాల అల్లాయ్ వీల్స్ వంటి లక్షణాలు క్రీడాకారులు, సినీ ప్రముఖులు సహా అనేకరిని ఆకర్షిస్తున్నాయిబీ ప్రపంచవ్యాప్తంగా పేరు గాంచిన ఎంజీబీ రోడ్స్టర్ వారసత్వాన్ని ఆధునిక సాంకేతికతతో మేళవించిన ఈ మోడల్ దేశీయ లగ్జరీ ఎలక్ట్రిక్ వాహన రంగంలో ఎంజీ బ్రాండ్‌ను రెండవ స్థానానికి తీసుకువెళ్లగా, దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన పద్నాలుగు ఎంజీ సెలెక్ట్ అనుభవ కేంద్రాల్లో సైబర్‌స్టర్, ఎంజీ ఎం9 నమూనాలు కొనుగోలుదారులకు సరికొత్త అనుభూతులు అందిస్తున్నాయి.

## మూడో రోజూ నష్టాల్లో సూచీలు..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వం–సగా మూడో రోజూ నష్టాల్లో ముగిశాయి. రోజంతా మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచీలు.. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా నష్టాలు చవిచూశాయి. నిఫ్టీ నవంబర్ సిరీస్ ఎఫ్అండ్ఓ ఎక్స్‌పైరీ కూడా మరో కారణంగా నిలిచింది. ఈ క్రమంలోనే నిఫ్టీ 25,900 దిగువకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 85,008.93 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,900.71) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84,536.73 – 85,110.24 మధ్య కదలాడింది. చివరికి 313.70 పాయింట్ల నష్టంతో 84,587.01 వద్ద ముగిసింది. నిఫ్టీ 74.70 పాయింట్ల నష్టంతో 25,884.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.20గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీఎంపీవీ, ట్రెంట్, ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బీఈఎల్, ఎస్‌బీఐ, టాటా స్టీల్, ఎటెర్నల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4135 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## మహీంద్రా ఛార్జ్‌ఇన్ 180 కిలోవాట్ శీఘ్ర చార్జింగ్ నెట్‌వర్క్



మహీంద్రా ఎలక్ట్రిక్ వాహనాలకు దేశవ్యాప్తంగా 180 కిలోవాట్ అల్ట్రా–ఫాస్ట్ ఛార్జింగ్ సౌకర్యాన్ని అందించేందుకు ఛార్జ్‌బిఇన్ నెట్‌వర్క్ ప్రారంభించింది. 2027 చివరిలో 1000 ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఉంచుతూ, ఇప్పటికే బెంగళూరు–చెన్నై హైవే హొస్కోట్ మరియు న్యూ ఢిల్లీ దగ్గర ముర్తల్ ప్రాంతాల్లో రెండు ఛార్జ్‌బిఇన్ స్టేషన్లను ప్రారంభించింది. ప్రతి స్టేషన్‌లో రెండు అల్ట్రా–ఫాస్ట్ ఛార్జర్లు ఉన్నాయి, ఒక్కేసారి నాలుగు ఎలక్ట్రిక్ వాహనాలను చార్జ్ చేయగలవు.

ఈ నెట్‌వర్క్ ప్రధాన హైవే మార్గాల్లో, ప్రయాణికుల రహదారి సౌకర్యాలతో సమీపంగా ఏర్పాటుచేయబడుతుంది, వీటిలో రెస్టారెంట్లు, కాఫేలు ఉన్నాయి, వీటిలో ప్రయాణికులు కాఫీ పీకి, వాహనాలను వేగంగా చార్జ్ చేయించుకోవచ్చు. మహీంద్రా ఎక్స్ఈవి 9ఈ, బిఇ 6, మరియు రాబోయే ఎక్స్ఈవి 9ఎస్ వాహనాలు 20 నుండి 80 శాతం వరకు 20 నిమిషాల్లో ఛార్జ్ చేయగలవు, దీని ద్వారా దీర్ఘ దూరం ప్రయాణం సులభం, సమర్థవంతం అవుతుంది.

మహీంద్రా మీ4యూ యాప్ ద్వారా చార్జ్‌బిఇన్ స్టేషన్లను కనుగొని చార్జ్ చేసి, చెల్లింపు చేయవచ్చు. అన్ని బ్రాండ్ల ఈవి యజమానులు "మహీంద్రా ద్వారా ఛార్జ్‌బిఇన్" యాప్ లేదా ఇతర ప్రధాన అగ్రిగేటర్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఈ సౌకర్యాన్ని ఉపయోగించవచ్చు. ప్రస్తుతానికి, మీ4యూ యాప్ ద్వారా వినియోగదారులు 34,000కు పైగా పబ్లిక్ ఛార్జింగ్ పాయింట్లను పొందగలుగుతున్నారు. మహీంద్రా యొక్క ఛార్జ్‌బిఇన్ నెట్‌వర్క్ భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వేగవంతమైన మరియు విశ్వసనీయ ఛార్జింగ్ మౌలిక సదు–పాయాలను బలోపేతం చేస్తుంది.

## మధురి గోల్డ్-చందన జయరామ్ 600 కిమీ సైక్లింగ్




మధురి గోల్డ్, భారతదేశంలో ప్రముఖ ఆభరణాల బ్రాండ్, మిస్స్ యూనివర్స్ ఆంధ్రప్రదేశ్ 2024–2025 చందన జయరామ్‌తో భాగస్వామ్యంగా శ్రీకాళహస్తి నుండి హైదరాబాదు వరకు 600 కిమీ సైక్లింగ్ ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ సాహసోపేత ప్రయాణం ద్వారా అందం, ధైర్యం, మరియు పట్టుదల కలిసిన కొత్త కథనం ప్రజలకు చేరుస్తోంది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారు ప్రయాణాన్ని ప్రారంభించగా, ఆయన విజయం మరియు నాయకత్వం ప్రేరణగా నిలుస్తుంది.

చందన జయరామ్, మోడల్, కంటెంట్ క్రియేటర్ మరియు సైక్లిస్ట్, క్రమశిక్షణ, పట్టుదలతో తన శారీరక, మానసిక మార్పులను సాధించి, బ్రీవెట్ డెస్ రాండోనర్స్ మోన్డియోక్స్ (బిఆర్ఎం) వంటి అంతర్జాతీయ సవాళ్లను పూర్తి చేశారు. ఆమె విజయాలు ప్రతి మైలురాయిలో సాధన, అంక్ష, మరియు సాహసాన్ని ప్రతిబింబిస్తాయి, యువత, ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తి ఇస్తాయి.

మధురి గోల్డ్ బ్రాండ్ సామాజిక బాధ్యతను కూడా చూపుతూ, ఇటీవల కలతూరు లోని వరద ప్రభావిత కుటుంబాలకు ఆహారం, అవసర సామగ్రి మరియు ఉపశమన సహాయాన్ని అందించింది. వ్యాపారంగా మాత్రమే కాక, ఒక కుటుంబం వంటి శ్రద్ధతో బాధితులను ఆదరిస్తూ, నిజమైన సంపద సానుకూలత, దయ,

## విజయార్పణం... నృత్య సమర్పణం...



పూజ్యనీయ గురువులకు, శిష్య పరంపరకు మధ్య ఉండాల్సిన రుణ–అనుబంధాలకు అద్దం పడుతూ, ఆది గురువులైన తల్లిదండ్రులను గౌరవించాల్సిన అవసరాన్ని వివరిస్తూ సాగిన 'విజయ అర్పణ్' ఆకట్టుకుంది. నగరానికి చెందిన విజయ లక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో నిర్వహించిన 'విజయఅర్పణ్' అటు కళాత్మకతనూ ఇటు సందేశాన్ని మేళవిస్తూ సాగిన అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమంగా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ప్రముఖ కళాకారిణి శ్రావ్య మృదుల సారథ్యంలో శ్రీ నటరాజ కళానికేతన్‌కు చెందిన ఔత్సాహిక యువ కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నృత్య ప్రతిభతో ఆకట్టుకున్నారు. సాంప్రదాయ సమకాలీన శైలుల సమ్మేళనంతో ఏకంగా 50 మంది కళాకారులు పాల్గొన్న ఆకర్షణీయమైన కూచిపూడి నృత్య ప్రదర్శన, భారత దేశపు ఘనమైన కళా వారసత్వ వైభవానికి అద్దం పట్టింది. ప్రత్యక్ష ఆర్కెస్ట్రాకు చోటు కల్పించడంతో పాటు కూచిపూడి యక్షగానాల వినూత్న కలయిక కూడా ప్రదర్శన ప్రత్యేకత. ఈ సందర్భంగా ప్రముఖ నర్తకి శ్రావ్య మృదుల మాట్లాడుతూ యువ నృత్యకారులకు ప్రోత్సాహాన్ని అందించేందుకు తన తల్లి గారైన విజయలక్ష్మి స్మృతికి నివాళిగా, ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని వివరించారు.

ఈ కార్యక్రమంలో కూచిపూడి నాట్య ప్రముఖులు యక్షగాణ కంఠీరవ డా.పసుమర్తి శేషుబాబు, డా.పసుమర్తి వెంకటేశ్వర శర్మలు ముఖ్య అతిథులుగా, ప్రత్యేక అతిథిగా కళారత్న చింతా రవి డా.బాలకృష్ణ పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా గురువులను సన్మానించారు సన్మానం పొందిన వారిలో గురు శ్రీ దేవరకొండ నాగసాయి, గురు శ్రీ రమణి సిద్ది, గురు శ్రీమతి ఇందిరా పరశురామ్ లు వున్నారు ఈ సందర్భంగా ఈ కళారంగ ప్రముఖులు మాట్లాడుతూ కళాకారుల ప్రతిభ ను అభినందించారు. మన ఈ యువత దేశ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచం నలుమూలలా చాటాలని ఆకాంక్షించారు.

## టాటా నుంచి సరికొత్త సియెర్రా విడుదల




టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్లిమిటెడ్ సరికొత్త టాటా సియెర్రాను విడుదల చేస్తున్నట్లుగా సగర్వంగాప్రకటించింది. ఇది మూడు దశాబ్దాలకు పైగా ఆకాంక్షలు, గుర్తింపులు,జ్ఞాపకాలు కలసి రూపొందిం చిన ఐకాన్ పునర్జన్మ. కొత్త యుగం కోసంతిరిగి ఊహించబడి, తిరిగి రూపొందించబడిన సియెర్రా, ఆధునికతనుస్వీకరించేటప్పుడు తన పురాతన వారసత్వాన్ని, విలక్షణమైనడీఎన్ఏను నిలబెట్టుకుంది. సాధన, వ్యక్తిత్వం, అన్వేషణ స్ఫూర్తికిచిహ్నంగా నిలుస్తుంది. సియెర్రా కేవలం ఎస్‌యూవీగా కాకుండా, మంచికోసం ఆకాంక్షించడానికి, సామాన్య మైన వాటి నుండితప్పించుకోవడానికి భారతదేశ స్ఫూర్తిదాయకమైన ఉద్యమంగా తిరిగివస్తోంది. టాటా సియెర్రా కొత్త అవతార్‌ను ప్రారంభిస్తున్న సందర్భంగా టాటామోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ %ు% సీఈఓశైలేష్ చంద్ర మాట్లాడుతూ, "భారతీయ చలనశీలత ఎలా ఉండవచ్చనేదానికి కొత్త సియెర్రాతో మేం కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తున్నాం. వినియోగదారులు సాధారణమైన దాని కంటే ఎక్కువకు అర్హులు అనేమా నమ్మ కానికి టాటా సియెర్రా నిదర్శనంగా నిలుస్తుంది: వారుస్ఫూర్తినిచ్చే ఆవిష్కరణ, భావోద్వేగపరంగా ప్రతిధ్వనించే డిజైన్, ప్రతిప్రయాణాన్ని ఉన్నతీకరించే ప్రీమియం అనుభవానికి అర్హులు. ఈ లెజెండ్గర్వాన్ని ప్రేరేపించడానికి, వ్యక్తిత్వాన్ని వ్యక్తపరచడానికి, పురోగతినిస్వీకరించడానికి తిరిగి వస్తోంది. అదే సమయంలో సౌకర్యం, సాంకేతికత, భద్రత అత్యున్నత ప్రమాణాలను ఆస్వాదిస్తుంది. నాయకత్వం వహించడానికి, సమావేశాలను సవాలు చేయడానికి,భారతదేశాన్ని నిజంగా ఉద్దేశ్యం, వైవిధ్యంతో ముందుకు నడిపించేచిహ్నాన్ని అందించడానికి మా నిబద్ధత సియెర్రా" అని అన్నారు.

## మసాయ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ స్థానిక భాషలలో పరిచయం




మసాయ్, భారతదేశంలో ప్రముఖ ఎడ్‌టెక్ ప్లాట్‌ఫామ్, ఐఐటీ పట్నావిషలేసన్ ఐ హబ్ ఫౌండేషన్‌తో కలిసి నాలుగు నెలల ఆన్‌లైన్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం "అప్లైడ్ ఎఐ &ఎంఎల్ ఎసెన్షియల్స్" ప్రారంభించింది. ఈ కోర్సు మొదటిసారిగా హిందీ, తెలుగు, మరాఠీ మరియు తమిళంలో అందిస్తుంది, దీని ద్వారా ప్రాంతీయ భారతీయ విద్యార్థులు సౌకర్యవంతంగా జ్ఞానాన్ని అందుకోగలుగుతారు. ఇది ఐఐటీ మద్దతుతో మొదటి ప్రాంతీయ భాషల కోర్సు కావడం ప్రత్యేకత.

ఈ ప్రోగ్రాం, టియర్–2 మరియు టియర్–3 నగరాల విద్యార్థులకు అధునాతన టెక్నాలజీ విద్యను అందించడానికి రూపొందించబడింది. పైథాన్ ప్రోగ్రామింగ్, డేటా విజువలైజేషన్, రిగ్రెషన్, క్లాసిఫికేషన్, క్లస్టరింగ్, డీప్ లెర్నింగ్, న్యూరల్ నెట్‌వర్క్‌లు,ట్రాన్స్ఫార్మర్లు, రీన్ఫోర్స్‌మెంట్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్, ఎన్ఎల్పి, ఆటోఎంఎల్, ఎంఎల్ఓపిఎస్ మరియు క్లౌడ్ డిప్లాయ్‌మెంట్ వంటి మోడ్యూల్‌లు కోర్సులో ఉంటాయి. ఎథికల్ ఎఐ వినియోగం అన్ని మాడ్యూల్‌లలో బోధించబడుతుంది. విద్యార్థులు కస్టమర్ సెగ్మెంటేషన్, ఇమేజ్ క్లాసిఫికేషన్, టెక్స్ట్ ఆధారిత అప్లికేషన్స్ వంటి ప్రాజెక్ట్‌లపై పని చేస్తారు. కోర్సు పూర్తి చేసిన తర్వాత విషలేసన్ ఐ హబ్ ఐఐటీ పాట్నా నుండి సర్టిఫికేట్ అందుతుంది. ఈ ప్రోగ్రాం ద్వారా, ప్రాంతీయ భాషలలో ఎఐ మరియు ఎంఎల్లో ప్రాక్టికల్ నైపుణ్యాలు పొందే అవకాశం ఏర్పడుతుంది, మరియు ఇండస్ట్రీ అవసరాలకు తగిన ఉద్యోగ సిద్ధమైన నిపుణుల సరఫరాను పెంచుతుంది.

## హైదరాబాద్ రణధీర్ సాహ్ని పీబీపార్ట్‌కారులో కల నెరవేచ్చు



రణధీర్ సాహ్ని, హైదరాబాద్ నగరానికి చెందిన ప్రఖ్యాత వ్యాపారవేత్త, పీబీపార్ట్‌నర్స్ సహాయంతో తన జీవితాన్ని పూర్తిగా మార్చుకున్నాడు. పీబీపార్ట్‌నర్స్ వేదిక ద్వారా ఆయనకు వ్యాపార శిక్షణ, స్థిరమైన మార్గదర్శనం, మరియు పారదర్శక ఆదాయ అవకాశాలు లభించాయి. ఈ వేదిక ఆయనకు ఆర్థిక స్వతంత్రతను సాధించడంలో కీలకంగా మారింది.

పారదర్శకమైన శిక్షణ, సరైన మార్గదర్శకత్వం, మరియు నిరంతర మద్దతు ద్వారా రణధీర్ తన పని నైపుణ్యాలను పెంపొందించుకున్నాడు. ఇది ఆయనకు మార్కెట్‌లో విశ్వసనీయతను పొందడానికి, మరియు గౌరవప్రదమైన బీమా సలహాదారుడిగా స్థిరంగా ఎదగడానికి సహాయపడింది. ఆయన కృషికి తగిన ఫలితాన్ని అందించే వేదికగా పీబీపార్ట్‌నర్స్ నిలిచింది.

రణధీర్ గారి సొంత ఆడి కారును కొనుగోలు చేయడం ఆయన విజయపు గొప్ప క్షణం. ఈ విజయ గాథ దేశవ్యాప్తంగా ఇతరులకు స్ఫూర్తిగా నిలిచేలా చేస్తుంది. పీబీపార్ట్‌నర్స్ ద్వారా సాధ్యమైన అవకాశాలను అనుసరించి, మరిన్ని వ్యక్తులు తమ స్వంత విజయ కథలను నిర్మించడానికి ప్రేరణ పొందుతున్నారు.

రణధీర్ పీబీపార్ట్‌నర్స్ ద్వారా సంపాదించిన ఆదాయం, ఒకప్పుడు తనకు ఎప్పటికీ అందుకోలేనివిగా భావించిన అనేక అవకాశాల ద్వారాలను తెరిచింది. ఆయన చాలా గర్వించదగిన విజయాల్లో ఒకటి ఏంటంటే, ఎంతో కాలంగా తన మనసులో ఉన్న ఆడి కారు కల నెరవేరింది. ఆయన సొంత ఆడి విలాసవంతమైన కారును కొనుగోలు చేశారు. ఈ కొనుగోలును ఆయన పూర్తిగా తన పీబీపార్ట్‌నర్స్ ఆదాయంతోనే నిర్వహించారు.

## టీసీఎస్ గ్రామీణ ఐటీ క్విజ్ జాతీయ విజేత గుజరాత్ విద్యార్థి




బెంగళూరులో నవంబర్ ఇరవై తేదీన జరిగిన ఇరవై ఆరవ టీసీఎస్ గ్రామీణ ఐటీ క్విజ్ జాతీయ ఫైనల్లో గుజరాత్‌లోని సోంగఢ్ శ్రీసిఎం జి సీకే ఆర్ హయ్యర్ సెకండరీ స్కూలుకు చెందిన ప్రథమ్ చేతన్ దాండ దేశ విజేతగా నిలవగా, గోవా సంకలిమ్ డాక్టర్ హెడ్గేవార్ విద్యామందిరానికి చెందిన అనీశ్ నౌషా శేట్యే రన్నరప్‌గా నిలిచారుబీ విజేతలకు వరుసగా ఒక లక్ష రూపాయలు, యాభై వేల రూపాయల విద్యా వృత్తులను టీసీఎస్ ప్రదానం చేసింది మరియు మిగతా ఫైనలిస్టులకు పది వేల రూపాయల స్కాలర్‌షిప్ అందించిందిబీ దేశం నలుమూలల చిన్న పట్టణాల నుండి ఐదు లక్షల అరవై రెండువేల మందికి పైగా విద్యార్థులు తరగతులు ఎనిమిది నుండి పన్నెండు వరకు ఆన్‌లైన్, వర్చువల్, ప్రత్యక్ష దశల్లో పాల్గొనగా, ఐటీ అవగాహన పెంపొందించేందుకు 2000 నుంచి ఎలక్ట్రానిక్స్, ఐటీ, బీటీ శాఖతో కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఇప్పటివరకు రెండు కోట్లు పదిహేను లక్షల మందికి పైగా విద్యార్థులను చేరుకుంది మరియు గ్రామీణ విద్యార్థుల కోసం దేశంలోని తొలి ఐటీ క్విజ్‌గా లింకా రికార్డ్స్‌లో గుర్తింపు పొందింది.

## సునీల్ కుమార్ చుగ్ కనరా బ్యాంక్ నూతన నిర్వాహకుడు



కనరా బ్యాంక్ నవంబర్ ఇరవై నాలుగు నుండి మూడు సంవత్సరాల కాలానికి సునీల్ కుమార్ చుగ్‌ను నిర్వాహక దర్శకుడిగా నియమిస్తూ, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో ముఖ్య ప్రధాన మహా ప్రబంధకుడిగా పనిచేసిన ఆయన ముప్పై ఏళ్లకుపైగా విస్తృతమైన బ్యాంకింగ్ అనుభవం, డిజిటల్, రిటైల్, కార్పొరేట్ బ్యాంకింగ్ రంగాల్లో చేసిన మార్పులు, ప్రమాద నిర్వహణ, అనుగుణత, క్రెడిట్ పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేసిన నాయకత్వం ప్రత్యేకతగా నిలిచాయిబీ పూర్వ ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌లో కోల్‌కతా, అహ్మదాబాద్, ముంబైలోని పెద్ద కార్పొరేట్ శాఖలను నడిపిన అనుభవంతో పాటు కార్పొరేట్ క్రెడిట్, విదేశీ మారక వ్యవహారాలు, ఒత్తిడిగల ఆస్తుల పునరుద్ధరణ, క్రెడిట్ మానిటరింగ్ రంగాల్లో ఉన్న నైపుణ్యం కనరా బ్యాంక్ నాయకత్వ బృందాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని సంస్థ ప్రకటించింది.

## విజాగ్‌లో ఆసుస్ హైబ్రిడ్ స్టోర్ తో విస్తరణ ముందుకు



దేశవ్యాప్తంగా రిటైల్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసే క్రమంలో ఆసుస్ ఇండియా విజాగ్‌లో 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో పెగసస్, ఆర్ఓజీ బ్రాండ్లను కలిపిన హైబ్రిడ్ స్టోర్‌ను ప్రారంభించగా, ఇది ఆంధ్ర ప్రదేశ్‌లో పదహారవ స్టోర్‌గా నిలిచిందిబీ వినియోగదారుల నోట్‌బుక్స్, ఆర్ఓజీ పీసీలు, ల్యాప్‌టాప్‌లు, ఆల్–ఇన్–వన్ పీసీలు, గేమింగ్ డెస్క్‌టాప్‌లు, ఉపకరణాలు ప్రదర్శించే ఈ కేంద్రం ద్వారా దేశవ్యాప్తంగా మరింత చేరికలు పెంచడమే లక్ష్యమని జాతీయ విక్రయ అధికారి జిగ్నేష్ భావసార్ తెలిపారుబీ కస్టమర్ సేవా కేంద్రాలను ఆధునిక రూపకల్పనతో అభివృద్ధి చేయడంతో పాటు నూరు దుకాణాలకు పైగా ఆధునిక బ్రాండింగ్ అమలు చేస్తూ, అన్ని ఆర్ఓజీ స్టోర్లలో ఉన్న ఉచిత గేమింగ్ జోన్ల ద్వారా వినియోగదారులు అత్యాధునిక గేమింగ్ ల్యాప్‌టాప్‌లను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం కల్పిస్తున్నట్లు సంస్థ పేర్కొం

## మినీ టీ ఎం ఇండియన్ బ్యాంక్ కొత్త నిర్వాహకురాలు



ఇండియన్ బ్యాంక్ నిర్వాహక దర్శక పదవిని నవంబర్ ఇరవై నాలుగున మినీ టీ ఎం స్వీకరించగా, ఆమె మూడు దశాబ్దాలకుపైగా ఉన్న అనుభవంతో వ్యవసాయం, ఆర్థిక నిర్వహణ, బ్యాంకింగ్ వ్యూహాల్లో విశేష నైపుణ్యం కలిగిన అధికారిబీ ఫెడరల్ బ్యాంక్‌లో ప్రవేశోద్యోగిగా ప్రారంభించి తరువాత విజయా బ్యాంక్‌లో ఆర్థిక విశ్లేషకురాలిగా కొనసాగి, ఆ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ బరోడాతో విలీనమైన తర్వాత 2025లో ముఖ్య ప్రధాన మహాప్రబంధకురాలిగా ఎదిగిందిబీ ఐఐఎమ్ అహ్మదాబాద్ నాయకత్వ శిక్షణతో పాటు ఆర్థిక ప్రమాద నిర్వహణలో అంతర్జాతీయ ధ్రువపత్రం కలిగిన ఆమె పుణే, బెంగళూరు, న్యూ ఢిల్లీ వలయాల్లో జోనల్ మేనేజర్‌గా, అలాగే రిటైల్ లైబిలిటీలు, మధ్య స్థాయి కార్పొరేట్ సంబంధాలు, ప్రజాసంస్థ వ్యాపార విభాగాలను విజయవంతంగా నడిపిన అనుభవంతో కొత్త బాధ్యతలలోకి అడుగుపెట్టింది.

## ఇండోస్పేస్-సీపీపీ పెట్టుబడులతో ఆరు లాజిస్టిక్ పార్కుల కొనుగోలు

CPP Investments

కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు మరియు ఇండోస్పేస్ సంయుక్తంగా స్థాపించిన ఇండోస్పేస్ కోర్ నవంబర్ ఇరవై ఐదున భారత ప్రధాన లాజిస్టిక్స్ మార్కెట్లైన బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, ముంబై, పూణే ప్రాంతాల్లో విస్తరించిన మూడు వందల ఎనభై ఎకరాల్లో దాదాపు తొమ్మిది మిలియన్ చదరపు అడుగుల లీజుబుల్ విస్తీర్ణం కలిగిన ఆరు పారిశ్రామిక%–%లాజిస్టిక్స్ పార్కులను ముప్పై బిలియన్ రూపాయలతో స్వాధీనం చేసుకోవడంతో దేశంలో స్థిరీకృత లాజిస్టిక్స్ రియల్ ఎస్టేట్‌లో అగ్రస్థానం మరింత బలపడిందిబీ సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ పద్నాలుగు బిలియన్ రూపాయలను ఈ కొనుగోలుకు కేటాయించగా, తొంభై మూడు శాతం వాటా కలిగిన ఈ వేదిక ఇప్పటి వరకు ఇరవై రెండు మిలియన్ చదరపు అడుగులకు విస్తరించి నూట ఇరవైకు పైగా సంస్థలకు సేవలందిస్తోందిబీ నగరీకరణ, తయారీ విస్తరణలతో వేగంగా పెరుగుతున్న లాజిస్టిక్స్ రంగంలో స్థిరమైన డిమాండ్, సంస్థాగత విశ్వాసం భారతదేశాన్ని గ్లోబల్ తయారీ కేంద్రంగా మలుస్తోందని ఇరుపక్షాల నాయకత్వం పేర్కొంటూ, సాంకేతికత, స్థిరత్వం, కార్యనిర్వహణలో ఉన్నత ప్రమాణాలతో దేశ సరఫరా గొలుసు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇండోస్పేస్ కీలక పాత్ర పోషిస్తోందని వెల్లడించింది.

## హెచ్‌ఎల్టెక్-ఏడబ్ల్యూఎస్ సహకారంతో ఆర్థిక సేవల ఆధునీకరణ

HCLTech | Supercharging Progress™

హెచ్‌ఎల్టెక్, అమెజాన్ వెబ్ సర్వీసెస్‌తో (ఏడబ్ల్యూఎస్) వ్యూహాత్మక సహకారం ప్రకటిస్తూ ఆర్థిక సేవల రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోనమస్ పరిష్కారాల ద్వారా ఆధునీకరణను వేగవంతం చేయనుందిబీ ఈ భాగస్వామ్యం హెచ్‌ఎల్టెక్ యొక్క లోతైన డొమైన్ నైపుణ్యం మరియు ఏడబ్ల్యూఎస్ స్కేలబుల్ క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను కలిపి బ్యాంకింగ్, వెల్త్, ఇన్సూరెన్స్ విభాగాలలో కాంటాక్ట్ సెంటర్ల ఆధునీకరణ, డిజిటల్ నిమగ్నత, కోర్ ప్లాట్‌ఫారమ్‌ల సరళీకరణ వంటి పరిష్కారాలను అందిస్తుందిబీ ఇన్స్టిట్యూషనల్ క్లయింట్లకు వ్యూహాత్మక కన్సల్టింగ్, ఎఐ–శక్తితో సమర్థవంతమైన సేవలు, లెగసీ ఇన్ఫ్రాస్ట్రక్చర్, సిలోడెడ్ డేటా, కాంప్లెక్స్ నియంత్రణ అవసరాలను అధిగమించే పరిష్కారాలను అందిస్తూ ఆర్థిక సంస్థల ఆటోనమస్ భవిష్యత్తుకు మార్గాన్ని సుగమం చేస్తుందిబీ హెచ్‌ఎల్టెక్ మరియు ఏడబ్ల్యూఎస్ సహకారం ద్వారా వినియోగదారుల అనుభవాలను మెరుగుపరచి, భద్రతా మరియు అనుగుణత ప్రమాణాలను పాటిస్తూ ఆర్థిక రంగంలో నూతనత, వేగవంతమైన ఆధునీకరణ సాధ్యమవుతోంది. "ఈ వ్యూహాత్మక సహకారం ఏడబ్ల్యూఎస్ యొక్క లోతైన ఆర్థిక సేవల నైపుణ్యం మరియు స్కేలబుల్ క్లౌడ్ మౌలిక సదుపాయాలను హెచ్‌సిఎల్‌టెక్ యొక్క సంప్రదింపు విధానం మరియు సౌకర్యవంతమైన డెలివరీ నమూనాలతో మిళితం చేసి, మా కస్టమర్‌లు వారి డిజిటల్ ఆధునీకరణను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది" అని ఏడబ్ల్యూఎస్‌లో వరల్డ్‌వైడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ స్కాట్ ముల్లిన్స్ అన్నారు. కలిసి, ఆర్థిక సేవల రంగానికి అవసరమైన భద్రత మరియు సమ్మతి ప్రమాణాలను కొనసాగిస్తూ, కస్టమర్ అనుభవాలను ఆవిష్కరించడానికి మరియు మెరుగుపరచడానికి మేము ఆర్థిక సంస్థలను అనుమతిస్తున్నాము."



"పెద్దగా కలలు కనండి, కానీ చిన్న అడుగులు వేయండి అవి మిమ్మల్ని దిశానిర్దేశం లేని దూకుల కంటే దూరం చేస్తాయి."
- అర్జున్ మెహ్రా



"కృతజ్ఞత సాధారణ క్షణాలను ఆశీర్వాదాలుగా మారుస్తుంది."
- రష్మి తివారీ



"బలాన్ని విజయాల ద్వారా కొలవదు, కానీ మీరు ఎన్నిసార్లు తిరిగి లేస్తారో దాని ద్వారా కొలవబడుతుంది."
- కరణ్ కపూర్

# చైనా వైపుగా 'హేలీ గుబ్బి' బూడిద

● ఇథియోపియాలోని అగ్నిపర్వత విస్ఫోటనం ● మేఘాల కదలికపై అప్డేట్ ఇచ్చిన నిపుణులు
● పసిఫిక్ మహాసముద్రంతో పాటు ఎగువ వాతావరణంలోని గాలుల్లో కలిసే అవకాశం
● భారత్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండదన్న పర్యావరణ వేత్తలు ● 'హేలీ గుబ్బి' మీదుగా వెళ్లే విమాన సర్వీసులకు అంతరాయం



న్యూఢిల్లీ : ఆఫ్రికా దేశం ఇథియోపియాలోని హేలీ గుబ్బి అగ్నిపర్వతంలో ఆదివారం జరిగిన భారీ విస్ఫోటనం కలకలం రేపింది. దాని నుంచి వెలువడిన ప్రమాదకర బూడిదతో ఏర్పడిన మేఘాలు భారత్లోని వాయవ్య, పశ్చిమ, ఉత్తర ప్రాంతాల వైపుగా వస్తున్నాయంటూ అలర్ట్ వచ్చింది. తొలుత భారత్లోని వాయవ్య ప్రాంతంలోకి ప్రవేశించిన ఈ మేఘాలు, చివరకు చైనా దిశగా రూటును మార్చుకున్నాయి. దీంతో ఇంకొన్ని రోజుల పాటు మనదేశంలో విమాన సర్వీసులు ప్రభావితం అవుతాయనే ఆందోళనలు తప్పాయి. ఆ బూడిద మేఘాలు పసిఫిక్ మహాసముద్రంతో పాటు ఎగువ వాతావరణంలోని గాలుల్లో (సబ్ ట్రాపికల్ జెట్ స్ట్రీమ్) కలిసిపోతాయని నిపుణులు వెల్లడించారు.దీనివల్ల ఎవరికీ ఎలాంటి రిస్క్ ఉండదని తేల్చి చెప్పారు. అగ్నిపర్వత బూడిద మేఘాల ప్రభావంతో, అవి కదలాడే పరిసర ప్రాంతాల్లో సూర్యాస్తమయం, సూర్యోదయం అంత కలర్ఫుల్గా ఉండకపోవచ్చన్నారు. ఈ బూడిద మేఘాల్లో ప్రమాదకర సల్ఫర్ డయాక్సైడ్ ఉంది. ప్రస్తుతం భూమి వాతావరణానికి 40వేల అడుగుల ఎత్తులో ఇవి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేఘంలోని సల్ఫర్ డయాక్సైడ్ అణువులు క్రమంగా ఎగువ వాతావరణంలో చెల్లాచెదురుగా కలిసిపోతాయని నిపుణులు స్పష్టం చేశారు.

**సోమవారం రాత్రి భారత్లోకి బూడిద మేఘాలు**

హేలీ గుబ్బి అగ్నిపర్వత బూడిద మేఘాలు సోమవారం రాత్రి భారత్లోని వాయవ్య ప్రాంతంలోకి ప్రవేశించాయి. ఈ మేఘాలు పశ్చిమ, ఉత్తర రాష్ట్రాల దిశగా కదులుతాయనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. వీటివల్ల గుజరాత్, ఢిల్లీ-ఎన్సీఆర్, రాజస్థాన్, పంజాబ్, హరియాణాల గగనతలంపై ప్రతికూల ప్రభావం పడుతుందనే అంచనాలు వెలువడ్డాయి. దీంతో ఆయా రూట్ల మీదుగా రాకపోకలు సాగించే దాదాపు 11 విమాన సర్వీసులను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. మంగళవారం ఉదయం ఎయిర్ ఇండియా రద్దు చేసిన విమాన సర్వీసుల జాబితాలో ఏఐ 2822 (చెన్నై - ముంబయి), ఏఐ 2466 (హైదరాబాద్ - ఢిల్లీ), ఏఐ 2444 / 2445 (ముంబయి - హైదరాబాద్ -ముంబయి), ఏఐ 2471 / 2472 (ముంబయి-కోల్కతా- ముంబయి) ఉన్నాయి.

**శాటిలైట్ ఫొటోలతో ట్రాక్ చేసిన ఐఎండీ**

అగ్నిపర్వత బూడిద మేఘాల అంశాన్ని భారత వాతావరణ విభాగం(ఐఎండీ) చాలా నిశితంగా పర్యవేక్షించింది. ఎందుకంటే ఆదివారం రోజు హేలీ గుబ్బి అగ్నిపర్వతం పేలిన తర్వాత వెలువడిన బూడిద చుట్టూ 14 కి.మీ ఏరియాలో, 45వేల అడుగుల ఎత్తులో వ్యాపించింది. ఈ బూడిదే అక్కడున్న మేఘాల్లోకి చేరింది. ఈ మేఘాలు యెమన్, ఒమన్ దేశాల్లోని ఎర్ర సముద్రం మీదుగా అరేబియా ద్వీపకల్పంలోకి ప్రవేశించాయి. అక్కడి నుంచి భారత్లోని వాయవ్య ప్రాంతం దాకా చేరాయి. బూడిద మేఘాలు పశ్చిమ భారత, ఉత్తర భారత రాష్ట్రాల వైపుగా కదులుతాయనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కానీ అలా జరగకపోవచ్చని ఐఎండీ అంచనా వేసింది.మంగళవారం రాత్రి 7 గంటల కల్లా ఈ బూడిద మేఘాలు భారత్ నుంచి చైనా వైపుగా వెళ్లిపోతాయని ఐఎండీ ఓ ప్రకటన విడుదల చేసింది. బూడిద మేఘాల శాటిలైట్ ఫొటోలు, వోల్కానిక్ యాష్ అడ్వైజరీ సెంటర్ల (వీఏఏసీ) నుంచి అందిన బులెటిన్లలోని సమాచారం ఆధారంగా ఈ ప్రకటన చేసింది. ఇక ఇదే సమయంలో ఐఎండీకి ముంబయి, న్యూదిల్లీ, కోల్కతాలలో ఉన్న సిగ్నిఫికెంట్ మెటియోరోలాజికల్ ఇన్ఫర్మేషన్ (సిగ్మెట్) ఆఫీసుల నుంచి ఎయిర్పోర్టులకు హెచ్చరిక సందేశాలు అందాయి. వీఏఏసీ బులెటిన్లలో ప్రస్తావించిన బూడిద మేఘాల ప్రభావిత ప్రాంతాల మీదుగా విమాన సర్వీసులను నడపొద్దని ఎయిర్పోర్టులకు నిర్దేశించింది. ఆ వెంటనే అంతర్జాతీయ వాతావరణ నిపుణుల నుంచి మరో కొత్త అప్డేట్ వచ్చింది. ప్రమాదకర బూడిద మేఘాలు చైనా వైపుగా దిశను మార్చుకున్నాయి అనేది ఆ కొత్త అప్డేట్ సారాంశం. దీంతో మంగళవారం రాత్రి వరకు విమాన సర్వీసులు ప్రతికూలంగా ప్రభావితం అవుతాయనే ఆందోళనలకు తెరపడింది.

**ఆ విమానాల్లో తనిఖీలు చేయిస్తున్నాం : ఎయిర్ ఇండియా**

"అగ్నిపర్వత బూడిద మేఘాల కదలిక నేపథ్యంలో మేం అప్రమత్తంగా ఉన్నాం. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా హేలీ గుబ్బి అగ్నిపర్వత ప్రాంతం మీదుగా రాకపోకలు సాగించిన విమానాల్లో భద్రతా తనిఖీలు చేయిస్తున్నాం. విమాన సర్వీసుల వేళలపై ప్రయాణికులకు ఎప్పటికప్పుడు కొత్త అప్డేట్లు పంపుతున్నాం. సర్వీసులు రద్దయిన చోట్ల ప్రయాణికుల బస కోసం హోటల్ వసతిని కల్పిస్తున్నాం. వారి కోసం ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు చేస్తున్నాం" అని పేర్కొంటూ మంగళవారం ఉదయం ఎక్స్ వేదికగా ఎయిర్ ఇండియా ట్వీట్ చేసింది. ఈ అంశంపై ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్, స్పైస్ జెట్, ఆకాశా ఎయిర్ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

**హేలీ గుబ్బి మీదుగా విమాన సర్వీసులను పంపొద్దు : డీజీసీఏ**

సోమవారం రోజు అన్ని విమానయాన సంస్థలకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఒక అడ్వైజరీని జారీచేసింది. హేలీ గుబ్బి అగ్నిపర్వత ప్రాంతం మీదుగా ఎట్టి పరిస్థితుల్లోనూ విమాన సర్వీసులను పంపొద్దని సూచించింది. అగ్నిపర్వత బూడిద మేఘాలు కదలాడుతున్న ఎత్తును దృష్టిలో ఉంచుకొని విమాన సర్వీసులను నడపాలని డీజీసీఏ కోరింది. ఏదైనా విమాన సర్వీసుకు గగనతలంలో బూడిద మేఘాలు కనిపిస్తే, వెంటనే తమకు ఆ సమాచారాన్ని చేరవేయాలని నిర్దేశించింది. రాకపోకల వేళ విమాన ఇంజిన్ల పనితీరులో లోపాలు వచ్చినా, క్యాబిన్లో పొగలు, దుర్వాసన వ్యాపించినా తమకు సమాచారాన్ని అందించాలని డీజీసీఏ తెలిపింది. బూడిద మేఘాల వల్ల ఎయిర్పోర్టుల కార్యకలాపాలకు అంతరాయం కలిగితే, వెంటనే రన్వేలను, ట్యాక్సీ వేలను, అప్రాన్స్ను తనిఖీ చేయాలని సూచించింది.

## సరిహద్దులో చైనా డ్రోన్ పరీక్షా కేంద్రం



న్యూఢిల్లీ : తూర్పు లద్దాఖ్లోని వాస్తవాధీన రేఖ వెంబడి శాంతిభద్రతలు కాపాడుకోవడమే లక్ష్యంగా భారత్- చైనా మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇరుదేశాల సరిహద్దుల్లో ప్రశాంతత నెలకొన్నప్పటికీ.. చైనా టిబెట్లోని భారత సరిహద్దు సమీపంలో తన సైనిక మౌలిక సదుపాయాలను విస్తరిస్తూనే ఉంది. వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి తమ స్థానాన్ని బలోపేతం చేయడానికి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సైనిక వసతుల నిర్మాణ సౌకర్యాలు, లాజిస్టిక్స్ హబ్లను నిర్మిస్తోంది.ఇందులోభాగంగా తాజాగా చైనా టిబెట్లో మానవ రహిత విమానాల, డ్రోన్ల పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు అమెరికా వైమానిక దళంలో భాగమైన చైనా ఏరోస్పేస్ స్టడీస్ ఇన్స్టిట్యూట్ తన నివేదికలో వెల్లడించింది. దాదాపు 4,300 మీటర్ల ఎత్తులో నిర్మించిన ఈ కేంద్రంలో 720-మీటర్ల రన్వే, నాలుగు హ్యాంగర్లు, పరిపాలనా భవనాలు ఉన్నట్లు సమాచారం. అయితే ఈ ప్రాంతంలోని కఠినమైన వాతావరణ పరిస్థితుల వల్ల సైనికుల ఆరోగ్య పరిస్థితులు, కార్యకలాపాల పైనా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నట్లు నివేదిక అంచనా వేసింది. గతంలో టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో సరైన రవాణా, నెట్వర్క్ సదుపాయాలు లేకపోవడం వల్ల చైనా సరిహద్దుల్లో బలగాల మోహరింపు పరిమితంగా ఉండేది.

దీంతో భారత్ సరిహద్దుల్లో పీఎల్ఏ సైనికులు మోహరించేందుకు వీలుగా సౌకర్యవంతమైన వాతావరణం సృష్టించుకోవడానికి కొన్నేళ్లుగా చైనా ఏర్పాట్లు చేస్తోంది. రోడ్ల విస్తరణ, అవుట్ పోస్టుల నిర్మాణం, క్యాంపుల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతోంది. తాజాగా టిబెట్లో మానవరహిత విమానాల పరీక్షా కేంద్రం, సైనిక వసతుల నిర్మాణ సౌకర్యాలు ఏర్పాటుచేయడంతో డ్రాగన్ సరిహద్దుల్లో తన బలాన్ని పెంచుకుంటున్నట్లు తెలుస్తోంది.

# అఫ్గాన్‌పై పాక్ గగనతల దాడులు

### తొమ్మిది మంది పిల్లలతో సహా ఓ మహిళ మృతి

న్యూఢిల్లీ : పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం అర్ధరాత్రి అఫ్గాన్పై పాక్ గగనతల దాడులకు పాల్పడింది. డ్రోన్లను ప్రయోగించడంతో ఖోస్ట్ ప్రావిన్స్లోని పలు నివాసాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడిలో పది మంది మృతిచెందగా, అందులో తొమ్మిది మంది పిల్లలు ఉన్నారు. ఈ మేరకు అఫ్గానిస్థాన్ ప్రభుత్వం తెలిపింది."నిన్న రాత్రి 12 గంటల ప్రాంతంలో ఖోస్ట్ ప్రావిన్స్ గోర్బుజ్ జిల్లాలోని మొఘల్గై ప్రాంతంలో పాక్ దళాలు ఓ ఇంటిపై బాంబు దాడి చేశాయి. ఫలితంగా ఇంట్లో ఉన్న తొమ్మిది మంది పిల్లలు మరణించారు. మృతుల్లో ఐదుగురు అబ్బాయిలు, నలుగురు అమ్మాయిలు ఉన్నారు." అని పేర్కొన్నారు. వారితో పాటు ఓ మహిళ కూడా మరణించిందని, ఆమె నివసిస్తున్న ఇల్లు పూర్తిగా ధ్వంసమైందని పేర్కొన్నారు. ఇదే కాకుండా కునార్, పాక్టికాలో ప్రాంతాల్లో కూడా వైమానిక దాడులు జరిగాయని ఆ దాడుల్లో నలుగురు పౌరులు గాయపడ్డారని ఎక్స్లో తెలిపారు.

**యుద్ధం సమస్యకు పరిష్కారం కాదు! :** ఈ విషయంపై అఫ్గానిస్థాన్లో ఉన్న అమెరికా మాజీ రాయబారి జల్మయ్ ఖలీల్జాద్ దౌత్య పరిష్కారాన్ని కోరారు. దాడులను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తుర్కియే ప్రతినిధి బృందం త్వరలో ఇస్లామాబాద్, కాబుల్లకు వెళ్లి రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖలీల్జాద్ ఎక్స్లో మరికొన్ని విషయాలను పంచుకున్నారు."సోమవారం రాత్రి అఫ్గానిస్థాన్లోని ఖోస్త్, కునార్, పక్టికా ప్రాంతాల్లో పాక్ పలు దాడులు జరిపినట్లు వార్తలు వస్తున్నాయి. అందులో పది మంది మరణించారని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తున్నాను. పౌరులను చంపడం, యుద్ధాన్ని వల్ల సమస్యకు పరిష్కారం దొరకదు. ఓపికతో కూడిన దౌత్యమే మంచి మార్గం." అని రాసుకొచ్చారు.ఇదిలా ఉండగా సరిహద్దు వెంబడి ఉగ్రవాద చర్యలకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య కొనసాగుతోన్న చర్చల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. అంతకుముందు దాడులకు సంబంధించి ఓ సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. అఫ్గాన్పై డ్రోన్ దాడుల వెనక విదేశీ శక్తి ఉందని పాక్ అంగీకరించినట్లు, అఫ్గాన్ మీడియాను ఉటంకిస్తూ దాయాది జాతీయ మీడియా కథనాన్ని ప్రచురించింది. అయితే ఆ విదేశం పేరు మాత్రం పాక్



బయటపెట్టలేదని తెలిపింది. దానికి ముందు అఫ్గాన్ రాజధాని కాబుల్లో సంభవించిన పేలుళ్లతో దాడులు తీవ్ర రూపం దాల్చాయి.

పాకిస్థానీ తాలిబన్ ఫైటర్లకు ఆశ్రయం కల్పించేవారిపై తీవ్ర చర్యలు ఉంటాయని పాక్ హెచ్చరించిన నేపథ్యంలో ఈ పేలుళ్లు జరిగాయని కథనాలు వెలువడ్డాయి. ఇటీవల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా అది నామమాత్రమే. పాక్-అఫ్గాన్ మధ్య దీర్ఘకాలిక శాంతి ఒప్పందం కోసం వీరి మధ్య తుర్కియేలోని ఇస్తాంబుల్లో రెండోదశ చర్చలు ప్రారంభమైంది. అవి ఇంతవరకు ఒక కొలిక్కి రాలేదు.

## బిజేపీ పునాదులు కదిలిస్తా

### మమ్మల్ని ఓడించడం మీ వల్లకాదు : మమతా బెనర్జీ



కోల్కతా: భాజపా తనతో రాజకీయంగా పోరాడలేదని, తనను ఓడించడం సాధ్యం కాదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. బెంగాల్లో తనకు సవాల్ విసరాలని చూస్తే.. దేశవ్యాప్తంగా ఆ పార్టీ పునాదులను కదిలిస్తానని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' కు వ్యతిరేకంగా బన్గావ్లో నిర్వహించిన ర్యాలీలో ఈ మేరకు ప్రసంగించారు. ఎన్నికల సంఘం ఏ మాత్రం నిష్పాక్షికంగా పనిచేయడం లేదని, అది భాజపా కమిషన్గా మారిందని ఆరోపించారు.ఎస్ఐఆర్ కారణంగానే బిహార్ ఎన్నికల ఫలితాలు ఆ విధంగా వచ్చాయని, అక్కడ భాజపా ఆటను ప్రతిపక్షాలు అంచనా వేయలేకపోయాయని దీదీ తెలిపారు. ఒకవేళ అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులను తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమైతే.. భాజపా పాలిత రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. అంటే.. 'డబుల్ ఇంజిన్' సర్కారు రాష్ట్రాల్లో చొరబాటుదారులు ఉన్నట్లు ఆ పార్టీ అంగీకరిస్తోందా? అని అన్నారు.రాష్ట్రంలో మతువా మెజారిటీ ప్రాంతాల్లోని ఓటర్లు 'సీఏఏ' కింద తమను తాము విదేశీయులుగా ప్రకటించుకుంటే వెంటనే ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లు తొలగిపోతాయన్నారు. బెంగాల్లో ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా బయటకు వచ్చిన తర్వాత.. ఈసీ, భాజపా సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియను రెండు, మూడేళ్లపాటు నిర్వహిస్తే సహకరిస్తామని చెప్పారు. పశ్చిమ బెంగాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతున్న వేళ.. తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధులు ఎన్నికల సంఘం తో భేటీ కానున్నారు. అపాయింట్మెంట్ కోరుతూ పార్టీ నేత డెరెక్ ఓబ్రియన్ చేసిన విజ్ఞప్తికి ఈసీ స్పందించింది. ఈ నెల 28న ఓ అధికార ప్రతినిధి, మరో నలుగురితో కూడిన బృందం తమను కలవొచ్చని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి ఓ లేఖ రాసింది. పార్టీలతో నిర్మాణాత్మక చర్చలను తాము ఎల్లప్పుడూ స్వాగతిస్తామని పేర్కొంది.

# విదేశీ ఉగ్ర సంస్థగా ముస్లిం బ్రదర్‌హుడ్

● ఉగ్రముద్ర వేసేందుకు ట్రంప్ సర్కారు చర్యలు ● ఆంక్షల పరిధిలోకి అరబ్ ప్రపంచంలోని ఓ పురాతన ఉద్యమం
● ఆదేశాలపై సంతకం చేసిన ట్రంప్



వాషింగ్టన్ : ముస్లిం బ్రదర్హుడ్లోని కొన్ని విభాగాలను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా గుర్తించే ప్రక్రియను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించారు. ఈ సంస్థలపై చర్యలు తీసుకునేవిధంగా ఓ నివేదిక సమర్పించాలని విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు వైట్హౌస్ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే ఈ నిర్ణయంతో అరబ్ ప్రపంచంలోని పురాతన, అత్యంత ప్రభావవంతమైన ఉద్యమం ఆంక్షల పరిధిలోకి రానుంది. అంతేకాదు దీనికి సంబంధించిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఇప్పటికే అధ్యక్షుడు సంతకాలు చేశారు.

**హింసాత్మక దాడులను ప్రోత్సహిస్తోంది! :** నివేదిక అందిన 45 రోజుల్లోపు ఆ సంస్థలపై ఎలాంటి ముద్ర వేయాలనే అంశంపై మంత్రులు నిర్ణయించాల్సిందిగా ఆదేశాల్లో పేర్కొన్నారు. లెబనాన్, ఈజిప్టు, జోర్డాన్ వంటి దేశాలలోని ముస్లిం బ్రదర్హుడ్ అనుబంధ సంస్థలు ఇజ్రాయెల్, యూఎస్ భాగస్వాములపై హింసాత్మక దాడులకు మద్దతివ్వడం, ప్రోత్సహించడం వంటివి చేస్తున్నాయని ట్రంప్ పరిపాలన ఆరోపించింది. వీరు హమాస్కు మద్దతుగా ఉన్నట్లు పేర్కొంది. ముస్లిం బ్రదర్హుడ్ నెట్వర్క్పై చర్యలు తీసుకోవాలని డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించుకున్నారు. ఇది పశ్చిమాసియాలో అమెరికా ప్రయోజనాలు, మిత్ర దేశాలకు వ్యతిరేకంగా ఉగ్రవాదం, అస్థిరత ప్రచారాలకు ఆజ్యం పోస్తుందని ఫ్యాక్ట్ షీట్ పేర్కొంది. మరోవైపు ట్రంప్ పరిపాలన ఈ ముస్లిం బ్రదర్హుడ్ ఉద్యమాన్ని ఉగ్రవాద సంస్థగా గుర్తించడానికి కృషి చేస్తున్నారని విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అన్నారు. ట్రంప్ తన మొదటి పదవీకాలంలో కూడా ఇలాంటి ప్రయత్నాలే చేశారు. టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ కూడా ఇటీవల ముస్లిం బ్రదర్హుడ్పై చర్యలు తీసుకున్నారు.

ఇది రాష్ట్ర స్థాయికే పరిమితమవుతుంది. ఈ ముస్లిం బ్రదర్హుడ్ అనేది 1920లో ఈజిప్టులో స్థాపించారు. ఇస్లామిక్ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడమే దీని లక్ష్యం. అరబ్ దేశాలకు వేగంగా వ్యాపించిన ఈ సంస్థ రహస్యంగా పనిచేస్తుంది.ఇదిలా ఉండగా ముస్లిం బ్రదర్హుడ్ కార్యకలాపాలపై ఫెడరల్ దర్యాప్తు సంస్థలు ఇటీవల మరింత దృష్టి సారించాయి.

మధ్యప్రాచ్యంలో పుట్టిన ఈ సంఘం, అక్కడున్న రాజకీయ-సామాజిక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషిస్తూ వచ్చిన నేపథ్యంలో, అమెరికాలో దాని ప్రభావం ఎంతవరకు విస్తరించిందనే అంశంపై పరిశీలనలు కొనసాగుతున్నాయి. సంఘంతో అనుబంధం ఉందన్న అనుమానాలపై అమెరికాలోని కొన్ని ముస్లిం కమ్యూనిటీ సంస్థలు, విద్యా సంస్థలు, ధార్మిక కార్యకలాపాలు నిర్వహించే గ్రూపులపై ఇంటెలిజెన్స్ వర్గాలు పర్యవేక్షణను పెంచాయి.

ప్రత్యేకంగా విదేశీ నిధుల ప్రవాహం, ఆ నిధుల వినియోగం, కమ్యూనిటీ ప్రోగ్రాంల పేరుతో నిర్వహించే సమావేశాల్లో జరిగే చర్చలు వంటి అంశాలు అధికారులు పరిశీలిస్తున్నట్టు సమాచారం. అయితే స్థానిక ముస్లిం నాయకులు మాత్రం ముస్లిం బ్రదర్హుడ్తో సంబంధం ఉందనే ఆరోపణలను ఖండిస్తున్నారు. అమెరికాలో తాము చట్టబద్ధంగా, రాజ్యాంగ పరిధిలోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, ఎలాంటి అతివాద భావజాలానికి తమ సంస్థలకూ సంబంధం లేదన్నారు.

## ఆర్మీకి మతంతో సంబంధం లేదు

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



ఆర్మీ సెక్యులరిజంపై మంగళవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆలయంలోకి ప్రవేశించేందుకు తిరస్కరించిన హిందూయేతర ఆర్మీ అధికారి తొలగింపును సమర్థించింది. ఒక వ్యవస్థగా ఆర్మీ లౌకికమైందని, దాని క్రమశిక్షణ విషయంలో రాజీ పడలేమని తేల్చి చెప్పింది. ఆలయ గర్భగుడిలోకి ప్రవేశించేందుకు ఒక మత వర్గానికి చెందిన ఆర్మీ అధికారి శామ్యూల్ కమలేశన్ నిరాకరించారు. ఉన్నతాధికారి ఆదేశాలను ధిక్కరిస్తూ.. అది తన మత స్వేచ్ఛను ఉల్లంఘించడమే అవుతుందని వాదించారు. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు.. సైనిక క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు కమలేశన్ను విధుల నుంచి తొలగించారు. తనపై తీసుకున్న చర్యలను ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఆర్మీ నిర్ణయాన్ని మే నెలలో దిల్లీ హైకోర్టు సమర్థించింది. ఇది పూర్తిగా క్రమశిక్షణారాహిత్యమైన చర్య అని తన తీర్పులో పేర్కొంది.దాంతో ఆయన సుప్రీంకోర్టు ను ఆశ్రయించారు. అయితే అక్కడ కూడా చుక్కెదురైంది. ఈ తీర్పు సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. "ఆయన ఎలాంటి సందేశం పంపుతున్నారు..? ఇది పూర్తిగా క్రమశిక్షణారాహిత్యం. ఒకసారి ఆర్మీ యూనిఫాం ధరించాక వ్యక్తిగత అభిప్రాయాలు, విశ్వాసాలకు తావుండకూడదు. ఆ వ్యక్తి అత్యుత్తమంగా విధులు నిర్వర్తించే అధికారే అయ్యుండొచ్చు.. ఉన్నతాధికారుల ఆదేశాలను ధిక్కరించేటువంటి దుందుడుకు స్వభావం ఆర్మీకి సరిపోదు" అని కోర్టు పేర్కొంది.ఈ కేసు విచారణ సందర్భంగా కమలేశన్ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. "ఒకేఒక్క ఉల్లంఘనకే ఆయన్ను తొలగించారు.

హోలీ, దీపావళి వంటి పండగల్లో పాల్గొని ఇతర మతాల వ్యక్తులతో గౌరవంగా వ్యవహరిస్తుంటారు. అన్ని రెజిమెంటల్ కేంద్ర కార్యాలయాల్లో సర్వ ధర్మస్థలం (అన్ని మతాలకు చిహ్నమైన నిర్మాణం) ఉంటుంది. అలాగాకుండా పంజాబ్ లోని మమున్లో గురుద్వారా, ఆలయం మాత్రమే ఉన్నాయి. అధికారులు ఇచ్చిన ఆదేశాల్లో గర్భగుడిలోకి ప్రవేశించడానికి మాత్రమే ఆయన నిరాకరించారు. ఆయన దుందుడుకు స్వభావం ఉన్న వ్యక్తి కాదు. ఆర్మీలో చేరడం వల్ల తన మతపరమైన గుర్తింపును కోల్పోయారు. ఆయన గుడి, గురుద్వారాలోకి వెళ్లారు కానీ.. పూజ చేయమన్నప్పుడే ఆగిపోయారు. ఆ మాత్రం స్వేచ్ఛను రాజ్యాంగం ఇచ్చింది" అని కోర్టుకు వెల్లడించారు. అయితే ఈ వాదనతో కోర్టు అంగీకరించలేదు.

ఇంకెంతకాలం ఈ ఉత్కంఠ

## నేను ఉండాలా? దిగిపోవాలా?

● ఒక నిర్ణయం తీసుకోండి
● కాంగ్రెస్ అధిష్ఠానానికి కర్నాటక సిద్ధూ సూచన



బెంగళూరు: కర్ణాటక లో కొంతకాలంగా సీఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి. నవంబర్లో ఆ మార్పు ఉండొచ్చన్న వార్తలు.. ఈ నెల ముగింపునకు వచ్చినా ఆగడం లేదు. ఎడతెగకుండా వస్తోన్న ఊహాగానాలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి స్పందించారు. ఆ వార్తలకు శుభం కార్డు వేసేలా కాంగ్రెస్ అధిష్ఠానం ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు.2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. నవంబర్ 20తో ఆ రెండున్నరేళ్ల గడువు ముగిసింది. దాంతో కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. ఐదేళ్లూ సిద్ధరామయ్యే సీఎంగా కొనసాగుతారని ఒకవైపు డీకే చెప్తున్నా.. మరోవైపు సీఎం పదవిపై ఆశను పరోక్షంగా వ్యక్తంచేస్తున్నారు. కర్ణాటక రాజకీయాల్లో మరికొన్ని రోజుల్లో కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయని ఇంకోవైపు విపక్ష నేతలు జోస్యం చెప్తున్నారు. "కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా తీవ్ర గందరగోళంలో ఉంది. మరికొన్ని నెలల్లో అనూహ్య పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు దారితీయవచ్చు" అని కేంద్ర మంత్రి కుమారస్వామి వ్యా?్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సిద్ధూ స్పందన వచ్చింది.

# సేఫ్ జోన్‌కు తరలుతున్న మావోయిస్టులు

● కర్రెగుట్టలపై మొట్టమొదటి సిఆర్పిఎఫ్ బేస్ క్యాంప్ ఏర్పాటు
● తుపాకుల మోతతో దద్దరిల్లితున్న దండకారణ్యం ● పైచేయి సాధించిన భద్రతా బలగాలు ● వరుస ఎన్ కౌంటర్‌లతో ఎరుపెక్కిన కీకారణ్యం ● ఆయుధాలు సందడిచేసి ఇప్పుడు ప్రకృతి కాముకులకు విడిది గా మారుతున్న వైనం



చత్తీస్ఘడ్ : తుపాకుల మోతతో దద్దరిల్లిన దండకారణ్యంలో ఎట్టకేలకు భద్రతా బలగాలు పైచేయి సాధించాయి. వరుస ఎన్కౌంటర్లతో ఎరుపెక్కిన కర్రెగుట్టలపై మొట్టమొదటి సిఆర్పిఎఫ్ బేస్ క్యాంప్ ఏర్పాటయింది. మావోయిస్టుల సేఫ్ జోన్ ఇకమీదట సామాన్యులకు ఆటవిడుపు అవ్వబోతుందా..? ఆయుధాలు సందడిచేసిన ఆ కీకారణ్యం ఇప్పుడు ప్రకృతి కాముకులకు విడిది కాబోతుందా..? వరుస ఎన్కౌంటర్లు, లొంగుబాటు లతో ఉక్కిరిబిక్కిరవుతున్న మావోయిస్టులకు కర్రెగుట్టలు

**చేజారిపోవడం మరింత నష్టమేనా..?**

తెలంగాణ – ఛత్తీస్గఢ్ సరిహద్దులో మొన్నటి వరకు మావోయిస్టులకు ఏకైక సేఫ్ జోన్ కర్రెగుట్టలు.. ఆపరేషన్ ఖగార్ లో బాగంగా ఛత్తీస్గఢ్లోని అబూస్మడ్ను హస్తగతం చేసుకున్న భద్రతా బలగాలు, ఆ తర్వాత ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ లో బాగంగా కర్రెగుట్ట లను స్వంతం చేసుకున్నాయి. కర్రెగుట్టలపై తుపాకుల ఎక్కుపెట్టిన కేంద్ర భద్రతా బలగాలు దాదాపు రెండు నెలల పాటు జల్లెడ పట్టాయి. కేంద్ర భద్రతా బలగాలు, ఛత్తీస్గఢ్ పోలీసులు ఎట్టకేలకు ఇక్కడ పైచేయి సాధించి హస్తగతం చేసుకున్నాయి. నింగి నేల నుండి తుపాకులు గుళ్ళ వర్షం కురిపించిన భద్రతా బలగాలు మావోయిస్టుల బంకర్లను పూర్తిగా ధ్వంసం చేశారు. కర్రెగుట్టలపై పోలీస్ జెండా ఎగురవేసారు..తెలంగాణ, ఛత్తీస్గఢ్ రెండు రాష్ట్రాల మధ్య మావోయిస్టులకు పెట్టని కోటగా నిలిచిన అతిపెద్ద సేఫ్ జోన్ కర్రెగుట్టలను పూర్తిగా ఇప్పుడు భద్రతా బలగాలు వారి హస్తగతం చేసుకున్నాయి. ఏకంగా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్ ఏర్పాటు చేశారు. తెలంగాణ సరిహద్దు వాజేడు మండలం మొరుమూరు వద్ద -39 వ బెటాలియన్ బేస్ క్యాంప్ ను సిఆర్పిఎఫ్ ఐజీ త్రివిక్రమ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పచ్చని అడవుల్లో తుపాకులు కవాతు చేశాయి. సిఆర్పిఎఫ్ బలగాలు ఈ ప్రాంత గిరిజనులను హక్కున చేసుకుని మచ్చిక చేసుకునే ప్రయత్నాలు చేశారు. వారి అభివృద్ధికి కావలసిన అన్ని వసతులు కల్పిస్తామన్నారు.సిఆర్పిఎఫ్ 39వ బెటాలియన్ క్యాంపు ప్రారంభించిన ఐజీ త్రివిక్రమ్ ఈ ప్రాంతాన్ని సేఫ్ ప్లేస్ గా తీర్చిదిద్దుతామన్నారు. కర్రెగుట్టల పైకి రోడ్ వే ఏర్పాటు చేసి, ఇక్కడ ప్రజలు స్వేచ్ఛగా తిరిగే విధంగా ప్రశాంత వాతావరణం కల్పిస్తామని ప్రకటించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని ప్రకటించారు.బ్లాక్ ఫారెస్ట్ ఆపరేషన్ లో భాగంగా కర్రెగుట్టలను హస్తగతం చేసుకున్న కేంద్ర బలగాలు ఇక్కడ ప్రశాంత వాతావరణం కల్పించబోతున్నాయా..? అడుగు తీసి అడిగేస్తే బాంబుల మోతతో దద్దరిల్లిన కర్రెగుట్టలు సామాన్యులు తిరగడానికి ఎంతవరకు సేఫ్..! మరి ఈ గుట్టల చుట్టూ అమర్చిన మందు పాతరలు పూర్తిగా నిర్వీర్యం చేశారా..? ఆయుధాలు సందడి చేర్చిన చోట, ఇప్పుడు ఎలాంటి సౌకర్యాలు కల్పించబోతున్నారు..? కాకులు తిరగని ఈ కారడవిలో ఇప్పటికైనా కాల్పుల మోత ఆగనుందా..? అన్నదీ ఇప్పుడ హాట్ టాపిక్గా మారింది. చూడాలి మరీ దండకారణ్యం ఎలాంటి పరిస్థితులు నెలకొంటాయో..!

## గ్యాస్ ఛాంబర్‌లా మారిపోయిన ఢిల్లీ..

న్యూఢిల్లీ : ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుతోంది. ప్రతి వింటర్ సీజన్ వచ్చినప్పుడల్లా హస్తిన ప్రజలు గాలిలో కలిసిపోయే పొగమంచు, పేలవ నాణ్యత గల వాయువులు, వాహనాల పొగలు, విషవాయువులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పీల్చే గాలిలో ఆక్సిజన్ తగ్గిపోగా పీఎం స్థాయిలు అత్యంత ప్రమాదకరస్థాయికి చేరడంతో.ప్రజలు శ్వాసకోశ సమస్యలు,అలర్జీలు,కళ్ల మండుట వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వం కాలుష్య నియంత్రణలో విఫలమైందంటూ.ప్రజల నిరసనల దృష్ట్యా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ కంపెనీలు తమ ఉద్యోగుల్లో కనీసం 50 శాతం మందిని వర్క్ ఫ్రమ్ హోమ్ చేయించాలని ఢిల్లీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వర్క్ ఫ్రమ్ హోమ్ను తప్పనిసరిగా అమలు చేయాలని ప్రైవేట్ కంపెనీలకు స్పష్టంగా చెప్పింది.



నేహా చౌదరి -
“ప్రతి రోజు ఒక కొత్త పేజీబి గుర్తుంచుకోదగినది రాయండి.”



విక్రమ్ యాదవ్ -
“ధైర్యం అంటే భయం లేకపోవడం కాదుఅది ఉన్నప్పటికీ ముందుకు నడవడం.”

# టెక్నాలజీతో వన్యప్రాణి సంరక్షణ

- టైగర్ సేఫ్టీ అండ్ మానిటరింగ్ సెల్ ప్రారంభించడం హర్షణీయం
- తెలంగాణ దేశానికి ఆదర్శం
- అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : టెక్నాలజీని ఉపయోగించి వన్యప్రాణి సంరక్షణ చేయడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రంలో వన్యప్రాణి భద్రతా టీం చేస్తున్న పనిని ఆమె అభినందించారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలోని తన చాంబర్ లో... దేశంలోనే మొదటిసారి ఇలాంటి టైగర్ ప్రొటెక్షన్ సెల్ ను ఆమె ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ అంశాన్ని నవంబర్ 28న ఐసీసీసీ, హైదరాబాద్‌లో జరుగబోయే తెలంగాణ రైజింగ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేస్తానని మంత్రి ఫారెస్టు ఉన్నతాధికారులకు హామీనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... అటవీ, జూ శాఖల అధికారులు, సిబ్బంది వన్యప్రాణి రక్షణ కోసం ఇంకా ఎక్కువ నిబద్ధతతో పనిచేయాలని ఆమె ప్రోత్సహించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో, వన్యప్రాణుల భద్రతకు, ప్రజల రక్షణకు కొత్తగా హైటెక్ టైగర్ మానిటరింగ్ సెల్ మరియు కమాండ్ హబ్ ఏర్పాటయిందని మంత్రి వివరించారు. ఈ పరిణామంతో పులుల సంచారం, టైగర్ రిజర్వులను తక్షణమే పర్యవేక్షించవచ్చని తెలిపారు. హైదరాబాదులోని స్టేట్ కమాండ్ సెంటర్‌కు, మన్ననూరు (అమ్రాబాద్ టైగర్ రిజర్వ్), మంచిర్యాల (కవల్ టైగర్ రిజర్వ్)లోని కొత్త రీజినల్ సెంటర్లు జత చేసినట్టు అధికారులు మంత్రికి తెలిపారు. పులుల కదలికలను 24 గంటలూ పర్యవేక్షించేందుకు సీసీటీవీలు, కెమెరా ట్రాప్స్, జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థలను ఉపయోగిస్తున్నామని మంత్రి చెప్పారు. దీంతో వేటగాళ్ల ప్రవేశం లేదా అక్రమ కార్యకలాపాలను వెంటనే గుర్తించి అడ్డుకోవచ్చని వివరించారు. దాంతోపాటు, అటవీ ప్రాంతాల పక్కన నివసించే ప్రజల రక్షణ కూడా ఈ వ్యవస్థతో మరింత బలపడుతుందని తెలిపారు. పులి గ్రామాలకు చేరువైనప్పుడు వెంటనే అలర్ట్ వచ్చి, బృందాలు త్వరగా స్పందించి ప్రమాదాన్ని నివారించగలవని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ప్రతి రోజూ సాయంత్రం 5:30లోపు ఫీల్డ్ ఆఫీసర్లు తమ నివేదికలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని సమావేశంలో మంత్రికి అధికారులు వివరించారు. దాంతో ప్రభుత్వం ప్రతిరోజూ పక్కా సమాచారం పొందుతూ వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. డేటాను పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి పూర్తి పారదర్శకతను పాటిస్తున్నామని చెప్పారు. టెక్నాలజీతో వన్యప్రాణి సంరక్షణ మరింత బలపడుతున్నదని గుర్తు చేశారు. ఈ కొత్త టైగర్ మానిటరింగ్ సెల్ అటవులను మరింత సురక్షితం చేస్తుందని, సిబ్బందికి మద్దతు ఇస్తుందని, రాష్ట్రంలో వన్యప్రాణుల భవిష్యత్తును కాపాడుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, వైల్డ్‌లైఫ్ చీఫ్ వార్డెన్ ఎలు సింగ్ మేరు, డైరెక్టర్ సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని డబుల్ బెడ్‌రూమ్‌లు

- వేములవాడలో కూలిన డబుల్ బెడ్‌రూమ్ ఫ్లోర్
- కూలిపోవడంపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీనివాస్

హైదరాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను పరిశీలిస్తుండగా ఫ్లోర్ ఒక్కసారిగా కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కేసీఆర్ హయాంలో చేపట్టిన నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించిందని తాము చాలాసార్లు చెప్పామన్నారు. గతంలో అనేక ఆందోళనలు చేశామని.. ఈరోజు పరిశీలిస్తుండగా బేస్ కూలిపోవడం దానికి నిదర్శనం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాణ్యత లేని కట్టడాలు నిర్మించిందని.. కమిషన్ల కోసం నాసిరకంగా నిర్మాణాలు చేపట్టడం ద్వారా అక్రమార్జనకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని.. ఇప్పుడు డబుల్ బెడ్‌రూమ్ బేస్‌మెంట్ కూలిపోయిందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలనకు వెళ్లగా.. నిలబడిన ఫ్లోర్ కూలిపోయిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఈ నిర్మాణాలను తొలగించి.. నూతన కట్టడాల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో నాసిరకం కట్టడాలు కట్టి అడ్డగోలుగా సంపాదించారన్నారు. వారి పాలన డబ్బు దోచుకోవడం కోసమే జరిగిందని.. ప్రజలపై ప్రేమ ఏ మాత్రం లేదన్నారు. గతంలో తాము చేసిన ఆరోపణలు నేడు నిజమయ్యాయని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. అంతేగాక.. కేటీఆర్ సోదరి కవిత స్వయంగా తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ కాలేదని.. కేవలం కేటీఆర్, హరీష్ రావు, కేసీఆర్ ఇళ్ళు మాత్రమే బంగారం అయ్యాయని వ్యాఖ్యానించిన విషయాన్నియ ఆయన ప్రస్తావించారు. కవిత వెళ్లిన ప్రతి చోట అవే ఆరోపణలు చేస్తున్నారని.. వేములవాడలో కూలిపోయిన వాటిపై కవిత స్పందిస్తారని భావిస్తున్నానన్నారు. గత ప్రభుత్వంలో కట్టిన ప్రాజెక్టులు ఇంకెన్ని కూలుతాయో చూడాలన్నారు. రాజన్న ఆలయాన్ని రూ. 150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

# కేంద్రపాలిత ప్రాంతంగా హైదరాబాద్..

- సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం..
- ఖండించిన బీజేపీ పార్టీ రాష్ట్ర శాఖ

హైదరాబాద్ః తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా హాట్ టాపిక్ మాత్రం హైదరాబాదే..! తెలంగాణ ఏర్పాటు సందర్భం నుంచి రెగ్యులర్‌గా వినిపించే ప్రచారం.. యూనియన్ టెరిటరీ అంటే కేంద్రపాలిత ప్రాంతంగా హైదరాబాద్. ఇప్పుడు మళ్లీ సోషల్ మీడియా వేదికగా ఈ ప్రచారం జరగుతోంది. దీనిపై కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ రాష్ట్ర శాఖ తీవ్రంగా ఖండించింది. కొంతమంది కుట్రపూరితంగా కావాలని హైదరాబాద్‌పై దుష్ప్రచారాని ఒడిగట్టారని, కేంద్ర ప్రభుత్వానికి అలాంటి ఉద్దేశమే లేదని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ అన్నారు. ఈ ప్రచారం వెనక కాంగ్రెస్ పార్టీ ఉందని అనుమానం వ్యక్తం చేసిన వీరేందర్ గౌడ్.. ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడంతో దేశంలో అలజడి సృష్టించేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. కేంద్రపాలిత ప్రాంతంగా హైదరాబాద్ అనే ప్రచారం పూర్తి అవాస్తవమని వీరేందర్ గౌడ్ కొట్టిపారేశారు. హైదరాబాద్ యూటీ అంటూ గతంలోనూ పలుమార్లు ప్రచారం జరిగింది. తెలంగాణ ఏర్పాటు టైంలో హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతంగా చేయాలని పలువురు డిమాండ్ చేశారు. యూటీ చేస్తారన్న ప్రచారం సాగింది. ఆ తర్వాత తొమ్మిదేళ్ల తర్వాత 2023 ఎన్నికల సమయంలోనూ హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారని రూమర్స్ చక్కర్లు కొట్టాయి. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం ప్రచారం చేస్తున్నాయని బీజేపీ ఖండించింది. పార్లమెంట్ లో అలాంటి ప్రతిపాదనే లేదని కేంద్రం సమాధానం కూడా ఇచ్చింది. ప్రస్తుతం అనేక ఊహాగానాలతో యూటీ ప్రచారాన్ని తీసుకొచ్చారు. కొందరూ రాజకీయ కోణంలో చూస్తే మరికొందరు సెకెండ్ క్యాపిటల్ పర్పస్ అంటూ ఎవరికి నచ్చింది వారు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. శీతాకాలం వచ్చిందంటే ఢిల్లీలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుంది. ఇలాంటి వింటర్ సీజన్ లో ప్రధాని, కేంద్రమంత్రులు హైదరాబాద్ లాంటి ప్రాంతంలో ఉంటారని అందుకే కేంద్రం యూటీ చేస్తుందన్న ఫేక్ ప్రచారం సాగుతోంది. మరోవైపు హైదరాబాద్ మహానగరంగా రోజురోజుకు విస్తరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో లేటెస్ట్ గా శివారు మున్సిపాలిటీలు



జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో రాష్ట్ర జనాభాలో దాదాపు సగం హైదరాబాద్ లోనే ఉండనుంది. ఓఆర్ఆర్ అవతల ఇండస్ట్రీయల్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇలాంటి టైంలో యూటీ అంటూ తప్పుడు ప్రచారం సాగుతోంది. బీజేపీ పార్టీ ఖండించడం తో పాటు హైదరాబాద్ ఎప్పటికే తెలంగాణలో భాగమేనని స్టేట్ మెంట్ ఇచ్చింది.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు నమ్మక ద్రోహం చేసింది

- బీసీలు ఓటు ద్వారానే కాంగ్రెస్, బిజెపిలకు తగిన బుద్ధి చెబుతారు
- రాజ్యాంగ సవరణకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలే బాధ్యత వహించాలి
- బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి. రాజారాం యాదవ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి విమర్శించారు. హైదరాబాద్ అసెంబ్లీ గన్ పార్క్ వద్ద బీసీ జనసభ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మరోసారి రిజర్వేషన్ల విషయంలో బీసీలకు నమ్మకద్రోహం చేసిందని మధుసూదనాచారి ఆరోపించారు. కులగణన మొదలుకొని 42 శాతం బీసీల రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టేంత వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎక్కడా చిత్తశుద్ధి లేదని అన్నారు. అందుకే కోర్టులు కొట్టేసే పరిస్థితి వచ్చిందని గుర్తు చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ మరోసారి బీసీల గొంతు కోసి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైందని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి.రాజారామ్ యాదవ్ ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం ఇష్టం లేదని, అందుకే అసెంబ్లీలో బిల్లు పేరుతో, జీవోల పేరుతో గందరగోళం సృష్టించి, చివరికి కోర్టులు కొట్టేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించాలని ఆయన విమర్శించారు. ఢిల్లీలో జంతర్మంతర్ దగ్గర ధర్నా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రపతి దగ్గరికి అఖిలపక్షాన్ని ఎందుకు తీసుకువెళ్లలేదని ఆయన ప్రశ్నించారు. బీసీల 42% రిజర్వేషన్ రక్షణ కోసం రాజ్యాంగ సవరణ చేయాల్సిన బాధ్యత బిజెపి కాంగ్రెస్ పార్టీలదేనని, రాబోయే పార్లమెంటు సమావేశంలో బీసీల 42% రిజర్వేషన్ల రక్షణ కోసం రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా స్థానిక ఎన్నికలకు వెళితే.. రాష్ట్రాన్ని స్తంభింప చేస్తామని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ విజిఆర్ నారగోని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి ఏ పార్టీతో బీసీలకు అర్థం అయిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్, బీసీ జనసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కాటమ నరసింహ యాదవ్, బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర పటేల్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, అఖిల భారతీయ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ యాదవ్, ఓయూ బిసి విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్, నూకల మధు యాదవ్, భారీ అశోక్ యాదవ్, లింగం యాదవ్, చిరంజీవి యాదవ్, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి రాజు యాదవ్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన బీసీ జనసభ నాయకులు నారోజు రత్నాచారి, చిరంజీవి యాదవ్, భువనగిరి నాయకులు అయోధ్య యాదవ్, పుట్ట విరేష్ యాదవ్, కొమ్ము శ్రీనివాస్ యాదవ్ తదితర నాయకులు హాజరయ్యారు.

# ఈశాన్య రాష్ట్రాల పురోగతిలో భాగస్వామ్యం

- కీలక రంగాల్లో కలసి పని చేసేలా కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్
- “తెలంగాణ - నార్త్ ఈస్ట్ కనెక్ట్(ఫేజ్ -2)” ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆశాజనక వృద్ధి కేంద్రాలుగా మారుతున్న ఈశాన్య రాష్ట్రాల పురోగతిలో భాగస్వామ్యం అయ్యేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. డిజిటల్ కనెక్టివిటీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, లైఫ్ సైన్సెస్, బయో ఇన్నోవేషన్, రూరల్ గ్రోత్ తదితర రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యానికి సమగ్ర రోడ్ మ్యాప్ ను రూపొందిస్తామన్నారు. మంగళవారం రాజ్ భవన్ లో నిర్వహించిన “తెలంగాణ – నార్త్ ఈస్ట్ కనెక్ట్(ఫేజ్ –2)” ప్రారంభోత్సవంలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రాంతం, రాష్ట్రంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ అక్కున చేర్చుకునే గొప్ప మనస్సు తెలంగాణ ప్రజలది అని వివరించారు. కనెక్టివిటీ, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి సవాళ్లను సైతం అధిగమించి డిజిటల్ అక్షరాస్యత, ఐటీ స్కిల్లింగ్, ఫిన్ టెక్, డిజిటల్ సర్వీస్ లను ఈశాన్య రాష్ట్రాలు అందిపుచ్చుకుంటున్నాయన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, భావితరాల అవసరాలకు అనుగుణంగా నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ఆ దిశగా రేపటి తెలంగాణ కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ యూనివర్సిటీ, ఏఐ సిటీ, దేశంలోనే తొలి ఏఐ ఆధారిత డేటా ఎక్స్ఛేంజ్, ఏఐ ఇంటిగ్రేటెడ్ అకడమిక్ కరిక్యులం... కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ హబ్ గా మార్చుతాయన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో స్టార్టప్ లను ప్రోత్సహించేందుకు టీ హబ్ తరహాలోనే “వన్ బయో” పేరిట ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. 2047 నాటికి “భారత్” సూపర్ పవర్ గా మారాలంటే దేశంలోని ప్రతి ప్రాంతం ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కలిసి ఎదగాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమన్నారు. రాబోయే రోజుల్లో నార్త్ ఈస్ట్ తెలంగాణ టెక్ కారిడార్, జాయింట్ ఇన్నోవేషన్ ల్యాబ్స్, బయో ఇంక్యుబేటర్స్ క్రియేటివ్ టెక్ స్టూడియోలు, గ్రీన్ ఎనర్జీ కొలాబరేషన్స్ తదితర అంశాల్లో ఈశాన్య రాష్ట్రాలతో కలిసి పనిచేస్తామన్నారు.

# పౌల్ట్రీ రంగాన్ని ఉపాధి కల్పించే వనరుగా చూస్తున్నాం

- ఈ రంగం కేవలం వ్యాపారంగా కాకుండా దేశ ఆరోగ్యానికి ఒక మూలస్తంభం
- పోషకాహార లోపంపై పోరాటంలో పౌల్ట్రీ పరిశ్రమ కీలకం
- పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పౌల్ట్రీ రంగాన్ని ఉపాధి కల్పించే వనరుగా చూస్తున్నామని పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని హెచ్ఐసీసీ నోవాటల్ జరిగిన 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో %-% 2025 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ ఎక్స్‌పో కార్యక్రమంలో సుమారు 50 దేశాల నుండి 500 పైగా ప్రతినిధులు పాల్గొని 3 రోజులపాటు పౌల్ట్రీ రంగం అభివృద్ధి పై ఈ ఎక్స్‌పో ప్రధాన చర్చ చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారి పై తీసిన ప్రత్యేక వీడియో ను పౌల్ట్రీ ఇండియా ప్రతినిధులు విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ17వ “పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో – 2025”ను ప్రారంభించడానికి ఈ రోజు ఇక్కడకు రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలంగాణ పౌల్ట్రీ రంగం ఎంతో క్రమబద్ధమైన మార్పును సంతరించుకుందని చెప్పడానికి నేను గర్వపడుతున్నానన్నారు. నేడు ఇది శాస్త్రీయంగా అభివృద్ధి చెందిన పరిశ్రమగా మారి, మన ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం పౌల్ట్రీ పరిశ్రమ మన రాష్ట్ర %+ణూ%కి సుమారు రూ. 22,938 కోట్లు సమకూరుస్తోందని, మన దేశంలో గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం 3వ స్థానం మరియు బ్రాయిలర్ కోళ్ల ఉత్పత్తిలో 5వ స్థానంలో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసారు. మన రాష్ట్రంలో ప్రతిరోజూ 5.07 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయని పేదరికం మరియు పోషకాహార లోపంపై పోరాటంలో ఈ పరిశ్రమ మనకు అత్యంత శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగాడుతుందన్నారు. ప్రజల్లో ప్రోటీన్ వినియోగాన్ని పెంచడానికి మేము చేస్తున్న ప్రయత్నాలు సఫలమవుతున్నాయని పేర్కొన్నారు. జాతీయ సగటు గుడ్ల వినియోగం 81 ఉంటే, తెలంగాణలో తలసరి గుడ్ల వినియోగం 120 గా ఉందని, అలాగే జాతీయ సగటు చికెన్ వినియోగం 5.2 కిలోలు ఉంటే, తెలంగాణ లో చికెన్ వినియోగం 10.8 కిలోలుగా ఉందని తెలియచేసారు. ఉత్పత్తి ఎంత ముఖ్యమో, రక్షణ కూడా అంతే ముఖ్యమని పౌల్ట్రీ వ్యాధులను నివారించడానికి మరియు నియంత్రించడానికి పశుసంవర్ధక శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి శిక్షణ ఇచ్చి, రాష్ట్రవ్యాప్తంగా 1,300 రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశామని, ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా (బర్డ్ ఫ్లూ) వంటి అంటువ్యాధులు రాకుండా ఈ బృందాలు పర్యవేక్షిస్తున్నాయన్నారు. గ్రామీణ పేద కుటుంబాలకు పెరటి కోళ్ళ పెంపకం ఒక ముఖ్యమైన ఆదాయ వనరు అని మా ప్రభుత్వం గుర్తించి రాజశ్రీ, గ్రామప్రియ, వనరాజ మరియు రెయిన్‌బో రూస్టర్ వంటి మెరుగైన రకాలను పెంచడాన్ని మేము ప్రోత్సహిస్తున్నామని, అంతేకాకుండా భారత ప్రభుత్వ పథకాలైన నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ సహకారంతో, పోషకాహార భద్రత మరియు అదనపు ఆదాయం కల్పించేందుకు లబ్ధిదారులకు ఈ కోళ్లను తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ రంగాన్ని భారీ ఉపాధి కల్పించే వనరుగా చూస్తున్నామని, ఈ రంగాన్ని కేవలం వ్యాపారంగా మాత్రమే కాకుండా, మన దేశ ఆరోగ్యానికి ఒక మూలస్తంభంగా మార్చడానికి చూస్తున్నామని ఈ రంగంలో ఉన్న వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ ఇండియా అధ్యక్షులు ఉదయ్ సింగ్ బయస్, వివిధ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు

# నవంబర్ 25 బీసీలకు చీకటి రోజు, బిసిలకు విద్రోహ దినం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కొండ నాలుకకు మందు పెడితే ఉన్న నాలిక ఊడినట్టు, 42 శాతం రిజర్వేషన్లు ఏమోగానీ, గత పంచాయతీ ఎన్నికల కన్నా ఇప్పుడు జరిగే పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన తప్పుడు విధానం వల్ల బీసీలకు రిజర్వు కావలసిన వందలాది సర్పంచ్ స్థానాలను జనరల్ స్థానాలకు మళ్లించి బీసీలు సర్పంచులు కాకుండా కుట్ర చేశారని బీసీ జేఏసి చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. బీసీ జేఏసీ ఏర్పాటుచేసిన సమావేశంలో 40 కుల సంఘాలు 30 బీసీ సంఘాల నేతలతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 12 760 గ్రామ పంచాయతీలకు గాను 42% ప్రభుత్వం అమలు చేస్తే 5 300 పైగా గ్రామపంచాయతీలు బీసీలకు రిజర్వేషన్ పొందే వారిని, ఇప్పుడు 18% రిజర్వేషన్ అమలు చేయడం మూలంగా బీసీలకు కేవలం 2500 సీట్లు మాత్రమే రిజర్వ్ చేశారని, గత 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల కంటే ప్రస్తుతం 2025 లో జరిగే ఎన్నికలలో 600 సీట్లను తగ్గించి మూలి గే నక్క మీద తాటిపండు పడ్డట్టు 42% రిజర్వేషన్లు అమలుగాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రల వల్ల 46% జీవో తీసుకొచ్చి కూడా పూర్తిగా అమలు చేయలేదు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్ కర్నూల్ జిల్లా

Gazette No. /63/2025
ఫైల్ నెం. G2/1578/2025 తేదీ.24-11-2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6
ప్రాథమిక ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా **అచ్చంపేట్** మండలములోని **బొల్గాట్‌పల్లి** గ్రామము వద్ద **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము బొల్గాట్‌పల్లి** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.21.34** గుంటలు/సెంట్లు ప్రజా ప్రయోజనార్థం అనగా **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్** నిర్మాణ నిమిత్తము సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము సేకరించవలసిన అవసరం ఉన్నదని **ప్రత్యేక ఉపకలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి. యూనిట్-1** నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.॥లు **21.34** గు॥ భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము భూసేకరణ ద్వారా సేకరంచుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూములు వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము: **బొల్గాట్‌పల్లి** మండలం: **అచ్చంపేట్** జిల్లా: **నాగర్‌కర్నూల్**

| క్ర సం ఖ్య | సర్వే నెం. ఎ స్. డి. నెం. | పట్టా ఇనాం మొ॥ | భూ వర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుం.లు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణాలు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 72 | పట్టా | మెట్ట | 1.27 | కాట్రావత్ గిల్లు తండ్రి సోంలా (0.34)<br>కాట్రావత్ లక్ష్మి భర్త గిల్లు (0.33) | 73 | 40/1 | 40/1 | 37 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 70 | పట్టా | మెట్ట | 1.06 | కాట్రావత్ బద్రు తండ్రి లోక్య (1.06) | 76 | 72 | 70 | 74 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 70 | పట్టా | మెట్ట | 1.29 | వశ్య తండ్రి లోక్య (0.14)<br>హర్య తండ్రి సూర్య (0.14)<br>సేవ్య తండ్రి సంగడ (0.14)<br>కె. లచ్చు తండ్రి దీప్ల (0.14)<br>వెంకట్రాం తండ్రి చంద్రు (0.13)<br>కాట్రావత్ బద్రు తండ్రి లోక్య<br>కాట్రావత్ లోక్య తండ్రి సోంలా | 69 | 40/1 | 40/1 | 71 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 69 | పట్టా | మెట్ట | 1.16 | వరికుప్పల శ్రీనివాసులు తండ్రి జంగయ్య (0.03)<br>కాట్రావత్ హర్య తండ్రి సూర్య (0.05)<br>కాట్రావత్ రాందాస్ తండ్రి లోక్య(0.05)<br>కాట్రావత్ సూర్య తండ్రి సంగడ (0.04)<br>కాట్రావత్ హన్మంతు తండ్రి దీప్లా (0.04)<br>కాట్రావత్ సేవ్య తండ్రి సంగడ (0.04)<br>కాట్రావత్ దశరథం తండ్రి సంగడ (0.04)<br>కాట్రావత్ దేవా తండ్రి లోక్య (0.04)<br>కాట్రావత్ శంకర్ తండ్రి లోక్య (0.04)<br>కాట్రావత్ వస్య తండ్రి లోక్య (0.04)<br>కాట్రావత్ కేళి భర్త బీక్య (0.04)<br>కాట్రావత్ వెంకట్రాం తండ్రి చంద్రు (0.04)<br>కాట్రావత్ లక్ష్మణ్ తండ్రి దీప్లా (0.04)<br>కాలువ (0.03)<br>కె. జగ్య తండ్రి కె. హర్య<br>కాట్రావత్ పార్వతి భర్త హన్మంతు | 81 | 70 | 40/1 | 76 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 68 | పట్టా | మెట్ట | 2.19 | కట్రావత్ పాండు తండ్రి శక్రు (0.24)<br>కట్రావత్ వెంకట్రాం తండ్రి శక్రు (0.23)<br>కాట్రావత్ హర్య తండ్రి సూర్య (0.20)<br>వరికుప్పల శ్రీనివాసులు తండ్రి జంగయ్య (0.32)<br>కె. జగ్య తండ్రి హర్య<br>కాట్రావత్ పార్వతి భర్త హన్మంతు<br>కట్రావత్ రాందాసు తండ్రి లోక్య<br>కట్రావత్ వస్య తండ్రి లోక్య<br>కట్రావత్ శంకర్ తండ్రి లోక్య<br>కట్రావత్ దేవా తండ్రి లోక్య<br>కట్రావత్ సేవ్య తండ్రి సంగడ<br>కట్రావత్ సూర్య తండ్రి సంగడ<br>కట్రావత్ దశరథం తండ్రి శక్రు<br>కట్రావత్ శారద భర్త పాండు<br>కట్రావత్ శంకర్ తండ్రి బిచ్య<br>కట్రావత్ గోపాల్ తండ్రి శక్రు<br>ముడావత్ లచ్య తండ్రి బద్యా | 82 | 69 | 91/1 | 81 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 91/1 | పట్టా | మెట్ట | 0.21 | కాట్రావత్ జుమాని భర్త పూల్య (0.09)<br>డొంకరోడ్ (0.12)<br>నేనావత్ సీతా భర్త సోంలా<br>బోడ చంద్రయ్య తండ్రి పెద్ద కాశన్న<br>పీర్ల వెంకటయ్య తండ్రి సాయిలు<br>వి. రాజ్యలక్ష్మి భర్త వెంకటేశం<br>కాట్రావత్ వెంకట్రాం తండ్రి సేవ్య<br>బానవత్ లాల్య తండ్రి లచ్చిరాం<br>కాట్రావత్ బాలు తండ్రి సేవ్య<br>బోడ చిన్న లింగమ్మ భర్త చిన్న కాశన్న<br>నేనావత్ లక్ష్మిపార్వతి భర్త సీతారాం<br>ముడావత్ బిక్కి భర్త లచ్చు<br>కాట్రావత్ సేవ్య తండ్రి సంగడ<br>కాట్రావత్ సూర్య తండ్రి సంగడ<br>కట్రావత్ నాగరాజు తండ్రి కట్రావత్ వెంకటయ్య | 90 | 40/1 | 67 | 68 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 67 | పట్టా | మెట్ట | 4.27 | కట్రావత్ భీంలా తండ్రి తావుర్య (2.00)<br>కట్రావత్ హన్మంతు తండ్రి లోక్య (0.21)<br>కట్రావత్ సాములు తండ్రి వస్య (0.05)<br>కట్రావత్ లక్ష్మణ్ తండ్రి బిమ్లు (0.35)<br>కట్రావత్ గోపాల్ తండ్రి లోక్య (1.06)<br>కె. నరేష్ తండ్రి కాట్రావత్ మాన్య కట్రావత్ బికిని భర్త కట్రావత్ సాములు | 66 | 40/1 | 56 | 91/1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 56 | పట్టా | మెట్ట | 4.12 | కె. పింప్లి భర్త చిన్న మంత్రు (0.15)<br>అంగోతు హరిప్రసాద్ తండ్రి జంగన్న(0.15)<br>ఎ. మీరి భర్త జగ్న (0.15)<br>అంగోతు బాలు తండ్రి పత్య (0.22)<br>అంగోతు లచ్చు తండ్రి పత్య (0.21)<br>అంగోతు చిన్ని తండ్రి జగ్న (0.17)<br>కె. అనుష తండ్రి బాల్ రాం నాయక్ (0.17)<br>ఎ. మోతిరాం తండ్రి తోళ్య (1.07)<br>కాలువ (0.03) | 57 | 40/1 | 55 | 67 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 55 | పట్టా | మెట్ట | 1.05 | నేనావత్ హేమ్య తండ్రి మంచ్యా (0.19)<br>నేనావత్ సీతారాం తండ్రి సేవ్య (0.11)<br>నేనావత్ దేవుసింగ్ తండ్రి సేవ్య (015)<br>నేనావత్ తిరుపతయ్య తండ్రి రాజ్యా<br>నేనావత్ సీతారం తండ్రి లక్ష్మా<br>నేనావత్ సేవ్య తండ్రి మచ్య<br>నేనావత్ సోని భర్త లక్ష్మ<br>నేనావత్ జగన్ తండ్రి మచ్య<br>నేనావత్ సార్వతి భర్త గోపాల్ నాయక్<br>నేనావత్ దేవి భర్త బాలు<br>నేనావత్ లక్ష్మన్ తండ్రి సీతారాం | 49 | 40/1 | 54 | 57 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 54 | పట్టా | మెట్ట | 1.29 | నేనావత్ సార్వతి భర్త గోపాల్ (0.38)<br>నేనావత్ రెడ్య తండ్రి మంచ్య (0.01)<br>నేనావత్ భీంలా నాయక్ తండ్రి మచ్య(0.18)<br>నేనావత్ జగన్ తండ్రి మంచ్య (0.22)<br>నేనావత్ సేవ్య తండ్రి మంచ్య<br>నేనావత్ రాము తండ్రి సేవ్య<br>నేనావత్ హేమ్యా తండ్రి మంచ్య<br>నేనావత్ విజయ భర్త జగన్ | 50 | 40/1 | 53 | 55 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 53 | పట్టా | మెట్ట | 1.03 | నేనావత్ సీతారాం తండ్రి చంద్య (1.03)<br>నేనావత్ లక్ష్మి భర్త జగన్<br>కట్రావత్ శాంతి భర్త బాలు<br>కట్రావత్ శాంతి భర్త లోక్య<br>కట్రావత్ లోక్య తండ్రి వాల్య<br>కట్రావత్ రాజు తండ్రి కట్రావత్ బిచ్యా<br>బోడ పొట్టయ్య తండ్రి కర్రెయ్య<br>బోడ మల్లేష్ తండ్రి బోడ కాశన్న<br>బోడ రజిత భర్త బోడ మల్లేష్<br>నానావత్ కేళి భర్ శ్రీరామ్<br>బోడ మల్లమ్మ భర్త బోడ పొట్టయ్య<br>కట్రావత్ తిరుపతయ్య తండ్రి కట్రావత్ బిచ్య | 52 | 40/1 | 40/1 | 54 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | **మొత్తము** | | **21.34** | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, **యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములోగా **ప్రత్యేక ఉప కలెక్టరు యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** గారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహర భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/ **ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు (భూ.సే) యం.జి.ఎల్.ఐ.యస్.పి.,** నాగర్‌కర్నూలు
సం/ **అదనపు కలెక్టర్** నాగర్‌కర్నూలు
సం/ **జిల్లా కలెక్టర్** నాగర్‌కర్నూలు

DIPR.Ro.No.867/LA-PP/ADVT/PUB/2025-26

## బాలీవుడ్ హీ మ్యాన్

# ధర్మేంద్ర



**ప్రముఖ బాలీవుడ్ నటుడు, సినీ దిగ్గజం, యాక్షన్ కింగ్, హీ మ్యాన్ ధర్మేంద్ర (89) కన్నుమూశారు. ముంబైలోని తన నివాసంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యలతో ఆయన ఇబ్బందిపడుతున్నారు. కొద్దిరోజుల క్రితం ముంబైలోని ఓ ప్రముఖ ఆస్పత్రిలో ధర్మేంద్ర చికిత్స పొందుతుండగా తన ఆరోగ్యం మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకెళ్లారు. ఇంటి వద్దే వైద్యుల పర్యవేక్షణలో ఆయన ఉన్నారు. అయితే పరిస్థితి విషమించడంతో ధర్మేంద్ర మరణించారు. ఆయన మరణవార్తను కుటుంబ సభ్యులు ధ్రువీకరించారు.**

నవంబర్ 11 న ధర్మేంద్ర గుండె, శ్వాసకోశ సమస్యల కారణంగా ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేరారు. అప్పట్లో ఆయనకు వెంటిలేటర్ పెట్ట చికిత్స చేశారు. ఆ సమయంలో ధర్మేంద్ర మరణించినట్టు సామాజిక మాధ్యమాలలో అసత్యపు వార్త ప్రచారం జరిగింది. అప్పట్లో ఆయన రెండో భార్య హేమమాలిని, ఆమె కుమార్తె ఈషా డియోల్ ధర్మేంద్ర బ్రతికే ఉన్నట్టు ప్రకటించారు. నవబర్ 24 సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో కన్నుమూశారు. ఆయన మరణం బాలీవుడ్‌కు మాత్రమే కాదు, భారతీయ సినీ పరిశ్రమకు తీరని లోటు. సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో ఆయనకు నివాళులు అర్పిస్తూ 'ఒక యుగం ముగిసింది. ధర్మేంద్ర చిరునవ్వు ఎప్పటికీ మాకు గుర్తుండిపోతుంది' అని వ్యాఖ్యానిస్తున్నారు. షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా' చిత్రంలో కనిపించారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్' విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. మరోవైపు డిసెంబర్ 8న తన 90వ పుట్టినరోజు జరుపుకోబోతున్న ధర్మేంద్ర ఇలా కన్నుమూయడంతో ఆయన అభిమానులు శోక సంద్రంలో మునిగిపోయారు. భారతీయ సినీ పరిశ్రమలో పరిచయం అక్కరలేని ధర్మేంద్ర 300 కు పైగా చిత్రాలలో నటించారు.

**జననం :** హిందీ సినీ దిగ్గజం, బాలీవుడ్ హీమ్యాన్ ధర్మేంద్ర 1935 డిసెంబర్ 8న పంజాబ్‌లోని లూథియానాలోని నస్రాలి గ్రామంలో జాట్ సిక్కు కుటుంబంలో కిషన్ సింగ్, సత్వంత్ కౌర్ దంపతులకు జన్మించారు. ధర్మేంద్ర అసలు పేరు ధరమ్ సింగ్ డియోల్. ఆయనకు రెండు సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు తన తండ్రికి బదిలీ అయిన కారణంగా సహ్నేవాల్‌కు మారారు. ఆ కారణంగా అతను తన బాల్య జీవితాన్ని సహ్నేవాల్ గ్రామంలో గడిపాడు. ధర్మేంద్ర 8వ తరగతి చదువుతున్న పుడు దేశం విభజన జరిగింది. అందువల్లన సరిహద్దు దాటి వలస వచ్చి తన స్నేహితులకు దూరమయ్యారు. బాల్యం నుండి ధర్మేంద్ర క్రమశిక్షణ చూసి ప్రొఫెసర్ స్థాయికి ఎదగాలని తండ్రి కలలు కన్నారు. ఆయన హీరో అయ్యారు. అంతే కాకుండా ఆయన కుటుంబం నుంచి ఎంతో మంది బాలీవుడ్ లోకి వచ్చి పాపులర్ సెలబ్రిటీస్ అయ్యారు. లూథియానాలోని లాల్టన్ కలాన్ లోని ప్రభుత్వ సీనియర్ సెకండరీ స్కూల్‌లో ధర్మేంద్ర చదువుకు న్నారు. అతను 1952లో ఫగ్వారాలోని రామ్‌గర్హియా కాలేజీలో ఇంటర్మీడియట్ చేసాడు.

**యాక్షన్ హీరోగా ధర్మేంద్ర :** తరువాత 1974 నుండి ధర్మేంద్ర యాక్షన్ హీరోగా నటించారు. ఆయన ప్రధాన విజయం చెప్పాలంటే పలు రకాల పాత్రలను పోషించడమే. ఆయే మిలన్ కి బేలా చిత్రంలో హీరో రాజేంద్ర కుమార్ తో సహాయ పాత్ర పోషించడం, దేశభక్తి చిత్రం హఖీకత్ (1964)లో ప్రతికూల పాత్ర పోషించడం, 1960-1967 మధ్య కాలంలో హీరోయిన్ ఓరియండెట్ చిత్రాలలో శృంగార ప్రధాన పాత్రను పోషించడం, 1960-67లో సూరత్ ఔర్ సీరత్, బందిని, మమతా, ఘర్ కా చిరాగ్ వంటి కొన్ని చిత్రాలలో బలరాజ్ సాహ్ని, అశోక్ కుమార్, బిశ్వజిత్‌లతో సహాయక పాత్రలు పోషించడం ఇత్యాది అంశాలు ఆయన ఎదుగుదలకు దోహదపడినాయి. ధర్మేంద్ర సున్నితమైన పాత్రలను హృషికేశ్ ముఖర్జీ అనుపమ (1966), సత్యకం (1969)లలో ఆవిష్కరించారు. ఆయన కెరీర్ లో అత్యుత్తమ నటనను కనబరిచారు. ధర్మేంద్ర తొలి యాక్షన్ చిత్రం ఫూల్ ఔర్ పత్తర్ (1966)తో సోలో హీరో స్టార్ డమ్ సంపాదించారు. కానీ 1971లో వచ్చిన మేరా గావ్ మేరా దేశ్ చిత్రంతో ఆయన యాక్షన్ హీరోగా స్థిరపడ్డారు. ప్యార్ హీ ప్యార్, ఆయా సావన్ ఝూమ్ కే, మేరే హమ్‌దుమ్ మేరే దోస్త్ మరియు ఆయే దిన్ బహార్ కే వంటి చిత్రాలతో అతను తనను తాను రొమాంటిక్ హీరోగా చూపించాడు.

సీతా ఔర్ గీతా (1972), రాజా జానీ (1972), జుగ్ను (1973), కహానీ కిస్మత్ కి, యాదోన్ కీ బారత్ (1973) వంటి విజయవంతమైన చిత్రాలతో యాక్షన్ హీరోగా తన ఇమేజ్‌ను సుస్థిరం చేసుకున్నాడు. ధర్మేంద్ర హేమా మాలిని జంట వెండి తెరపై కన్నుల పంటగా ఉండేది. ఆ తరువాత ఆమె అతని రెండవ భార్య అయింది. హేమ మాలిని 1970లలో అతిపెద్ద హీరోయిన్‌గా వెలుగొందుతున్నారు. వారు తుమ్ హసీన్ మే జవాన్, షరాఫత్ (1970), సీతా ఔర్ గీతా (1972), రాజా జానీ (1972), జుగ్ను (1973), ప్రతిగ్య (1975), షోలే (1975), 1997, 1975, 166 వంటి హిట్ చిత్రాలలో నటించారు. చుప్కే చుప్కే, షోలే చిత్రాల ద్వారా ధర్మేంద్ర తన బహుముఖ ప్రజ్ఞ, హాస్య చతురతను నిరూపించుకున్నారు. రమేష్ సిప్పీ నిర్మించిన షోలేలో అతను అమితాబ్ బచ్చన్, సంజీవ్ కుమార్, అమ్జద్ ఖాన్‌లతో కలసి నటించారు. షోలే చిత్రంలోని వీరు పాత్ర ప్రేక్షకులకు ఇప్పటికీ గుర్తుండిపోయింది. శిఖర్, ఆయా సావన్ ఝూమ్ కే, ఆయే దిన్ బహార్ కే, సమాధి మరియు మేరా గావ్ మేరా దేశ్ వంటి అయిదు చిత్రాల హిట్ లను కలిగి ఉన్న నటి ఆశా పరేఖ్‌తో అతని ఉత్తమ శృంగార జోడిగా ప్రశంసలందుకున్నారు. ఆమె తదుపరి ఉత్తమ జోడి హేమమాలినితో ఆయనతో కలిసి 35 సినిమాలు చేశారు. వాటిలో 31 సినిమాలు ప్రేమ జంటగా నటించారు. రజా జానీ, సీతా ఔర్ గీతా, డ్రీమ్ గర్ల్, చరస్, ఆస్ పాస్ ఇత్యాది చిత్రాలు వీరి నటించిన వాటిలో ముఖ్యమైనవి. ధర్మేంద్ర, హేమమాలిని నటించిన వాటిలో 20 హిట్స్, 15 ఫ్లాప్స్ ఉన్నాయి. 1970వ దశకంలో ధర్మేంద్ర, హేమమాలిని అనేక చిత్రాలలో నటించారు. వీరిద్దరూ హిట్ జంటగా ప్రశంసలందుకున్నారు. ఈ క్రమంలోనే ఆయన వరుస హిట్‌లు సాధించి సూపర్‌స్టార్ హోదాను పొందారు. 1973 ధర్మేంద్ర కెరీర్‌లో బెస్ట్ ఇయర్ అని చెప్పవచ్చు. జుగ్ను, జీల్ కె ఆస్ పార్, లోఫర్ ఇత్యాది చిత్రాలు భారీ విజయాన్ని సాధించాయి.

ధర్మేంద్ర నటించిన బర్నింగ్ ట్రైన్, అలీ బాబా ఔర్ 40 చోర్, ఝుతా సచ్, ధర్మ్ ఔర్ ఖానూన్, రాజ్‌పుత్, గులామి ఇత్యాది చిత్రాలు కొంత విమర్శకు గురైనాయి. అయితే 1973లో 8 హిట్లు, 1987లో 7 వరుస హిట్లు ఇలా ఆయన జీవితంలో అనేక రికార్డులు కూడా ఉన్నాయి. 1976-1982 వరకు హిందీ చిత్రాలలో వినోద్ ఖన్నాతో పాటు అత్యధిక పారితోషికం పొందిన రెండవ నటుడు ధర్మేంద్ర. 1987-1993 వరకు ఎ గ్రేడ్ హిందీ చిత్రా లలో నటించిన ధర్మేంద్ర అత్యధిక పారితోషికం పొందిన నటుడిగా కీర్తి బావుటాను ఎగురవేశారు. ధర్మేంద్ర అమితాబ్ బచ్చన్‌తో కలిసి 19 సినిమాలలో నటించారు. ఇలా తన స్వయంకృషితో వచ్చిన ఈ హీరో ఇప్పుడు తన ఫ్యామిలీ నుంచి ఎంతోమంది నటులను బాలీవుడ్ కి పరిచయం చేసి, తన కుటుంబం కంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.

1970వ వరక ప్రారంభంలో, ధర్మేంద్ర ప్రపంచంలోని అత్యంత అందమైన పురు షులలో ఓటు వేయబడిన మొదటి భార తీయ నటుడు అయ్యారు. 70. 80 దశకాలలో, ధర్మేంద్ర బిమల్ రాయ్, యష్ చోప్రా, రాజ్ ఖోస్లా, రమేష్ సిప్పీ, రాజ్‌కుమార్ సంతోషి, హృషికేష్ ముఖర్జీ, బసు ఛటర్జీ వంటి ప్రము ఖులతో కలిసి పనిచేశారు. 1983లో ధర్మేంద్ర నిర్మాణంలోకి అడుగుపెట్టి, తన పెద్ద కుమారుడు సన్నీ డియోల్‌ను 'బేతాబ్' సినిమాతో పరిచయం చేశారు. ఈ సినిమా భారీ విజయాన్ని సాధించింది. 1990లో సన్నీ డియోల్ హీరోగా ఘాయల్ సినిమాను నిర్మించాడు. ఈ సినిమా ఆ సంవత్సరంలో రెండవ అతిపెద్ద హిట్‌గా నిలిచింది. ఉత్తమ సినిమా అవార్డు, ఉత్తమ ప్రజాదరణ పొందిన సినిమాగా జాతీయ సినిమా అవార్డుతో సహా 7 ఫిల్మ్‌ఫేర్ అవార్డులను గెలుచుకుంది. ఆయన తన చిన్న కుమారుడు బాబీ 'బర్సాత్' (1995) సినిమాతో, మేనల్లుడు అభయ్ డియోల్ 'సోచా నా థా' (2005) సినిమాతో విజయవంతమైన కెరీర్‌ను ప్రారంభించారు. ఆయన తన మాతృభాష పంజాబీలో కూడా కాలానుగుణంగా సినిమాలు నిర్మిం చారు. కంకన్ దే ఓలే (స్పెషల్ అప్పియరెన్స్) (1970), దో షేర్ (1974), దుఖ్ భంజన్ తేరా నామ్ (1974), తేరి మేరి ఇక్ జింద్రీ (1975), పుట్ జట్టన్ దే (1982) మరియు కుర్బానీ జట్ డి (1990) సినిమాలతో నటించారు.

ధర్మేంద్రను ఫిల్మ్‌ఫేర్ అవార్డులలో ఉత్తమ నటుడి అవార్డుకు 4 సార్లు నామినేట్ చేశారు. కానీ ఎప్పుడూ గెలవలేదు. 1997లో ఫిల్మ్‌ఫేర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. ప్యార్ కియా తో డర్నా క్యా (1998) చిత్రంలో నటించడం ద్వారా ఆయన ఎ గ్రేడ్ చిత్రాలకు తిరిగి వచ్చారు. 2007లో లైఫ్ ఇన్ ఎ... మెట్రో మరియు అప్నే చిత్రాలతో ఆయన తిరిగి నటనలోకి వచ్చారు. తరువాతిచిత్రంలో ఆయన తన ఇద్దరు కుమారులు సన్నీ, బాబీలతో కలిసి మొదటిసారి కనిపించారు. ఆయన మరో చిత్రం జానీ గద్దర్‌లో ప్రతినాయక పాత్ర పోషించారు. 2011లో ఆయన తన కుమారులతో కలిసి యమ్లా పగ్లా దీవానాలో నటించారు. ఇది 2011 జనవరి 14 న విడుదలైంది మరియు విజయం సాధించింది. 2013లో యమ్లా పగ్లా దీవానా 2 అనే సీక్వెల్ విడుదలైంది. 2011లో తన భార్య హేమ మాలిని దర్శకత్వం వహించిన టెల్ మీ ఓ ఖుదా చిత్రంలో కూడా ఆయన తన కుమార్తె ఈషాతో కలిసి నటించారు. 2011లో ప్రముఖ రియాలిటీ షో ఇండియాస్ గాట్ టాలెంట్ మూడవ సిరీస్‌కు న్యాయనిర్ణేతగా సాజిద్ ఖాన్ స్థానంలో ధర్మేంద్ర నియమితులయ్యారు.



**వివాహం-కుటుంబ జీవితం :** ధర్మేంద్ర తన 19వ ఏట 1954లో సినిమాల్లోకి రాకముందే ప్రకాష్‌కౌర్‌ని మొదటి వివాహం చేసుకున్నారు. ఇక వారిద్దరికీ ఇద్దరు కుమారులు ఉన్నారు. సన్నీ డియోల్, బాబీ డియోల్. ఇద్దరూ కూడా బాలీవుడ్ లో అనేక హిట్లను అందుకున్న నటులు. వీరిద్దరే కాకుండా ధర్మేంద్ర కి మొదటి పెళ్లి ద్వారా ఇద్దరు కుమార్తెలు కూడా జన్మించారు. వారు విజిత, అజీత. ఇక అతని మేనల్లుడు అభయ్ డియోల్ కూడా నటుడే. బొంబాయికి వెళ్లి చలనచిత్ర రంగంలోకి ప్రవేశించిన తర్వాత ధర్మేంద్ర హేమమాలినిని వివాహం చేసుకున్నారు. వీరిద్దరి పెళ్లి అప్పట్లో వివాదాలలో చిక్కుకుంది. ధర్మేంద్ర, హేమమాలినితో వివాహం కోసం ఇస్లాం మతంలోకి మారారనే పుకార్లు వచ్చాయి. అయితే వాటిని ధర్మేంద్ర, హేమమాలిని ఇద్దరూ కూడా ఖండించారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఈషా డియోల్, అహానా డియోల్ జన్మించారు. ఇందులో ఈషా డియోల్ హీరోయిన్ గా పాపులర్ కాగా అహానా డియోల్ సహ దర్శకురాలిగా పాపులర్ అయింది. ఈషా డియోల్ 1982 నవంబర్ 2న జన్మించారు. 2002లో విడుదలైన కోయి మేరే దిల్ సే పూచే చిత్రంతో ఈషా బాలీవుడ్ చిత్రసీమలోకి అడుగుపెట్టారు. ఈషా ముంబైకి చెందిన వ్యాపారవేత్త భరత్ తఖ్తానీతో 2012 జూలై 29 న వివాహం, చేసుకున్నారు. ఈషా సోదరి అహానా డియోల్ 1985 జూలై 28న జన్మించారు. అహానా శిక్షణ పొందిన ఒడిస్సీ నృత్యకారిణి. 2014లో వ్యాపారవేత్త వైభవ్ కుమార్‌ను అహానా వివాహం చేసుకున్నారు. ఇక ప్రస్తుతం ధర్మేంద్ర కి 13 మంది మనవళ్ళు, మనవరాలు ఉండటం విశేషం. ధర్మేంద్ర మనవడు, బాబీ డియోల్ కుమారుడు కు ధర్మేంద్ర పేరు వచ్చేటట్టు 'ధరమ్ సింగ్ డియోల్' అని పేరు పెట్టారు. 2019లో ధర్మేంద్ర మనవడు, సన్నీ డియోల్ కుమారుడు కరణ్ డియోల్ పాల్ పల్ దిల్ కే పాస్‌తో అరంగేట్రం చేశారు.

**షేక్ అబ్దుల్ హకీం జాని,**
**9949429827**



### పురస్కారాలు

ధర్మేంద్ర తన కెరీర్‌లో 4 సార్లు ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ నటుడిగా నామినేట్ అయ్యారు. అయినప్పటికీ అతను ఒక్కటి కూడా పొందలేకపోయారు. కానీ 1997లో ఫిల్మ్‌ఫేర్ నుండి 'ది లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్' అవార్డును పొందారు. ఈ పురస్కారాన్ని దిలీప్‌కుమార్, సైరాబాను చేతులమీదుగా అందుకున్నారు. ఆ సమయంలో ఆయన తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తన జీవితంలో ఎన్నో హిట్ చిత్రాల్లో నటించినప్పటికీ ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకోలేదని వ్యాఖ్యానించి ఆవేదన చెందారు. భారత మూడో అత్యున్నత పురస్కారం పద్మ భూషణ్‌ను ధర్మేంద్ర 2012లో అందుకున్నారు. నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్, జీ సినీ లైఫ్‌టైమ్ ఇత్యాది పురస్కారాలను అందుకున్నారు.



### రాజకీయాల్లో ధరేంద్ర



ధర్మేంద్ర 2004 లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆయనను భాజపా పార్టీ తరఫున లోక్‌సభ ఎన్నికలకు 2004 సార్వత్రిక ఎన్నికల్లో రాజస్థాన్‌లోని బికనీర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచి 14వ లోక్‌సభ సభ్యుడు అయ్యారు. కానీ షూటింగ్ బాధ్యతలు, వ్యక్తిగత కారణాల వల్ల చాలా సమావేశాలకు హాజరుకాలేదని విమర్శలు వచ్చాయి. ఎన్నికల సమయంలో ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. 2009 ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే ధర్మేంద్ర రెండో భార్య హేమమాలిని మథుర లోక్‌సభ సభ్యురాలిగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మేంద్ర మొదటి భార్య కుమారుడు సన్నీడియోల్ గుర్దాస్పూర్ లోక్‌సభ స్థానానికి భాజప తరఫున



### సినీ జీవితం




బాల్యం నుండి ధర్మేంద్రకు సినిమాలంటే మహా ఇష్టం. నాటి హీరో దిలీప్‌కుమార్ నటన ధర్మేంద్రను ప్రభావితం చేసింది. సినిమాల్లోకి రాక ముందు ప్రకాశ్‌కౌర్‌తో వివాహం జరిగింది. ధర్మేంద్ర కుటుంబాన్ని పోషించడం కోసం చిన్న చిన్న ఉద్యోగాలు చేశారు. రైల్వే శాఖలో క్లర్క్‌గా కూడా పనిచేశారు. సినిమాల్లో నటించాలని ముంబై వెళ్ళారు. అక్కడ ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడ్డారు. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర అన్‌పడ్, ఆయ సావన్ జూమ్ కే ఇత్యాది చిత్రాలలో మంచి పేరు తెచ్చుకున్నారు. తన కెరీర్‌లో "షోలే", "చుప్కే చుప్కే", "ధర్మ్ వీర్", "సీతా ఔర్ గీత", "యాదోం కి బారాత్" వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో ధర్మేంద్ర చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర సినీరంగంలోకి ప్రవేసించిన మొదటి ఆరు సంవత్సరాలు పెద్దగా గుర్తింపు రాలేదు. రొమాంటిక్ హీరోగా చిన్న చిన్న పాత్రలు చేశారు. 1966లో 'ఫూల్ ఔర్ పత్తర్' సినిమా భారీ విజయం సాధించింది. ఇది ఆ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల్లో ఒకటి. 1971లో 'మేరా గావ్ మేరా దేశ్'తో యాక్షన్ హీరోగా గుర్తింపు పొందారు. ధర్మేంద్ర చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఇష్టం. అతను ఫిల్మ్‌ఫేర్ న్యూ టాలెంట్ కాంటెస్ట్‌లో పాల్గొన్నారు. అందులో గెలిచి ఉద్యోగం వెతుక్కుంటూ పంజాబ్ నుండి ముంబైకి వచ్చారు. 1961లో విడుదలైన షోలా ఔర్ షబ్నమ్ చిత్రంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయే మిలాన్ కి బేలా చిత్రంతో చిత్రంలో పాపులారిటీ సంపాదించారు. ఆ తర్వాత అతను బాయ్ ఫ్రెండ్ (1961) చిత్రంలో సహాయక పాత్రలు పోషించారు. హఖీఖత్ చిత్రంలో తొలిసారిగా ధర్మేంద్ర లీడ్ రోర్ చేశారు. 1962లో చైనా-ఇండియా యుద్ధం ఆధారంగా రూపొందిన ఈ చిత్రం భారీ హిట్ సొంతం చేసుకుంది. ప్రారంభంలో అనేక హీరోయిన్ ప్రధాన భూమికగా ఉన్న చిత్రాలలో రొమాంటిక్ పాత్రల్లో నటించారు. అక్కడ కథ హీరోయిన్ పాత్ర చుట్టూ తిరుగుతుంది. ఈ చిత్రాలలో మీనా కుమారి, నూతన్, మాలా సిన్హా, షర్మిలా ఠాగూర్ లతో పాటు ధర్మేంద్ర సహాయ పాత్ర మాత్రమే పోషించారు. 1965లో వచ్చి రొమాంటిక్ చిత్రం ఖాజల్ తో ధర్మేంద్ర మరో భారీ హిట్ సొంతం చేసుకున్నారు. అప్పటి నుండి ధర్మేంద్ర వెనుతిరిగి చూడలేదు. అనేక సూపర్ హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకుని బాలీవుడ్ నట దిగ్గజంగా తనకంటూ ఒక ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్నారు. భారతీయ సినిమా రంగంలోని అత్యంత ప్రజాదరణ పొందిన, దీర్ఘకాలం నటించిన హిందీ హీరోలలో ఒకరు. ఇతన్ని 'హీమన్ ఆఫ్ బాలీవుడ్', 'గరం ధరమ్' అని అభిమానులు పిలుస్తారు.

# బీసీసీఐతో ఏషియన్ పెయింట్స్ కోట్ల డీలింగ్




ఇండియాలో బాగా పాపులర్ అయిన ఏషియన్ పెయింట్స్ సంస్థ కీలక అడుగు వేసింది. భారత క్రికెట్ నియంత్రణ మండలితో భారీ డీలింగ్ కుదుర్చుకుంది ఏషియన్ సిమెంట్స్. భారత క్రికెట్ నియంత్రణ మండలికి ఏషియన్ పెయింట్స్ భాగస్వామిగా డీలింగ్ కుదుర్చుకుంది. దాదాపు మూడు సంవత్సరాల పాటు బీసీసీఐతో సత్సంబంధాలు కొనసాగించనుంది ఏషియన్ పెయింట్స్. ఈ మూడు సంవత్సరాల పాటు రూ.45 కోట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలికి ఇవ్వనుంది. ఈ మూడు సంవత్సరాలలో మొత్తం 110 మ్యాచ్ లకు బీసీసీఐ భాగస్వామిగా ఏషియన్ పెయింట్స్ ఉండనుంది. అంటే ఇకపైన టీమిండియా పురుషులు, మహిళలు, డొమెస్టిక్ సిరీస్ లు ఆడితే ప్లేయర్ల జెర్సీపైన ఏషియన్ పెయింట్స్ పేరు కచ్చితంగా ఉంటుందన్నమాట. ఈ డీలింగ్ కోసం మొత్తం రూ.45 కోట్లు ఏషియన్ పెయింట్స్ ఖర్చు చేస్తుంది.

**టీమిండియా వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ :** టీమిండియా వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ ఈనెల 30వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. మొదటి వన్డే మ్యాచ్ రాంచి వేదికగా జరగనుంది. డిసెంబర్ మూడో తేదీన రాయపూర్ వేదికగా రెండో వన్డే అలాగే డిసెంబర్ 6వ తేదీన వైజాగ్ వేదికగా మూడవ వన్డే నిర్వహించనున్నారు. అయితే రాయిపూర్ కు సంబంధించిన రెండవ వండే టికెట్లు స్టేడియం దగ్గర ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ ఉదయం నుంచి టికెట్ల కోసం ఫాన్స్ ఎగబడుతున్నారు.

**టికెట్ల కోసం తన్నుకున్న రోహిత్ శర్మ, కోహ్లీ ఫ్యాన్స్ :** వన్డే సిరీస్ దక్షిణాఫ్రికా వర్సెస్ టీమ్ ఇండియా మధ్య జరుగుతున్న నేపథ్యంలో విరాట్ కోహ్లీ తో పాటు రోహిత్ శర్మ తుది జట్టులో ఆడునున్నారు. ఈ ఇద్దరు ప్లేయర్లు ఇప్పటికే టీ20లతో పాటు టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించారు. కేవలం వన్డేలు ఆడుతున్న నేపథ్యంలో, ఈ ఇద్దరు ప్లేయర్లు ఎక్కడ వన్డే ఆడినా అభిమానులు ఎగబడి చూసేందుకు వెళ్తున్నారు. ఇందులో భాగంగానే రాయపూర్ వేదికగా రెండో జరుగుతోంది. ఈ టికెట్ల కోసం రోహిత్ శర్మ ) ఫ్యాన్స్ అలాగే కోహ్లీ అభిమానులు దాదాపు రెండు కిలోమీటర్ల మేర క్యూ కట్టారు. అయితే ఈ క్యూ పద్ధతిలో వెళ్లే సమయంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అభిమానుల మధ్య గొడవ జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన న్యూస్ వైరల్ గా మారింది. కాగా దక్షిణాఫ్రికా వర్సెస్ టీమిండియా మధ్య 5 టీ20లు కూడా జరగనున్నాయి.

# మనం ఒకరి వైపు వేలు చూపిస్తే..

### మిగతా నాలుగు వేళ్లు మన వైపే చూపిస్తాయి : మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్



కోల్కతా పిచ్ను విమర్శిస్తున్న వారిపై టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ మండిపడ్డాడు. యాషెస్ సిరీస్లో భాగంగా ఇటీవల పెర్త్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ చాలా త్వరగా ముగిసిన విషయం తెలిసిందే. మొత్తంగా రెండు రోజుల్లో 32 వికెట్లు నేలకూలితే స్పందించని విమర్శకులు, కోల్కతాలోని ఈడెన్ గార్డెన్ వేదికగా దక్షిణాఫ్రికా, టీమ్ఇండియా మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ మూడు రోజుల్లో ముగిస్తే మాత్రం ఎందుకు విమర్శిస్తారని సునీల్ గావస్కర్ ప్రశ్నించాడు.'పెర్త్ టెస్ట్ మ్యాచ్ పూర్తిగా రెండు రోజులు కూడా జరగలేదు. మొత్తం 32 వికెట్లు నేలకూలాయి. ఇందులో మొదటిరోజే 19 వికెట్లు పడ్డాయి. అయితే ఆ పిచ్ మీద విమర్శకులు కనీసం ఒక్క మాట కూడా మాట్లాడలేదు. గత సంవత్సరం సైతం టీమ్ఇండియా, ఆస్ట్రేలియా పెర్త్ వేదికగా తలపడిన మ్యాచ్లోనూ ఒకే రోజులో బౌలర్లకు 17 వికెట్లు దక్కాయి. అప్పుడు కూడా పిచ్ మీద ఎవరూ ఒక్క విమర్శ కూడా చేయలేదు. అప్పుడు పిచ్ మీద సాధారణం కంటే చాలా ఎక్కువగా గడ్డిని అలాగే ఉంచారు. దీనిమీద కూడా వారు నోరెత్తలేదు' అని సునీల్ గావస్కర్ ప్రశ్నించాడు.'అలాగే సిడ్నీలో కూడా గతంలో ఒకే రోజు 15 వికెట్లు పడ్డాయి. అక్కడ బౌన్స్ ఉంది కాబట్టి వికెట్లు పడ్డాయంటారు. అదే భారత్లో టర్న్ వికెట్పై వికెట్లు నేలకూలితే మాత్రం అస్సలు ఒప్పుకోరు. ఒకవేళ మేం బౌన్స్ ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేస్తే.. ఫాస్ట్ బౌలింగ్ ఆడరాదంటూ ఎద్దేవా చేస్తారు. అదే భారత్లో స్పిన్ పిచ్లపై వికెట్లు పడితే వారికి స్పిన్ బౌలింగ్ ఆడటం రాదని మాత్రం అనరు' అని సునీల్ గావస్కర్ దుయ్యబట్టాడు.అలాగే అంపైర్ల నిర్ణయాలపై కూడా తన అభిప్రాయాన్ని తెలిపాడు. 'వారి అంపైర్లు పొరపాటు నిర్ణయాలు తీసుకుంటే దాన్ని మానవ తప్పిదం అంటారు. అదే ఉపఖండానికి చెందిన అంపైర్లు ఏదైనా పొరపాటు చేస్తే మాత్రం.. దాన్ని చీటింగ్ అంటూ తెగ గోల చేస్తారు. నిజానికి పిచ్ల తయారీ విషయంలో క్యురేటర్లకు అజెండా అంటూ ఉండదు. అందుకే విమర్శకులు భారత క్రికెట్ వైపు వెలేత్తి చూపడం ఆపేయాలి. ఎందుకంటే మనం ఒకరి వైపు వేలు చూపిస్తే.. మిగతా నాలుగు వేళ్లు మనవైపు చూపిస్తాయనే విషయాన్ని మర్చిపోవద్దు' అని సునీల్ గావాస్కర్.. విమర్శకుల నోళ్లు మూయించే ప్రయత్నం చేశాడు.

# ఓటమి దిశగా టీమ్ ఇండియా..

## నాలుగో రోజు ముగిసిన ఆట



గువాహటి: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో భారత్ ఓటమి దిశగా సాగుతోంది. 26/0 ఓవర్నైట్ స్కోర్తో రెండో ఇన్నింగ్స్ను కొనసాగించిన సఫారీల జట్టు 260/5 వద్ద డిక్లేర్ చేసింది. ఈ క్రమంలోనే తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 288 కలిపి టీమ్ఇండియాకు 549 పరుగుల భారీ టార్గెట్ను నిర్దేశించింది. లక్ష్యఛేదనలో భారత్ తడబడుతోంది. ఆట ముగిసే సమయానికి భారత్ 27/2 స్కోరుతో ఉంది. సాయి సుదర్శన్ (2 లి), నైట్ వాచ్మెన్గా వచ్చిన కుల్దీప్ యాదవ్ (4లి) క్రీజులో ఉన్నారు. ఇంకా ఒక్క రోజు ఆట మిగిలి ఉండగా.. టీమ్ఇండియా 522 పరుగుల వెనుకంజలో ఉంది. ఆరంభంలోనే ఓపెనర్లు రాహుల్ (6), యశస్వి జైస్వాల్ (13) వికెట్లను భారత్ కోల్పోయింది. జైస్వాల్ను యాన్సెన్ ఔట్ చేయగా.. రాహుల్ని సైమన్ హార్మర్ తన తొలి ఓవర్లోనే క్లీన్బౌల్డ్ చేశాడు. తొలి ఇన్నింగ్స్లో సౌతాఫ్రికా 489 పరుగులు చేయగా.. భారత్ 201కే ఆలౌటైన సంగతి తెలిసిందే. ఇందులో ఓడినా, మ్యాచ్ డ్రా చేసుకున్నా సిరీస్ ను 1-0 తేడాతో సఫారీలు ఎగురేసుకు వెళతారు.సిరీస్ను 1-1తో సమం చేయాలంటే భారత్ తప్పకుండా ఈ మ్యాచ్లో గెలవాలి. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే ఈ మ్యాచ్లో టీమ్ఇండియా గెలవడం చాలా కష్టం. చివరి రోజు భారత బ్యాటర్లు గట్టిగా పోరాడి మూడు సెషన్లపాటు బ్యాటింగ్ చేయగలిగితే మ్యాచ్ను కనీసం డ్రాగానైనా ముగించొచ్చు.

మరి సఫారీ బౌలర్లను మనోళ్లు ఏ మాత్రం కాచుకుంటారో చూడాలి. రెండో ఇన్నింగ్స్లో సౌతాఫ్రికా బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్ (94బీ 180 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ ముంగిట ఔటయ్యాడు. అతను ఔట్ కాగానే సౌతాఫ్రికా డిక్లేర్ చేసింది. టోని డి జోర్జి (49బీ 68 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) త్రుటిలో అర్ధ శతకం మిస్ చేసుకున్నాడు. రికెల్టన్ (35), వియాన్ ముల్డర్ (35లి), మార్క్రమ్ (29) రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 4, వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీశారు.

### సొంత గ్రౌండ్లో టీమిండియాను గెలిపించడం

# చేతకాదా?

- రంజీ జట్లకు కోచింగ్ ఇచ్చుకోవడానికే పనికొస్తావ్
- గౌతమ్ గంభీర్ పరువు తీసిన రవి శాస్త్రి




టీమిండియా వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య ప్రస్తుతం టెస్ట్ సిరీస్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ టెస్ట్ సిరీస్ లో మొదటి మ్యాచ్ టీమ్ ఇండియా ఓడిపోయింది. అనవసరంగా సాయి సుదర్శన్ లాంటి కీలక ప్లేయర్ ను డ్రాప్ చేసి, ఇండియా ఓడిపోయేలా చేశాడు గౌతమ్ గంభీర్. ఇక రెండో టెస్ట్ మ్యాచ్ లో వాషింగ్టన్ సుందర్ ను చివరలో బ్యాటింగ్ కు దించి మరో పెద్ద తప్పిదం చేశాడు గౌతమ్ గంభీర్. బ్యాటింగ్ ఆర్డర్ కూడా పూర్తిగా డిస్టర్బ్ చేస్తున్నాడు. ఇలాంటి నేపథ్యంలో గౌతమ్ గంభీర్ నిర్ణయాలపై టీమిండియా మాజీ కోచ్ రవి శాస్త్రి చాలా సీరియస్ అయ్యారు. ఇలాంటి చెత్త నిర్ణయాలు తీసుకోవడం వల్ల టీమిండియా ఓడిపోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.సొంత గడ్డపై టీమిండియాను గెలిపించ లేకపోతే, కోచ్ గా ఉండడం దండగ అంటూ గౌతమ్ గంభీర్ ఇజ్జత్ తీశాడు. ఇండియాలో మన జట్టును గెలిపించ లేకపోతే రాజీనామా చేసి వెళ్ళిపో.. రంజీ లేదా దేశవాళీ జట్లకు కోచ్ గా వ్యవహరించు.. అక్కడ సక్సెస్ అయిన తర్వాత మళ్లీ టీమిండియా హెడ్ కోచ్ గా బాధ్యతలు నిర్వర్తించు అంటూ గౌతమ్ గంభీర్ కు కౌంటర్ ఇచ్చారు రవి శాస్త్రి. దీంతో గంభీర్ పై రవి శాస్త్రి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.

**గౌతమ్ గంభీర్ రిజీనామా చేసే ఛాన్స్ ?**

చాలా రోజుల నుంచి గౌతమ్ గంభీర్ పై టీమిండియా అభిమానులతో పాటు మహమ్మద్ షమీ లాంటి క్రికెటర్లు అందరూ పెద్దవి విరుస్తున్నారు. గౌతమ్ గంభీర్ చెత్త నిర్ణయాల వల్ల టీమిండియా ఓడిపోతుందని, మంచి స్టఫ్ ఉన్న వాళ్లకు జట్టులో అవకాశం రావడంలేదని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాజీనామా చేసేందుకు గౌతమ్ గంభీర్ నిర్ణయం తీసుకున్నట్లు కూడా నిన్నటి నుంచి వార్తలు వైరల్ అవుతున్నాయి. ఒకవేళ గౌతమ్ గంభీర్ తన పదవికి రాజీనామా చేస్తే వివిఎస్ లక్ష్మణ్ కు అవకాశం రానుంది.

## టీ20 వరల్డ్ కప్ 2026 షెడ్యూల్ విడుదల..




వచ్చే ఏడాది జరగనునున్న టీ20 ప్రపంచ కప్ (ICC T20 World Cup 2026) షెడ్యూల్ను ఐసీసీ ప్రకటించింది. ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టోర్నమెంట్ జరగనుంది. భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్లో ఉన్నాయి. ఈ చిరకాల ప్రత్యర్థుల మ్యాచ్ ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా జరగనుంది. గత ఎడిషన్ మాదిరిగానే ఈ సారి కూడా 20 జట్లు పాల్గొననున్నాయి. 20 జట్లను నాలుగు గ్రూప్లుగా విభజించారు. ప్రతి గ్రూప్ నుంచి రెండేసి జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. సూపర్-8లోని నాలుగు జట్లను రెండు గ్రూప్లుగా విభజిస్తారు. ఇందులో టాప్-2 జట్లు సెమీ ఫైనల్కు అర్హత సాధిస్తాయి. ఈ మ్యాచ్లు భారత్లోని అయిదు వేదికల్లో (అహ్మదాబాద్, దిల్లీ, కోల్కతా, చెన్నై, ముంబయి), శ్రీలంకలోని మూడు వేదికల్లో (క్యాండీలోని పల్లెకెలె స్టేడియం, కొలంబోలోని రెండు స్టేడియాల్లో) జరగనున్నాయి.షెడ్యూల్ విడుదల కార్యక్రమంలో భారత స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ, భారత టీ20 జట్టు సారథి సూర్యకుమార్ యాదవ్, టీమ్ఇండియా మహిళల జట్టు కెప్టెన్ హర్మన్ప్రీత్ సింగ్ పాల్గొన్నారు. భారత్కు 2024 ప్రపంచ కప్ సాధించిన పెట్టిన రోహిత్ శర్మను టీ20 వరల్డ్ కప్ 2026కు బ్రాండ్ అంబాసిడర్గా నియమించారు.

**భారత్ మ్యాచ్ల షెడ్యూల్ :**
- ఫిబ్రవరి 7 - యూఎస్ఏతో.. ముంబయి
- ఫిబ్రవరి 12 - నమీబియాతో.. దిల్లీ
- ఫిబ్రవరి 15 - పాకిస్థాన్తో.. ప్రేమదాస స్టేడియం, కొలంబో
- ఫిబ్రవరి 18 - నెదర్లాండ్స్తో.. అహ్మదాబాద్

## ప్రపంచకప్ విజేతలకు ప్రధాని అభినందనలు






న్యూఢిల్లీ: తొలిసారి నిర్వహించిన అంధుల మహిళల టి20 ప్రపంచకప్లో విజేతగా నిలిచిన భారత జట్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేకంగా అభినం దించారు. ఈ విజయం సమష్టి తత్వం, అంకితభావానికి నిదర్శన మని ప్రధాని పేర్కొన్నారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన అంధుల మహిళల టి20 ప్రపంచకప్ ఫైనల్లో ఆదివారం టీమిండియా 7 వికెట్ల తేడాతో నేపాల్పై గెలిచి ట్రోఫీ కైవసం చేసుకుంది. 'మొదటిసారి జరిగి న అంధుల మహిళల టి20 ప్రపంచకప్లో చాంపియన్గా నిలిచి చరిత్ర సృష్టించిన భారత జట్టుకు అభినందనలు. ఓటమి ఎరగకుండా ట్రోఫీ నెగ్గడం మరింత గొప్పవిషయం. ఇది నిజంగా చారిత్రాత్మక విజయం. జట్టు సమష్టి కృషి, పట్టుదలకు ఇది నిదర్శనం. ప్రతీ క్రీడాకారిణీ ఒక చాంపియన్. ఈ ఘనత రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుంది' అని ప్రధాని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సెమీస్లో ఆస్ట్రేలియాపై విజయం సాధించిన భారత్ అంతకుముందు లీగ్ దశలో శ్రీలంక, ఆస్ట్రేలియా, నేపాల్, అమెరికా, పాకిస్తాన్పై నెగ్గింది. అదే విధంగా.. మహిళల కబడ్డీ ప్రపంచకప్ టోర్నీలోనూ భారత ఆటగాళ్లు సత్తా చాటారు. ఫైనల్లో చైనీస్ తైపీని ఓడించి వరుసగా రెండోసారి చాంపియన్లుగా నిలిచారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ భారత మహిళా కబడ్డీ జట్టును కూడా అభినందించారు.

# సేల్స్ ఫోర్స్ రన్ 2025 ప్రారంభం



హైదరాబాద్లో ప్రారంభమైన సేల్స్ఫోర్స్ రన్ 2025 శారీరక-మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తూ సమాజ సేవను లక్ష్యంగా తెరలేపగా, ఈ ఏడాది సేల్స్ఫోర్స్ మేఘశాల ట్రస్ట్, వాధ్వానీ ఏఐ, డబ్ల్యూఆర్ఐ ఇండియా, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్లతో భాగస్వామ్యంగా బాలవిద్య, హరితీకరణ కార్యక్రమాలకు 4 కోట్లు విరాళంగా ప్రకటించిందిబీ ఈ నిధుల తో 12,000 మంది విద్యార్థులకు డిజిటల్ క్లాస్రూమ్లను అందించడంతో పాటు దక్షిణాసియాలోని క్లైమేట్ టెక్ స్టార్టప్లకు సహాయమై 50,000 మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నారుబీ ప్రధాన కార్యక్రమానికి ముందు ఉద్యోగులు మొత్తం 4.4 లక్షల కిలోమీటర్ల ప్రీ-రన్ కార్యకలాపాలు నమోదు చేయగా, సేల్స్ఫోర్స్ దక్షిణాసియా సీఈఓ అరుంధతి భట్టా చార్య సంఘీభావం, సేవా భావం సంస్థ సంస్కృతిని ప్రతిబింబిస్తుందని తెలిపారుబీ భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు విద్యా మార్పు, పర్యావరణ రక్షణలో ఈ సహకారం సమాజానికి స్పష్టమైన లాభాలను తెస్తుందని పేర్కొన్నారు.

## టై-బ్రేక్ థ్రిల్లర్లో శ్రీ నిధియన్ థండర్ బోల్ట్స్ విజయం




హైదరాబాద్ : హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్లో జరిగిన తీవ్రమైన మరియు హెూరాహెూరీ పోటీతో కూడిన SU TPGL మ్యాచ్లో, శ్రీనిధియన్ థండర్బోల్ట్స్ నాటకీయ ముగింపులో మీనాక్షి మావెరిక్స్ను ఓడించింది. అసాధారణ నైపుణ్యం, ప్రశాంతత మరియు పోటీ స్ఫూర్తిని ప్రదర్శించి, రెండు జట్లు రెగ్యులేటరీ ఆటను 3-3తో టైగా ముగించాయి.మ్యాచ్ టై-బ్రేకర్లోకి నెట్టడంతో, ఆటగాళ్ళు అపారమైన ఒత్తిడిలో ముందుకు రావడంతో వాతావరణం ఉత్సాహంగా మారింది. శ్రీనిధియన్ థండర్బోల్ట్స్ అద్భుతమైన స్థిరత్వం మరియు ధైర్యాన్ని ప్రదర్శించారు, చివరికి నిర్ణయాత్మక ప్లేఆఫ్లో విజయం సాధించారు.ఈ మ్యాచ్ ప్రేక్షకుల నుండి ఉత్సాహభరితమైన మద్దతును పొందింది మరియు ఎస్యుటిపిజిఎల్ లో పెరుగుతున్న ఉత్సాహం మరియు పోటీ ప్రతిభను హైలైట్ చేసింది. హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ రెండు జట్ల ఉత్సాహభరితమైన ప్రదర్శనకు అభినందనలు తెలియజేస్తుంది మరియు వారి అద్భుతమైన విజయం కోసం థండర్బోల్ట్స్కు ప్రత్యేక గుర్తింపును అందిస్తోంది.

## గువాహటి టెస్ట్లో రికార్డ్ సృష్టించిన జడేజా



గువాహటి వేదికగా టీమ్ఇండియా , దక్షిణాఫ్రికా రెండో టెస్ట్ మ్యాచ్లో తలపడుతున్నాయి. ప్రస్తుతం నాలుగో రోజు ఆట కొనసాగుతోంది. మంగళవారం రవీంద్ర జడేజా రికార్డ్ సృష్టించాడు. టీమ్ఇండియా దిగ్గజ బౌలర్లు అనిల్ కుంబ్లే, రవిచంద్రన్ అశ్విన్ సరసన నిలిచాడు. ఈ రోజు ఉదయం మొదటి సెషన్లో రవీంద్ర జడేజా దక్షిణాఫ్రికా ఓపెనర్లైన ర్యాన్ రికెల్టన్ (35), ఐడెన్ మార్క్రమ్ (29)ను పెవిలియన్కు పంపాడు. దీంతో అతడు టెస్ట్ క్రికెట్లో దక్షిణాఫ్రికాపై 50 వికెట్లు సాధించిన అయిదో భారత బౌలర్గా ఘనత సొంతం చేసుకున్నాడు.అతడికంటే ముందు అనిల్కుంబ్లే, జవగల్ శ్రీనాథ్, హర్భజన్ సింగ్, రవిచంద్రన్ అశ్విన్ రెడ్బాల్ క్రికెట్లో దక్షిణాఫ్రికాపై 50 వికెట్లు తీసుకున్నారు. ప్రస్తుతం గువాహటిలో జరుగుతున్న టెస్ట్.. జడేజాకు దక్షిణాఫ్రికాతో 11వ మ్యాచ్. అతడు ఇప్పటివరకు 19 ఇన్నింగ్స్లో 50 వికెట్లు తీసుకున్నాడు. అయితే దక్షిణాఫ్రికా మీద ఎక్కువ వికెట్లు తీసుకున్న భారత బౌలర్గా రికార్డ్ మాత్రం అనిల్ కుంబ్లే పేరు మీద ఉంది. అతడు 21 టెస్ట్ మ్యాచుల్లో 84 వికెట్లు తన సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్లో మరో నాలుగు వికెట్లు తీస్తే బుమ్రా సైతం 50 వికెట్ల క్లబ్లో చేరే అవకాశం ఉంది. ప్రస్తుతం అతడు 10 మ్యాచుల్లో 46 వికెట్లు సొంతం చేసుకున్నాడు.

# కబడ్డీ ప్రపంచ కప్ విజేతగా భారత్



భారత మహిళల జట్టు మరో ప్రపంచకప్ సాధిందించింది. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా వేదికగా జరిగిన ఈ మేగా టోర్నమెంట్ లో భారత్ జయకేతనం ఎగురవేసిది. ఫైనల్ మ్యాచులో భారత్.. చైనీస్ తైపీని చిత్తు చేసింది. 35-28 పాయింట్ల తేడాతో చైనీస్ తైపీనీ భారత్ మట్టికరిపించింది. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగిన ఈ ఈవెంట్ లో మహిళల కబడ్డీ ప్రపంచకప్ ఛాంపియన్ గా భారత్ నిలిచింది.ఢాకా వేదికగా జరిగిన సెమీఫైనల్ లో భారత్ జట్టు 33-21 పాయింట్ల తేడాతో ఇరాన్ ను చిత్తు చేసి ఫైనల్లోకి ప్రవేశించింది. మరో సెమీఫైనల్ లో బంగ్లాదేశ్ ను 25-18 పాయింట్ల తేడాతో ఓడించిన చైనీస్ తైపీ భారత్ తో పోటీపడింది. ఈ టోర్నిలో మొత్తం 11 జట్లు పాల్గొన్నాయి. గ్రూప్ ఏ లో భారత్ ఆడిన నాలుగు మ్యాచుల్లోనూ విజయం సాధించింది. కాగా, కొన్ని రోజుల వ్యవధిలోనే భారత మహిళలు వన్డే ప్రపంచకప్, అంధుల టీ20 వరల్డ్ కప్, కబడ్డీ ప్రపంచకప్ గెలవడం గర్వకారణం.

suryachitramagazine@gmail.com

హైదరాబాద్
బుధవారం
26 నవంబర్ 2025



# సూర్య సినిమా

## ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ ఇప్పటివరకూ రాలేదు- డైరెక్టర్ మహేశ్ బాబు పి



ఎనర్జిటిక్ స్టార్ రామ్‌పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ ‘ఆంధ్ర కింగ్ తాలూకా’తో అలరించబోతున్నారు. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. హై-ఆక్టేన్ ఎనర్జీ, రొమాన్స్, అభిమానులతో కూడిన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. వివేక్ మెర్విన్ స్వరపరిచిన ఈ సినిమా సంగీతం ఇప్పటికే అందరినీ ఆకట్టుకుంది, నాలుగు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా మారాయి. ట్రైలర్ అద్భుతమైన రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలని భారీగా పెంచింది. ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలోకి వస్తుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ మహేశ్ బాబు పి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమాకి ఆంధ్ర కింగ్ తాలూకా అనే టైటిల్ పెట్టడానికి కారణం ?**

ఈ టైటిల్‌కి చాలా మీనింగ్ ఉంది. అది మీరు సినిమా చూస్తున్నప్పుడు అర్థమవుతుంది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి బయటకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ కి చాలా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా 2002 టైంలో జరుగుతుంది. అప్పుడు రెండు రాష్ట్రాలు కలిసి ఉండేవి. కాబట్టి అలా పెట్టడం జరిగింది. కన్నడలో కూడా ఈ సినిమాని అదే టైటిల్తో రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమాకి ముందు ‘ఆంధ్ర కింగ్’ పేరు పెట్టుకున్నాను. ఒక సీన్ రాస్తున్నప్పుడు అందులో ఎవరి తాలూకా అని డైలాగ్ వస్తుంది. అప్పుడు హీరో తన ఐడెంటిటీగా ఫీల్ అవుతున్న ఎమోషన్ ని ఆంధ్ర కింగ్ తాలూకా అని పెట్టడం జరిగింది.

**ఆంధ్ర కింగ్ క్యారెక్టర్ కోసం ఉపేంద్ర గారిని తీసుకోవడానికి కారణం?**

రానాగారు ఉపేంద్ర గారితో ఒక ఇంటర్వ్యూ చేయడం చూశాను. అందులో ఉపేంద్ర గారు ‘నేను బయటకంటే సినిమాలోనే రియల్ మనిషి’ అని చెప్పారు. ఆ మాట నాకు చాలా కనెక్ట్ అయింది. అప్పుడే సూర్య అనే క్యారెక్టర్ ఇలా ఉంటుంది అనిపించింది. సూర్య పాత్ర కోసం మేము ఆయన్నే సంప్రదించాము. ఉపేంద్ర గారికి హార్డ్ కోర్ ఫ్యాన్స్ ఉన్నారు. సూర్యలో అందరు స్టార్స్ కనిపిస్తారు. ఉపేంద్ర గారు గ్రేట్ హ్యూమన్ బీయింగ్. ఆయన్ని కలిసిన తర్వాత ఆయన గురించి మరింత తెలుసుకున్నాను.

**ఇది ఫ్యాన్ బయోపిక్ అన్నారు కదా మీకు అలా ఇన్స్పైర్ చేసిన ఫ్యాన్స్ ఎవరైనా ఉన్నారా?**

ఒక్క పర్సన్, ఇన్సిడెంట్ అని చెప్పలేను. చాలా రోజుల క్రితం ఒక సినిమాకి వెళ్లాను. ఆ సినిమా నాకు అంతగా నచ్చలేదు. కానీ నా పక్కన ఉన్న ప్రేక్షకుడు ఆ డైలాగులకు చాలా ఇన్స్పైర్ అవుతున్నాడు. ప్రతి డైలాగ్ కి కనెక్ట్ అవుతున్నాడు, నిజానికి అక్కడ ఉన్న హీరోతో తనకి పర్సనల్గా ఎటువంటి కనెక్షన్ ఉండదు. కానీ తను చెప్పే ప్రతి మాటకి ఇన్స్పైర్ అవడం అనేది నాకు చాలా కనెక్టింగ్‌గా అనిపించింది. అలాంటి కథని ఎవరూ చెప్పలేదనిపించింది.

## నవంబర్ 28న ఎమోషనల్ డ్రామా “అంధక”



బేర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో వస్తోన్న చిత్రం అంధక. ఆర్యన్ బేర్, ఆనంద్ రాజ్, ఆర్.లక్ష్మీ లావణ్య, సిరి జూపల్లి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగింది. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే విధంగా ఈ సినిమా ఉంటుందని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు. సరికొత్త కథ కథనాలతో దర్శకులు దేవరాజ్ పెద్దింటి ఈ సినిమాను డైరెక్ట్ చేశారు. ఆర్యన్ బేర్ ఈ సినిమాను నటిస్తూ నిర్మించడం విశేషం. వీరేంద్ర సాయినాథ్ మంతి ఈ సినిమాకు అద్భుతమైన సంగీతం అందించారు. సాయి ప్రసాద్ తుమ్మల ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ అందించగా అశోక్ అచిత ఈ మూవీకి ఎడిటర్. కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆధారిస్తూ వస్తున్నారు. అదే తరహాలో వస్తోన్న మా అంధక సినిమా లోని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కు ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారన్న నమ్మకం ఉంది, ముఖ్యంగా సెకండ్ హాఫ్ ప్రేక్షకులకు ఎమోషనల్ గా ఉంటుందని, సన్నివేశాలు హాట్ టచింగ్ గా ఉంటాయని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు.

## RRR ఆడిషన్ నాలో కాన్ఫిడెన్స్‌ను నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లింది



“జిగ్రీస్’ నటుడిగా నాలో సరికొత్త ఉత్సాహాన్నిచ్చింది” అని అంటున్నారు కృష్ణ బూరుగుల. ఈయన కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం నవంబర్ 14న రిలీజై మంచి స్పందను రాబట్టుకుంటోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాన్న బిజినెస్, అమ్మ గృహిణి. నాన్నకు కూడా సినిమాల్లో నటించాలనే కోరిక ఉండేది. అయితే ఆయనకు వీలు కాలేదు. నేను కూడా చిన్నప్పటి నుంచి నటనపై ఉన్న ఇష్టంతో అష్టాచమ్మా చిత్రంలో హీరో చిన్నప్పటి పాత్రలో నేను నటించాను. కొన్ని షార్ట్ ఫిల్మ్లలో యాక్ట్ చేశాను. మహేంద్ర చక్రవర్తిగారి దగ్గర యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్న తర్వాత సినీ ఇండస్ట్రీలో అవకాశాల కోసం మరింత గట్టిగా ప్రయత్నించాను.

RRR కోసం రాజమౌళిగారు ఆడిషన్స్ చేస్తున్నారని తెలిసింది. అయితే నాకు చిన్న యాక్సిడెంట్ కారణంగా చెయ్యి ఫ్రాక్చర్ అయ్యిండింది. అయినా కూడా ఆడిషన్ చివరి రోజు అని తెలిసి వెళ్లాను. అప్పటికే చాలా మంది ఆడిషన్స్ చేసున్నారు. నేను ఫ్రాక్చర్‌తో ఉన్నప్పటికీ ఆడిషన్‌లో పాల్గొన్నాను. అది నచ్చటంతో ఆ మూవీలో ఓ చిన్న రోల్ చేశాను. అది ఎడిటింగ్‌లో పోయింది. అయితే ఆ మూవీకి చేసిన ఆడిషన్.. ఆ సమయంలో నా సిట్యువేషన్ ఇవన్నీ నాలో తెలియని కాన్ఫిడెన్స్ పెంచి ఎనర్జీనిచ్చింది. ఎందుకంటే ఫ్రాక్చర్ అయ్యిందిగా నేను వెళ్లకుండా ఉండుంటే అవకాశం నాకు దక్కేది కాదు. కష్టపడ్డాను కాబట్టి అంత పెద్ద సిని మాలో యాక్ట్ చేసే చాన్స్ వచ్చింది. ఏదేమైనా యాక్టర్‌గా నిరూపించుకోవాలనే పట్టుదలకు.. ఇంకా ఎక్కువ కష్టపడితే కచ్చితంగా మంచి అవకాశాలు వస్తాయనే ధైర్యం వచ్చింది. దీంతో 100కి పైగా ఆడిషన్ వీడియోస్ షూట్ చేసి యూ ట్యూబ్‌లో అప్ లోడ్ చేశాను.

రవిబాబుగారు డైరెక్ట్ చేసిన క్రష్ మూవీ హీరోగా నాకు డెబ్యూ మూవీ. తర్వాత మానాన్న నక్సలైట్ సినిమాలో నటించాను. హరీష్ శంకర్‌గారు షో రన్నర్‌గా చేసిన ఏటీఎం వెబ్ సిరీస్‌లో యాక్ట్ చేశాను. కొరటాల శివగారి సమర్పణలో వచ్చిన కృష్ణమ్మ చిత్రంలో నటించాను. ఇవన్నీ నాకు నటుడిగా మంచి గుర్తింపు తీసుకొచ్చినవే.



## సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న “ మిస్టీరియస్”

మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో అశ్లీ క్రియేషన్స్‌పై జయ్ వల్లందాస్ నిర్మిస్తున్న “మిస్టీరియస్ “సినిమా సెన్సార్ పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధంగా వున్నది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ఒక కొత్త స్క్రీన్ ప్లే తో పూర్తిగా సస్పెన్స్ తో వున్న ఈ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకుడిని ఆద్యంతం ఒక కొత్త అనుభూతికి లోను చేస్తుందని చెప్పారు.ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకొని డిసెంబర్ 12 వ తేదీ రోజున ప్రపంచవ్యాప్తంగా 150 థియేటర్స్‌లో విడుదల చేయాలనీ అందుకు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్మాత జయ్ వల్లందాస్ చెప్పారు.మా సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేశారు. సినిమా సహా నిర్మాత ఉషా, శివానీ మాట్లాడుతూ, ‘సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. టీజర్ అందరికీ నచ్చడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో రోహిత్, మేఘన రాజపుట్, అభిద్ భూషణ్, రియా కపూర్, కన్నడ నటుడు బాలరాజ్ వాడి, శ్రీనివాస్ భోగిరెడ్డి, ఆకునూరి గౌతమ్, జబర్దస్త్ రాజమౌళి, జబర్దస్త్ నవీన్ మరియు లక్కీ ఇందులో ప్రధాన భూమికను పోషిస్తున్నారు.

## ఆకుపచ్చ చీరలో... ఆషికా అందాలు

నందమూరి కళ్యాణ్ రామ్ ‘అమిగోస్’ సినిమాతో ఆషికా రంగనాథ్ టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. కింగ్ అక్కినేని నాగార్జున హీరోగా నటించిన ‘నా సామి రంగ’ సినిమాలో హీరోయిన్ నటించి.. మంచి సక్సెస్ అందుకుంది. ప్రస్తుతం టాలీవుడ్ తో పాటూ తమిళ్, మలయాళ భాషల్లో వరుస సినిమాలు చేస్తోంది. చేసింది తక్కువ సినిమాలే అయినా అందం, అభినయంతో కట్టిపడేసింది. అలాగే ఈ అమ్మడి నటనకు మంచి మార్కులు పడ్డాయి. నటించిన రెండు చిత్రాలు మంచి విజయాన్ని అందుకున్నప్పటికీ ఆఫర్స్ రావడం లేదు . 1996లో కర్ణాటకలో పుట్టిన ఆషికా.. కన్నడ సినీరంగంలోకి అడుగుపెట్టింది. కాలేజీ రోజుల్లోనే మిస్ ఫ్రెష్ ఫేస్ పోటీల్లో పాల్గొ రన్నరప్ గా నిలిచింది. అదే పోటీలో ఆమెను చూసిన దర్శకుడు మహేష్ బాబు సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది ఈ భామ. క్రేజీ బాయ్ సినిమాతో సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాకే ఉత్తమ నటిగా సైమా అవార్డ్ అందుకుంది. కన్నడలో వరుస ఆఫర్స్ అందుకుని స్టార్ స్టేటస్ అందుకుంది. కానీ తెలుగులోఈ బ్యూటీకి ఆఫర్స్ రావడం లేదు. ప్రస్తుతం మెగాస్టార్ విశ్వంభర సినిమాలో నటిస్తుంది ఈ చిన్నది. రీసెంట్‌గా ఆకుపచ్చని డిజైనర్ శారీతో వెరైటీ కుందన్‌వర్క్ బ్లౌజ్‌తో ముక్కుకి ముక్కెర పెట్టి తెలుగింటి అమ్మాయిలా కనిపిస్తూ.. ఫ్యాన్స్‌ని కవ్విస్తుంది.

## “చతా పచా రింగ్ ఆఫ్ రౌడీస్” రిలీజ్

మలయాళ సినిమాలో మొట్టమొదటి పూర్తి నిడివి గల WWE-జానర్ యాక్షన్-కామెడీ చిత్రం “చతా పచా రింగ్ ఆఫ్ రౌడీస్” ను ప్రముఖ తెలుగు నిర్మాణ-పంపిణీ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా రిలీజ్ చేయనుంది. జనవరి 2026లో విడుదల కానున్న ఈ చిత్రం



కేరళలో దుల్కర్ సల్మాన్ నేతృత్వంలోని వేఫేరర్ ఫిల్మ్స్ రిలీజ్ చేయనుంది. ఈ చిత్రానికి నూతన దర్శకుడు అద్వైత్ నాయర్ దర్శకత్వం వహించగా, రీల్ వరల్డ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించింది. ఈ నిర్మాణ సంస్థను ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లెన్స్‌మన్ గ్రూప్ కలిసి ఏర్పాటు చేశాయి. రమేష్, రితేష్ రామకృష్ణన్, షిహాన్ షౌక్కత్, ఎస్. జార్జ్ మరియు సునీల్ సింగ్‌లు ఈ వెంచర్‌లో కీలక భాగస్వాములు. అర్జున్ అశోకన్, రోషన్ మాథ్యూ, ఇషాన్ షౌక్కత్ (“మార్కో” ఫేమ్), విశాఖ్ నాయర్, పూజా మోహన్‌దాస్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. WWE రెజ్లింగ్, ప్రపంచవ్యాప్తంగా ఆరాధించే పాత్రల నుండి ప్రేరణ పొందిన ఈ చిత్రం భారీ రెజ్లింగ్ యాక్షన్ ఎంటర్టైనర్. ఇంతకుముందు సోషల్ మీడియాలో తుఫాను సృష్టించిన ఈ టీజర్ ప్రత్యేకమైన పాత్ర గెటప్‌లు, అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలను చూపించింది.

## జక్కన్న ప్రతీదీ చాలా ప్లాన్డ్‌గా



దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా రూపొందుతున్న సినిమా వారణాసి. ఎస్ఎస్ఎంబీ2గా వస్తోన్న ఈ సినిమాపై ముందు నుంచే భారీ అంచనాలుండగా, జక్కన్న వారణాసిని పాన్ వరల్డ్ లెవెల్‌లో రూపొందిస్తున్నారు. రీసెంట్‌గా ఓ భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేసి అందులో చిత్ర టైటిల్‌తో పాటూ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేసి సినిమాపై విపరీతమైన హైప్‌ను క్రియేట్ చేశారు మేకర్స్. హనుమంతుడి పాత్ర కోసం స్టార్ హీరో వారణాసిలో మహేష్ కు జోడీగా బాలీవుడ్ స్టార్, గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా మందాకినిగా కనిపించనుండగా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభ పాత్రలో విలన్‌గా నటించనున్నారు. అయితే జక్కన్న మొదటి నుంచి తన సినిమాల్లో కీలక పాత్రలన్నింటికీ స్టార్లనే తీసుకుంటారనే విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఈ మూవీలో హనుమంతుడి పాత్రలో ఓ స్టార్ హీరో కనిపించనున్నారని వార్తలొస్తున్నాయి. 2027 సమ్మర్‌లో వారణాసి రిలీజ్ అయితే రాజమౌళి ఈ సినిమా షూటింగ్ ను తన గత సినిమాల్లాగా కాకుండా ఎంతో వేగంగా పూర్తి చేస్తున్నారని తెలుస్తోంది. షూటింగ్‌ను చాలా త్వరగా పూర్తి చేస్తున్నారు కాబట్టే సినిమాను 2027 సమ్మర్‌కు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారనే టాక్ కూడా వినిపిస్తోంది. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్‌ను పూర్తి చేసుకున్న వారణాసి షూటింగ్ పై ఇప్పుడో క్రేజీ అప్డేట్ తెలుస్తోంది. వారణాసి షూటింగ్ శరవేగంగా జరుగుతుందని, ప్రస్తుతం సినిమాలో మహేష్ బాబు చిన్నప్పటి సీన్స్ ను మేకర్స్ తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ చైల్డ్‌హుడ్ సీన్స్ సినిమాలో చాలా కీలకంగా ఉండనున్నాయని, నిమిషం కనిపించే సీన్ ను అయినా ఎంతో జాగ్రత్తగా తెరకెక్కించే రాజమౌళి, ఈ సీన్స్‌ను మరింత పకడ్బందీగా తెరకెక్కిస్తున్నారని యూనిట్ సభ్యులంటున్నారు.



## రానా దుల్కర్ వాట్ ఎ కాంబో

సినిమా ఇండస్ట్రీలో మల్టీస్టారర్ సినిమాలు రావడం కామన్. కానీ తెరమీద నటించిన స్టార్స్, తెర వెనుక కూడా మంచి ఫ్రెండ్స్ అవ్వడం చాలా అరుదుగా చూస్తుంటాం. షూటింగ్ అయిపోయాక ఎవరి దారి వాళ్ళు చూసుకుంటారు. కానీ కొందరు మాత్రం ఆ ప్రయాణాన్ని, ఆ జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేరు. లేటెస్ట్ గా పాన్ ఇండియా స్టార్ దుల్కర్ సల్మాన్ చేసిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోల్లో ఉన్న బాండింగ్ చూసి ఫ్యాన్స్ మురిసిపోతున్నారు. మలయాళ స్టార్ హీరో అయినప్పటికీ, మన తెలుగు ప్రేక్షకులకు కూడా అభిమాన నటుడిగా మారిపోయాడు దుల్కర్. ఇక టాలీవుడ్ హంక్ రానా దగ్గుబాటితో అతనికి మంచి స్నేహం ఉందన్న విషయం తెలిసిందే. వీరిద్దరూ కలిసి నటించిన ‘కాంత’ సినిమా షూటింగ్ సమయంలో వీరి మధ్య సాన్నిహిత్యం మరింత బలపడింది. సినిమా షూటింగ్ పూర్తయి, విడుదలైన తర్వాత కూడా ఆ రోజులను తలచుకుంటూ దుల్కర్ ఎమోషనల్ అయ్యారు. దుల్కర్ సల్మాన్ తన సోషల్ మీడియా ఖాతాలో రానా దగ్గుబాటి, సముద్రఖనితో కలిసి ఉన్న కొన్ని బ్యూటిఫుల్ ఫోటోలను షేర్ చేశారు. “మిస్సింగ్ దీస్ ఫైన్ జెంట్స్” అంటూ క్యాప్షన్ పెట్టి, ఆ షూటింగ్ రోజులను గుర్తు చేసుకున్నారు. ఒక ఫోటోలో ముగ్గురూ ప్రైవేట్ జెట్ ముందు స్టైలిష్‌గా నిల్చొని ఉండగా, మరో ఫోటోలో బస్‌లో ప్రయాణిస్తూ సరదాగా నవ్వుకుంటూ కని పిస్తున్నారు. ఈ ఫోటోల్లో వారి ముఖాల్లోని చిరునవ్వు చూస్తుంటే, షూటింగ్ సెట్స్ లో వారు ఎంత ఎంజాయ్ చేశారో అర్థమవుతోంది. కేవలం పనిలా కాకుండా, ఒక పిక్నిక్ లాగా ఆ సమయాన్ని గడిపినట్లు వారి బాడీ లాంగ్వేజ్ చెబుతోంది. రానా ఈ సినిమాను నిర్మిస్తూనే, ఇందులో కీలక పాత్ర పోషించారు. సముద్రఖని, దుల్కర్ తో కలిసి రానా ట్రావెల్ చేసిన ఈ జర్నీ ఎంతో స్పెషల్ అని ఈ ఫోటోలు చెబుతున్నాయి. ముగ్గురూ క్యాజువల్ వేర్ లో, కూలింగ్ గ్లాసెస్ తో ఫుల్ చిల్ మోడ్ లో కనిపించడం ఫ్యాన్స్ కు బాగా నచ్చింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044